
www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 16 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ మాఘ బహుళ విదియ
26 ఫిబ్రవరి-03 మార్చి 2024
వెల : ₹20/-



# జై శ్రీరామ్

## అయోధ్య యాత్రాకథనం

భారతీయ ఆత్మ, రామచంద్ర ప్రభువు పుట్టిన నేల! హిందూ సమాజ జీవనాడి,
సామాజిక రాజకీయ తాత్త్వికతకు మూలమైన రామరాజ్యానికి రాజధాని

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# అలరించిన స్వరఝురి




ఆర్ఎస్ఎస్ భాగ్యనగర్ సంభాగ్ ద్వారా ఎంపిక చేసిన 81 మంది ఘోష్ వాదకుల "స్వరఝురి" కార్యక్రమం ఫిబ్రవరి 15, 2024న భాగ్యనగర్‌లోని అన్నోజిగూడ రాష్ట్రీయ విద్యా కేంద్రంలో జరిగింది. ఇందులో శంఖ **(bugle)**, వేణువు **(side flute)**, శృంగ **(Brass Band)**, ఆనక్ **(Side Drum)**, పణవ **(Bass Drum)**, ఝుల్లరి, త్రిభుజి వాద్యాలతో భారతీయ రాగాల ఆధారంగా రూపొందించిన బాణీలను వినిపించారు. ఈ కార్యక్రమానికి సర్‌సంఘ్‌చాలక్ మాననీయ మోహన్ భాగవత్ హాజరయ్యారు. విశిష్ట అతిథిగా ఎంఎం కీరవాణి పాల్గొన్నారు. పలువురు సంగీత కళాకారులు, విద్వాంసులు, 3500 స్వయంసేవకులు, అభిమానులు కార్యక్రమాన్ని తిలకించారు. ఈ ప్రదర్శనలో 13 ఏళ్ల వారి నుంచి 66 ఏళ్ల వయసు వారి వరకు వాద్యకారులు పాల్గొనడం విశేషం. వివిధ వ్యూహాలతో 1 గంట 30 ని.ల పాటు నిరంతరాయంగా కార్యక్రమం జరిగింది.




త్రిశూలం శివలింగం



అయోధ్య రామమందిరం



కోదండరామ



విక్రమ్ ల్యాండర్



అక్షరాలలో భారత్




భారత నౌకాదళం నూతన చిహ్నం
శివాజీ కాలం లోని అష్టభుజి




తేజస్ యుద్ధ విమానం

# జాగృతి.. ఒక మేలుకొలుపు.. ఒక వేకువ పిలుపు..

జాగృతిని చదువుదాం.. చదివిద్దాం..
జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..




జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

సం. చందా రూ.850/-
http://payit.cc/S18970

విడి ప్రతి
రూ.20/-

ఐదు సం.రాల చందా రూ.4000/-
http://payit.cc/S18973




## రిజిస్టర్డ్ పార్సిల్ సదుపాయం కోసం...

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ. 850/- + మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ. 624/- )

వెల : రూ.1474/-
https://payit.cc/S32796

Bank A/c details :
Jagriti Prakashan Trust, A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch, Hyderabad,
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి - సర్క్యులేషన్ మేనేజర్ : 040-27561453 / 9959997013

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | |
|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ |
| సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ



ముఖపత్ర కథనం

**జై శ్రీరామ్**

**అయోధ్య యాత్రాకథనం**

6లో

వలసవాదపు సంకెళ్లు తెగిపడుతున్న సమయంలో మందిర నిర్మాణం జరిగింది. ఆలయం అంటే ఒక నిర్మాణం అందులో ఒక విగ్రహం, హారతులు, ప్రసాదాలు ఇవి మాత్రమే కావు అన్న మహోన్నత నాగరికత సారం అర్థమవుతున్న సమయంలో ఈ ఆలయాన్ని నిర్మించుకుంది హిందూ సమాజం. ఏ ఆలయమైనా అది నాగరికతకు ఆనవాలు. ఆ దృష్టితోనే బాలరాముడిని, ఆ ఆలయాన్ని దర్శించాలి. ఇన్ని లక్షల మంది భక్తులలోను బహుశా అదే భావన. అందుకే ఆ నిష్ఠ. మేల్కొంటున్న నాగరికత ఇచ్చిన ఆ స్పృహ దాని నుంచి వచ్చినదే.

**వచ్చే వారమే నవలల పోటీ ఫలితాలు - 2023**

కొండపాక కిషన్‌రావు – జాగృతి నవలల పోటీ ఫలితాలు వచ్చే వారం సంచికలో వెల్లడిస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాం.

– అసోసియేట్ ఎడిటర్

"కాంగ్రెస్ ఎంత నిరాశలో ఉందంటే, సైద్ధాంతిక, సూత్రప్రాయమైన వాదనలతో వ్యతిరేకించే సాహసం కూడా దానికి లేకుండా పోయింది. అందుకే మోదీపై తప్పుడు ఆరోపణలుచేయడం, నిందలు వేయడమే వారి అజెండాగా మారింది," అన్న విశ్వసత్యాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో నేటి ప్రతిపక్షాలకు పట్టిన దుస్థితిని ఎత్తి చూపడం వెనుక ఉన్నది ఆవేదనే తప్ప ద్వేషం కాదు. విపక్షం చతికిల పడడం ఎంత ప్రమాదమో గుర్తు చేయడం కూడా. దేశ పురోగతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేసేటప్పుడు వారు చేస్తున్న సానుకూల పనులకు సహకరిస్తూ, సమంజసం కాని వాటిని పట్టిచూపే ప్రతిపక్షం ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన ప్రజాస్వామ్యం దేశంలో విలసిల్లుతుంది. నేడు ఆ పరిస్థితి లేకుండా ప్రతిపక్షాలు చేస్తున్నాయన్న విషయం జగమెరిగిన సత్యం.

పరిస్థితులకు అనుగుణంగా మారకుండా, క్షేత్రస్థాయిలోని సమస్యలను అర్థం చేసుకోకుండా, దేశాన్ని ప్రేమించకుండా కేవలం అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా పాలిస్తే దేశం ఎలా ఉంటుందో మనం 2014కు ముందు చూశాం. తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ పురోగతి కోసం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం ఏం చేస్తే వాటిని సాధించవచ్చో చేసి చూపించింది. రాజకీయం చేయడం, ప్రభుత్వాన్ని నిర్వహించడం అనేవి ఎంత క్రమశిక్షణ, బాధ్యతతో కూడినవో తెలుసుకొని, తమను తాము మెరుగుపరచుకోవడానికి బదులుగా, ప్రతిపక్షాలు తప్పులెన్నువారు తమ తప్పులెరుగరు ధరలోన సుమతీ అన్నట్టుగా వ్యవహరించడం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి హాని కలిగించే పరిణామమే. అధికార పక్షమే ప్రతిపక్ష పాత్ర కూడా పోషిస్తూ, తమ విధానాలలోని తప్పులను వెతుక్కుని సవరించుకోవలసి వస్తున్న పరిస్థితి నేడు ఉండడం గమనార్హం. వీటన్నింటినీ మించి ప్రజల మధ్య అంతరాలను ఆసరాగా చేసుకుని దేశాన్ని చీల్చాలని ప్రతిపక్షాలు అనుకుంటూ ఉంటే, కాదు ప్రజలంతా భారతీయులేనంటూ వారిని ఐక్యం చేసే బాధ్యతను అధికార పార్టీ స్వీకరించడం వల్ల ప్రస్తుతం

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ మాఘ బహుళ విదియ**

*లోపలి పేజీలలో...*

పురస్కారం

**అవి 'జ్ఞాన'చక్షువులు**

13లో





జాతీయం

**బీభత్స బంగాళం**

26లో

జాతీయం-1

**రైతుల పేరిట మరో రగడ**

32లో



# జాగృతి

## సంపాదకీయం

# అధికార పక్షం, విపక్షం

దేశంలో ఈ మాత్రమైనా శాంతి కొనసాగుతోంది.

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్షాలు దేశంలో సృష్టిస్తున్న అరాచక పరిస్థితులు హేయమైనవి. ఒకవైపు అధికార పక్షం, 2047 నాటికి 'వికసిత భారత్'ను సాధించాలని, రాత్రింబవళ్లు కష్టపడుతుంటే, మరోవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఫలాలు లబ్ధిదారులకు అందకుండా చేస్తూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయి. భాజాపా జాతీయ కార్యవర్గ సమావేశంలో ప్రసంగించిన మోదీ, పార్టీ కార్యకర్తలు ఈ వంద రోజులూ రెట్టించిన ఉత్సాహంతో, విశ్వాసంతో సమాజంలోకి చొచ్చుకుపోయి, తొలిసారి ఓటర్ల దగ్గర నుంచి, అన్ని రంగాలను, సమాజాలను ఐక్యం చేసేందుకు సిద్ధం కావలసిందిగా మొదటిసారి పిలుపివ్వడం వెనుకనున్న కారణమిదే. గతంలోకన్నా అత్యధిక స్థానాలను సాధించి, దేశాన్ని సేవించాలంటే మన సామూహిక కృషి ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనడం అత్యవసరం అన్న ఆయన మాటలు అధికారం పట్ల ఆశతో కాక దేశ భవిష్యత్తు పట్ల ఆందోళనతో అన్నవే.

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు యువత ఎలాంటి సంకల్పాలను, స్వప్నాలను కలిగి ఉండాలో చెప్పి వారికి మార్గ దర్శనం చేశారు. ఆ దిశగా ఇప్పటికే ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలంటే భారతీయ జనతా పార్టీయే తిరిగి అధికారం లోకి రావడం తప్ప మరొక మార్గం లేదు. అది ఉచితం, ఇది ఉచితం అంటూ ప్రతిపక్షాలు హామీలు ఇవ్వగలదే తప్ప నిర్దిష్టకాలంలో వికసిత భారతాన్ని సాధిస్తామన్న హామీ ఎవరూ ఆత్మవిశ్వాసంతో ఇవ్వలేరన్న ప్రధాని మోదీ మాటలు అక్షరసత్యాలు. ముఖ్యంగా, నేటి యువత తమ తరంలో భారత్ అంతర్జాతీయం గానే కాదు దేశీయంగా కూడా సాధిస్తున్న విజయాల పట్ల గర్విస్తున్నది. అందుకే ప్రధాని ఇప్పటికే ప్రతి క్షేత్రంలోనూ భారత్ సాధించిన విజయాలు దేశ ప్రజలను మరింతగా ఐక్యం చేశాయని, ఇది అభివృద్ధి చెందిన భారత్ సంకల్పమని అంటూ, నేడు దేశం చిన్న స్వప్నాలను, సంకల్పాలను చేయలేదనే విశ్వాసాన్ని వ్యక్తం చేయడం వెనుక ఉన్న ఆయన కృషిని, ఆత్మవిశ్వాసాన్ని విస్మరించలేం.

పార్లమెంటు సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ పార్టీ వ్యక్తిగతంగా 350 స్థానాలను మించి కైవసం చేసుకుంటుందని, ఎన్డీయే లెక్క 400లు దాటుతుందని ప్రకటించినప్పటి నుంచీ దేశంలో పలుచోట్ల చేసుకుంటున్న హింసాత్మక ఘటనలను చూస్తున్నాం. అయితే, ప్రస్తుతం ప్రజలు కూడా వాటిని ఆ రాష్ట్ర సమస్యలుగా చూస్తూ, అక్కడి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నాయో గమనిస్తూ, అంచనాలు వేసుకొని, ఒక అవగాహనకు వస్తున్నారని, దీనినే సంఘటితపరచవలసిందిగా మోదీ తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు.

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఒకరితో ఒకరికి పొసగని పార్టీలన్నీ తాము ఏర్పరచుకున్న ఇండి కూటమి నుంచే విఘటితమైపోతున్న వైనాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. వీటన్నింటికి మించి, నిన్నటి వరకూ ప్రతిపక్ష నాయకులుగా ఉన్నవారందరూ తమ పార్టీల డొల్లతనాన్ని తెలుసుకోవడమే కాకుండా, తమ రాజకీయ భవిష్యత్తు కోసం సూర్యుడు చుట్టూ తిరిగే గ్రహాల్లా బీజేపీ, మోదీ చుట్టూ చక్కర్లు కొడుతున్న వాస్తవాన్ని ప్రజలు అపార్థం చేసుకుంటారని కూడా అనిపించదు. ప్రజల దృష్టిలో ఇది బీజేపీకి పెరుగుతున్న ఆదరణకు అద్దం పట్టేదే. రాజకీయ వర్గాలలో నిర్మాణాత్మక దృక్పథం బలపడుతున్నదనడానికి నిదర్శనమే. ★

26 ఫిబ్రవరి 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




38లో

కథ

**ఆఖరి నగరం**

(సైన్స్ ఫిక్షన్)
– డాక్టర్ చిత్తర్వు మధు
(గత సంచిక తరువాయి)

ధరహాసం





| | | |
|---|---|---|
| అధికార దుర్వినియోగానికి అంతెక్కడ? (ఆంధ్రప్రదేశ్) | – | 16 |
| లద్దాక్ ఎందుకు అట్టుడుకుతోంది? (చర్చ) | – | 20 |
| అసత్యాలు ఆర్ఎస్ఎస్‌ను నిరోధించలేవు (వేదిక) | – | 24 |
| 'జ్ఞానవాపి' నవోదయం...! (తొలి అడుగు) | – | 30 |
| నారీమణుల పరిరక్షణోత్సవం ! (మహిళ) | – | 34 |
| మోదీ కీర్తి కిరీటంలో మరో దౌత్య విజయం ! (అంతర్జాతీయం) | – | 36 |
| ఉజ్జ్వల భారత్‌ను ఈ కళ్లతోనే చూడాలి! (సందేశం) | – | 44 |
| మరో సోషియో ఫాంటసీ 'ఊరు పేరు భైరవకోన'! (సినిమా) | – | 50 |



'జైశ్రీరామ్' అని బిగ్గరగా నినదిస్తూనే కొద్దిమంది స్వచ్ఛంద సేవకులు సికింద్రాబాద్ నుంచి సలార్‌పూర్ చేరుకున్న వారందరి మీద పూలరేకులు జల్లుతూ స్వాగతం పలికారు. అప్పుడు వేకువ మూడు గంటలు. ఇరవై బోగీలతో ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 4.45 గంటలకి సికింద్రాబాద్‌లో బయలుదేరిన ఆస్తా ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు 33 గంటల ప్రయాణం తరువాత 9వ తేదీ తెలవారుజాము మంచి చలిలో సలార్‌పూర్ స్టేషన్‌లో ఆగింది. మా అయోధ్య యాత్రకు తొలి అడుగు ఇదే.

అక్కడ నుంచి పసుపు రంగు అధునాతన ఎలక్ట్రిక్ బస్సులలో (జీరో ఒమిషన్) మమ్మల్నందరినీ 'మిథిలా అతిథి గృహ' (టెంట్ సిటీలలో ఒకటి)కు తీసుకువెళ్లారు. దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉంది ఆ భారీ టెంట్. జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ ఛాయలు దారంతా ఇంకా తాజాగానే ఉన్నాయి. ఇరువైపులా విద్యుత్ దీపాలంకరణ. వాటిలో రామబాణం, హనుమ, మందిర్, రాముని ఆకృతులు ఉండేటట్టు చూడడం విశేషం. బస్సులోని స్పీకర్ నుంచి సియారామ్ జైజై సియారామ్ అంటూ రాముడి పాట శ్రావ్యంగా, గంభీరంగా. మిథిలా అతిథి గృహం దగ్గర ముందు ఒక పెద్ద డేరాలోకి వెళ్లమన్నారు. అక్కడ కొద్దిసేపు సేద తీరిన తరువాత మరొక టెంట్‌లోకి పంపించారు. అంతవరకు ఉన్నది వేచి ఉండేందుకు ఏర్పాటు. రెండోది 12 గంటల పాటు మేమంతా బస చేసినది. సువిశాలమైనది.

ఆ చలిలోనే దాదాపు వేకువ ఐదు గంటల ప్రాంతంలో కాలకృత్యాలు తీర్చుకుని గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేసి అయోధ్య ధామ్‌కు వెళ్లడానికి బస్టాప్‌కు చేరుకున్నాం. అప్పటికే అక్కడ వేలాది మంది బస్సుల కోసం వేచి ఉన్నారు. కొద్దిసేపు వేచి ఉండక తప్పలేదు. రాత్రి తీసుకువచ్చిన ఆ బస్సులే మమ్మల్ని సరయూ ఒడ్డున దింపాయి. ఇదంతా శ్రీరామక్షేత్ర తీర్థ ట్రస్ట్ ఏర్పాటే.

అక్కడ నుంచి నడక. ఆ పుణ్యతీర్థం నుంచి దాదాపు కిలోమీటరు నడిచి హనుమాన్ ఘడీకి వెళతారు భక్తులు. 72 సోపానాలు ఎక్కితేనే ఆయన దర్శనం లభిస్తుంది. మళ్లీ బయటకు వచ్చి ఎడమ దిశగా ఒకటిన్నర కిలోమీటర్లు నడిస్తే భవ్య రామ మందిరం చేరతాం. ఉదయం తొమ్మిది ప్రాంతానికి అక్కడ కనీసం లక్ష మంది ఉన్నారు. ఈ రద్దీని తట్టుకోవడానికి పోలీసులు చాలా పెద్ద ప్రయత్నమే చేయవలసి వచ్చింది. ఒకవైపు వృద్ధులు, మరొకవైపు పిల్లలతో తల్లులు, మహిళలు ఆ దర్శనం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. జైశ్రీరామ్, జై సియారామ్, హనుమాన్‌కి జై అంటూ వేచి ఉన్నారు. నగరమంతా వినిపించే రీతిలో అమర్చిన మైకులలో ఎప్పటికప్పుడు హిందీ ఇంగ్లిష్ భాషలలో సూచనలు వినిపిస్తున్నాయి, తోసుకోద్దంటూ, ప్రశాంతంగా దర్శనం చేసుకోమంటూ.

నిజమే, జైశ్రీరామ్ జాతీయ సెంటిమెంట్‌గా అవతరించిందని ఇప్పటికే రుజువైంది.

మనం కూడా అయోధ్యలో.. కొన్ని దశాబ్దాల పాటు వార్తాపత్రికలలో మాత్రమే చూసిన అయోధ్యలో, హిందువులు సాగించిన ఒక మహా ఆధ్మాతిక సంఘర్షణకు వేదిక వంటి అయోధ్యలో నడుస్తున్నాం అనుకుంటేనే ఎంతో గొప్పగా అనిపించింది. ఆధ్యాతిక పోరులో రాలిన ప్రతి రక్తపు బిందువు నుంచి ఇంకొందరు ధార్మిక వీరులను సృష్టించిన అయోధ్య ఇది.

అయోధ్య– ఎంత పురాతన నగరం! భారతీయ ఆత్మ రామచంద్ర ప్రభువు పుట్టిన నేల! హిందూ సమాజ జీవనాడి, సామాజిక రాజకీయ తాత్త్వికతకు మూలమైన రామరాజ్యానికి రాజధాని. ఎన్ని పురాతన కట్టడాలు! ఎన్ని మఠాలు! ఎన్నెన్ని దేవాలయాలు! జనవరి 22 నాటి విగ్రహ ప్రతిష్ఠ కోసం నగరమంతా అద్భుతంగా అలంకరించారు. సరయూ నది దగ్గర నుంచి హనుమాన్ ఘడీకి వెళుతున్న దారంతా ఇరువైపులా రామాయణ ఘట్టాలు చిత్రించారు.

మొదట దర్శించుకునేది హనుమాన్ ఘడీ. ముందు బంటును దర్శించుకుని, ఆ తరువాతే ప్రభువును లేదా బాలక్‌రామ్‌ను చూడాలి.

అయోధ్య నగరానికి దీపస్తంభంలా భాసిస్తూ సరిగ్గా నడిబొడ్డున ఉంది హనుమాన్ ఘడీ. పదో శతాబ్దంలో కట్టిన ఆ అంబర చుంబిత ఆలయం కొన్ని గజాల దూరంలోనే కనిపిస్తున్నది. కానీ ఆ అద్భుత ఆలయంలోకి తీసుకువెళ్లే 76 సోపానాలలో మొదటిదాని దగ్గరకు చేరడానికి చాలా సమయమే పట్టింది. మేమే నడిచామో, జనం నడిపించారో అర్థం కాలేదు. కొన్ని మెట్లు ఎక్కిన తరువాత ఒక కోట బురుజు మీదకు చేరుకుంటున్నట్టే ఉంటుంది. అక్కడ వెనక్కి తిరిగి చూస్తే తెలిసింది– మా వెనుక ఎంత మంది దర్శనం కోసం వేచి ఉన్నారో! కనుచూపు మేర, మేం నడిచి వచ్చిన ఆ దారంతా అక్షరాలా అంగుళం కూడా ఖాళీ లేకుండా భక్తజనం. హోరెత్తించే రామనామ స్మరణ.

మహా రామభక్తుడు హనుమ నివసించిన గుహ ఇక్కడే ఉండేదని జనం విశ్వాసం. రామ్‌కోట లేదా జన్మభూమిని ఆ గుహలో ఉంటూనే హనుమ రక్షిస్తూ ఉండేవాడని పురాణాలు చెబుతున్నాయి. హనుమకు నైవేద్యంగా సమర్పించడానికి ఆ దారిలోనే ఒక దుకాణంలో తీసుకున్న మిఠాయిలు మా చేతులలో



జాగృతి డెస్క్




# జై శ్రీరామ్

## అయోధ్య యాత్రాకథనం

ఉన్నాయి. అచ్చంగా నాలుగు బురుజులు ఉన్న కోటను తలపిస్తుంది ఆలయం. ఇది అయోధ్యకు ప్రత్యేక ఆకర్షణ.

రామాయణానికి రాముడే నాయకుడు. కానీ శ్రీసీతాయణం అని కూడా గౌరవిస్తారు ఆ పురాణ గాథని. ఇక సుందరకాండకు నాయకుడైన హనుమకు రామాయణంలో ఉన్న ప్రాధాన్యం అంచనాకు అందేది కాదు. మహాకవి వాల్మీకి మహోన్నత భావనకు ఆకృతి ఇచ్చినట్టు ఈ ఆలయాన్ని పుణ్య అయోధ్యా నగరికి నడిబొడ్డున కట్టారనిపిస్తుంది. హిందూధర్మమే కాదు, బౌద్ధం, జైనం కూడా ఆయనను ఆరాధిస్తాయి. అసలు ఆసియా ఖండమంతా ఆయనను కొలుస్తుంది. శక్తికి ప్రతీక హనుమ. మానవ సమాజంలో నిద్రాణమైన శక్తిని తట్టి లేపడంలో, సానుకూల చింతనతో కర్తవ్యం వైపు లంఘింప చేయడంలో, లక్ష్య సాధనకు ప్రేరేపించడంలో ఆధ్యాత్మిక చింతన ద్వారా చేయగలిగే మేలును హనుమ అనే పాత్ర రూపంలో మనకు దర్శింప చేసిన మహాకవి వాల్మీకి. హనుమ బలమంతా మనోబలానికి ప్రతీకే. ఆయన దుష్ట శక్తులను దునుమాడే దేవుడు. భారతదేశంలో చాలాచోట్ల హనుమంతుని ఆలయాలు ఉన్నాయి. దేని ప్రాధాన్యం దానిదే. కానీ రామజన్మభూమిలోని ఈ గుడి ప్రశస్తి వేరు. ఇక్కడ కూడా మనం బాల హనుమను దర్శించుకోవచ్చు. పైగా అంజనీదేవి ఒడిలో కూర్చిన ఉన్న హనుమ దర్శనమిస్తాడు. లోపల కొలువై ఉన్న ఆంజనేయస్వామి ప్రసన్నుడు మాత్రం కాదు. 'ఏ మాత్రం తేడా వచ్చినా...' అన్నట్టు కాస్త తీక్షణ దృక్కులతోనే ఉన్నాడు. కానీ భక్తజనాన్ని అనుగ్రహించడంలో లోటు లేదు. ఆయన సన్నిధిలో ఏం కోరుకున్నా జరుగుతుందని అంతా భావిస్తారు. ప్రధానంగా కంటికి కనిపించని దుష్టశక్తుల బారి నుంచి కాపాడే దిక్కు హనుమ అన్న భావన నేటికీ బలంగానే ఉంది.



కంటోన్మెంట్ టెంట్ సిటీ స్వాగత ద్వారం

హనుమాన్ ఘడీ నుంచి బయటపడి ఎడమ వైపు సాగితే కొత్త రామాలయం. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్లు. సన్నటి దారులు. పాత కట్టడాల మధ్య నుంచి నడక. మధ్యలో కొన్నింటి మీద వాటి పేర్లు. ఎప్పుడో విన్నట్టే అనిపిస్తాయి. నిజమే విన్నవే. అయోధ్య ఉద్యమ సమయంలో విన్నాం మనమంతా. అందుకే ఇంత చిన్న సందుగొందులలో లాఠీ దెబ్బలు తింటూ, తుపాకీ గుళ్లను కూడా తప్పించుకుంటూ ఆత్మ గౌరవాన్ని అవహేళన చేస్తున్నట్టు ఉండే బాబ్రీ పేరుతో ఉన్న ఆ కట్టడాన్ని కూల్చారు. అంతేనా! వివాదాస్పద కట్టడంలో ఉండిపోయిన బాలరాముడిని గుడారంలో ప్రతిష్ఠించారు. అదే భవ్య మందిర నిర్మాణానికి శ్రీకారమైంది. రామాలయ నిర్మాణం కోసం హిందూ సమాజాన్ని చైతన్యపరచడానికి రథయాత్ర చేసిన బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వాణీ కరసేవ ఘట్టం తరువాత అయోధ్య వచ్చినప్పుడు ఈ వీధులను చూసి చలించిపోయారు (తొలి కరసేవ సమయంలో ఆయన బిహార్‌లో నిర్బంధంలో ఉన్నారు). పక్కనే ఉన్న పోలీసు అధికారులను ప్రశ్నించారు కూడా. నిరాయుధులైన రామభక్తులను ఇలాంటి ఇరుకు ప్రదేశంలో అంత దారుణంగా హింసించడానికి మీకు మనసెలా ఒప్పిందని అడిగారు, కన్నీటి పర్యంతమవుతూ. అంతమంది చేసిన త్యాగాలకు ఈరోజు ఫలితం దక్కింది. బాలరాముడికి కొత్త ఆలయం వచ్చింది. దానిని మన తరం చూస్తోంది.

అయోధ్యలో బాలక్‌రామ్ ప్రాణప్రతిష్ఠ జరిగిన కాలానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉంది. అలౌకికమైన ప్రాధాన్యం ఉంది. దాదాపు వేయేళ్ల బానిసత్వం తరువాత జరిగిన కొత్త సూర్యోదయమది. నాగరికతా ప్రయాణంలో ఒక మలుపు లాంటి క్షణాలవి. వలసవాదపు సంకెళ్లు తెగిపడుతున్న సమయంలో జరిగింది. ఆలయం అంటే ఒక నిర్మాణం అందులో ఒక విగ్రహం, హారతులు, ప్రసాదాలు ఇవి మాత్రమే కావు అన్న మహోన్నత నాగరికత సారం అర్థమవుతున్న సమయంలో ఈ ఆలయాన్ని నిర్మించుకుంది హిందూ సమాజం. ఏ ఆలయమైనా అది నాగరికతకు



వెయిటింగ్ హాలు



భక్తుల బస

ఆనవాలు. ఆ దృష్టితోనే బాలరాముడిని, ఆ ఆలయాన్ని దర్శించాలి. ఇన్ని లక్షల మంది భక్తుల లోను బహుశా అదే భావన. అందుకే ఆ నిష్ఠ. మేల్కొంటున్న నాగరికత ఇచ్చిన ఆ స్పృహ దాని నుంచి వచ్చినదే.

ఎన్నిసార్లయినా ఈ మాట చెప్పుకోవాలి. లేకపోతే హిందూ ఆత్మ గౌరవాన్ని తట్టి లేపిన ఆ త్యాగధనుల చరిత్రలు గాలిలో కలసిపోతాయి. అయోధ్య రామమందిరం కోసం హిందూ సమాజం ఐదు వందల ఏళ్లు పోరాడింది. ఆలయం అంటే ఇటుకలు, సున్నం, ఒక కట్టడం కాదు, నాగరికతకు ప్రతీక అన్న పాఠం చూపిన సాగిన ఉద్యమమది. దేశీయమైన అన్ని విలువల వలువలను విడిచేసి జాతిని నిస్సిగ్గుగా గెంతేటట్టు చేసినది విదేశీ పాలన. ఆ వలస బుద్ధి నుంచి భారతీయులు బయటపడుతున్న తొలి ఘడియలలో అయోధ్య మందిర నిర్మాణం జరిగింది. అందుకు అవసరమైన సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వాతావరణాన్ని సృష్టించిన వారు ఎందరో! సాధుసంతులు, హిందూ ధర్మ శ్రేయోభిలాషులు, ఆత్మాభిమానం కలిగిన హిందువులు ఆ పని చేశారు. వారికి గడచిన ముప్పయ్ ఏళ్లుగా సంఘ పరివార్ మద్దతుగా నిలిచింది. ఆధ్యాత్మిక పోరాటానికి జాతీయ భావాలను అద్దింది. అందుకే ఈ ఘట్టానికి ఇంత పవిత్రత. దర్శనంలో ఇంత ఉద్విగ్నత. కనీవినీ ఎరుగుని ఈ ప్రత్యేకత. ఆ నినాదాలలో ఆ కొత్త భావన. వారంతా జైశ్రీరామ్ అంటున్నారు. భారతమాతాకు జై అంటున్నారు. ఇంకా... నరేంద్ర మోదీకీ, యోగి ఆదిత్యనాథ్‌కీ జయం కలగాలని నినదిస్తున్నారు. ఆకాంక్షిస్తున్నారు, ఆశీర్వదిస్తున్నారు. అయోధ్య తరహా విజయాలు ఇంకా సాధించుకోవాలన్న దీక్ష వారిలో మొలకెత్తుతున్నది. అందుకు నాయకులు రావాలని హిందువులు కోరుకుంటున్నారు. ఈ కొత్త భారత దేశంలో, భారతీయులు భారతీయుల మాదిరిగా ఆలోచించడం ఆరంభించిన తరువాత కట్టుకున్నదే అయోధ్య గుడి. మనదైన సంస్కృతిని నిర్ద్వంద్వంగా శిరోధార్యమని తలచడం, మూలాలు శోధించడం, విస్తరించడం వంటి విషయాలు బలోపేతమవుతున్న కాలంలో, ముఖ్యంగా ఈ పదేళ్ల కాలంలో ఆ దిశగా సాగిన కృషికి పరాకాష్ఠగా ఆ రామాలయం నిర్మాణం జరిగింది.

హిందూ సమాజాన్ని సర్వభ్రష్టం చేసినది విదేశీ పాలన ఒక్కటేనా? వలస పాలన మాత్రమేనా? స్వతంత్ర భారతదేశాన్ని ఏలిన తొలితరం ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన భారత

# సికింద్రాబాద్ నుంచి సలార్‌పూర్




మొత్తం 67 గంటల ప్రయాణం. అయోధ్య రామమందిర దర్శనం చేసుకునే వారి కోసం ఏర్పాటు చేసిన ఆస్తా ప్రత్యేక రైలులో మేం వెళ్లాం. ఇదే కాదు, ఇంకొన్ని రైళ్లు మాకు ముందు, వెనుక కూడా వెళ్లి వచ్చాయి. మా యాత్ర ఫిబ్రవరి 11వ తేదీన ముగిసింది. ఆ రాత్రే అంటే ఆదివారం రాత్రే సూరత్ నుంచి బయలుదేరిన 22 బోగీల ఆస్తా రైలు మీద మహారాష్ట్రలోని నందర్బర్ అనే చోట రాళ్లు వేశారు. ఆ వార్త చూశాక మేం ప్రయాణించిన రైలుకు అంత భద్రత ఎందుకు కల్పించారో అర్థమైంది. అందుకు కాకపోయినా, రైల్వే శాఖ తీసుకున్న జాగ్రత్తలు, సేవ, శ్రద్ధ చెప్పుకోదగినవి. తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల మీదుగా ఈ రైలు ఉత్తర ప్రదేశ్ చేరుకుంది.

మేం ప్రయాణించిన రైలుకు 20 బోగీలు ఉన్నాయి. మేమంతా పాటించిన మొదటి నియమం– సికింద్రాబాద్‌లో ఇచ్చిన గుర్తింపు కార్డును మెడ నుంచి తీయకపోవడం. అక్కడ ఆధార్‌కార్డును చూపించిన తరువాత, జాబితాలో మన పేరును తనిఖీ చేసి ఈ గుర్తింపు కార్డును ఇచ్చారు. ఈ రైలు ప్రత్యేక అవసరాల కోసం తప్ప ఏ స్టేషన్‌లోను ఆగదు. భోజనాలు, అల్పాహారాలు, సిబ్బంది మారడం వంటి పనులకు మాత్రమే రైలు కొన్నిచోట్ల ఆపారు. ప్రతి బోగీకి ఇద్దరు గన్‌మెన్‌ను ఏర్పాటు చేశారు. ప్రతి బోగీకి పూర్తి సమయం అక్కడే ఉండేవిధంగా పారిశుద్ధ్య కార్మికుడిని కూడా ఏర్పాటు చేశారు. ఝాన్సీ రైల్వే స్టేషన్‌లోను మరొక చోట డాగ్ స్క్వాడ్‌తో స్టేషన్‌ను తనిఖీ చేశారు. దానికి దగ్గరలోనే ఉన్న ఉరయి అనే స్టేషన్‌లోకి ఆస్తా రైలు ప్రవేశించినపుడు అసలు ప్లాట్‌ఫారమ్ మీద ప్రయాణికులను కూడా అనుమతించలేదు.

ఉదయం ఎనిమిది ప్రాంతంలో తేనీరు, తరువాత

జాతీయ కాంగ్రెస్ పరిపాలన కూడా ఆ పనే ఎలాంటి వెరపు లేకుండా చేసింది. మెజారిటీ ప్రజల మనోభావాలు 'సెక్యులర్' అన్న ఒక కృతక భావనలో కునారిల్లిపోయాయి. పూచిక పుల్లలతో సమాన మైనాయి. సెక్యులర్ అన్న పదం భారతీయతకు చేసిన మహా ద్రోహం, హిందూ సమాజానికి అది చేసిన విద్రోహం గమనించే వివేకం, వివేచన జాతిలో కలిగిన క్షణంలోనే అయోధ్య ఆలయం నిర్మాణానికి పునాదులు పడినాయి.

సెక్యులర్... ఆ పదాన్ని 1951లో జార్జ్ జాకబ్ హోల్యుక్ మొదట వాడాడు. ఆ భావనను పరివ్యాప్తి చేయడంలో యూరప్ వాడైన హోల్యుక్ దృష్టి వేరు. మానవత్వాన్ని సిలువ వేస్తున్న చర్చి దురాగతాలకు విరుగుడుగా అక్కడ సెక్యులరిజం పుట్టింది. కానీ బుద్రంతా పేరుకున్న భారత వ్యతిరేకత, భారతీయత మీద అర్థం లేని ద్వేషం, బానిస బుద్ధి ఫలితంగా మన తొలి ప్రభుత్వాల అధినేతలు దానిని శిరోధార్యంగా స్వీకరించారు. ఇక్కడే చరిత్ర క్షమించని ఒక అజ్ఞానం కనిపిస్తుంది. విషకన్యలా, ఓ అందమైన ఆదర్శంలా కనిపిస్తూ కొన్ని దశాబ్దాల పాటు రాజ్యమేలిన ఆ సెక్యులర్ భావన, ఆ దృష్టిల ఫలితమే మిటి? జాతి తనదైన అస్తిత్వాన్ని మరచిపోయేటట్టు చేయడమే. హిందూ జాతి చరిత్రలో మహా స్వీయ విస్మృతికి అదే దోహదం చేసింది. సంస్కృతికి, ఆరాధనా పద్ధతులకి, ఆధ్యాత్మిక ధోరణులకు, మరీ ముఖ్యంగా ఆత్మ గౌరవానికి జాతిజనులను దూరంగా నెట్టివేసింది. ఎంత దూరంగా! నేను హిందువును అని చెప్పుకోవడానికి హిందువే సంకోచించేటంత దూరంగా. భారతీయుడినని భారతీయుడే ప్రకటించుకోవడానికి సిగ్గు పడేటంతగా. అంతేనా! ఎవరైనా ధైర్యంగా నేను హిందువును అని ప్రకటించు కున్నా అతడొక ప్రమాదకారి అన్నట్టు, మధ్య యుగాల వాడు అన్నట్టు మిగిలిన వారు చూసేటట్టు చేసింది. అలాంటి ప్రకటనను కేవలం అనాగరికులు మాత్రమే చేయగలరన్నట్టు చిత్రించింది. నా ధర్మాన్ని నా దేశంలో తప్ప ఇంకెక్కడ నేను ఆచరించగలను అని నిలదీస్తే మతోన్మాదమని ముద్రవేసే వరకు సెక్యులరిస్టులు వెళ్లిపోయారు. సెక్యులర్ భావనను తీసుకొచ్చి రుద్దిన తొలితరం నాయకులు కూడా హిందువులు సోమరులు, అజ్ఞానులు అంటూ సాక్షాత్తు ఎర్రకోట మీద నుంచి వ్యాఖ్యానించిన సందర్భాలు సెక్యులర్ విషపుటాలోచనలకు రెక్కలు తొడిగాయి. స్వాతంత్ర్య దిన వేడుకల సందేశం పేరుతో వలసవాదాన్ని మరింత బలంగా స్వతంత్ర భారతీయుల మెదళ్లలో చొప్పించారు.

యూరప్‌లో పుట్టి భారతదేశానికి వచ్చిన సెక్యులరిజం ఇంకాస్త అదనపు ప్రమాదాన్ని సంతరించుకుంది. ఇది దేశంలో ఉన్న సాంస్కృతిక ఐకమత్యాన్ని నాశనం చేసే పనికి పూనుకుంది. రాజకీయ ఐక్యతా కృషికి తీవ్ర విఘాతాలు సృష్టించింది కూడా. ఫలితమే ఉత్తర భారతం, దక్షిణ భారతం వేర్వేరు అన్న వేర్పాటువాద నినాదాలు. తమిళనాడులో వేయేళ్ల చరిత్ర కలిగినవి 35 రామాలయాలు ఉన్నాయి. అందులో ఆరణి ఆలయం మరీ ముఖ్యమైనది. ఇక్కడే పుత్తిర కామట్టేశ్వర ఆలయం. దశరథ మాహారాజు ఉత్తర భారతంలోని అయోధ్య నుంచి ఆరణి వెళ్లి శివుడి కోసం తపస్సు చేశాడని మన పురాణాలు చెబుతున్నాయి. ఎందుకు ఆ తపస్సు! తన తరువాత రాజ్యభారం మోసే వారసుడి కోసం. దక్షిణ భారతం లేదా భారతదేశ దక్షిణ భాగంలో జరిపిన తపస్సు ఫలితమే ఉత్తర భారతం లేదా భారత ఉత్తర భాగంలో జన్మించిన రాముడు. ఆయనే ఈ దేశ ఆత్మ. కుంభకోణం అనే పుణ్యక్షేత్రం దగ్గర జటాయుకుండం ఉంది. ఇలాంటి చోట రాముడిని చెప్పులతో ఊరేగించారు. ఈ పతనాన్ని జాతిలో వేగవంతం చేసిన ఘనత, ఈ కుసంస్కారాన్ని జాతిలో నింపిన ఘనత సెక్యులరిజానిదే. దాని విషపుకోరలు ఎంత లోతుగా దిగాయంటే, జనవరి 22, 2024న జరిగిన అయోధ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని సుప్రీంకోర్టు అనుమతి తరువాతనే తమిళప్రజలు టీవీలలో చూడగలిగారు. అక్కడి ఆలయాలలో ఉత్సవాలూ, పూజలూ నిర్వహించుకున్నారు. అయోధ్య రాముడి అక్షింతలు ప్రజలు వేసుకున్నారు. తిక్క వేషాలు వేసినందుకు అత్యున్నత న్యాయస్థానం తమిళనాడు ప్రభుత్వానికి అక్షింతలు వేసింది. ఒక విగ్రహ విధ్వంసకుడు, జిన్నాయే ఆదర్శంగా ఉన్న వేర్పాటువాది, హిందూ ద్వేషి, నాగరికతకే శత్రువు రామస్వామి నాయకర్ వినాశకర ఆలోచనలను పల్లకిలో మోసేందుకు ఆధునిక కాలంలో సరిగ్గా సరిపోయింది ఇక్కడి సెక్యులరిజం. కానీ అయోధ్య విగ్రహ ప్రతిష్ఠను క్రైస్తవ దేశాలు కూడా ఆనందంగా జరుపుకున్నాయి.

చరిత్రను పూర్తిగా మరచిపోయిన నాయకుల చేతిలో స్వతంత్ర భారత తొలి ప్రభుత్వ పగ్గాలు వెళ్లిపోయాయి. స్వీయ విస్మృతికి ఎర్రతివాచీ పరిచిన నాయకులు ప్రధానులయ్యారు. స్వరాజ్య సమరంలో


ఝాన్సీ జంక్షన్‌లో శ్రీరామ భజన


డాగ్ స్క్వాడ్‌తో స్టేషన్‌ను తనిఖీ

అరగంటకు అల్పాహారం ఇచ్చారు. మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. మంచినీరు కూడా వారే ఇచ్చారు. పడక బట్టలు కూడా వారే ఏర్పాటు చేశారు. ఉత్తర ప్రదేశ్ కంటే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లలో చలి తీవ్రత చాలా ఎక్కువ. ఆహారం ఎక్కువగా ఉత్తర భారతీయ వంటకాలతో ఉన్నది. చపాతీలు తప్పనిసరిగా వడ్డించారు.

రామభక్తులంతా క్రమశిక్షణతో వ్యవహరించారు. సంఘ ప్రార్థన క్రమం తప్పకుండా పాడుకున్నారు. రామభజన మరొక కార్యక్రమం. హనుమాన్ చాలీసాను కూడా క్రమం తప్పకుండా సామూహికంగా పఠించారు. విసుగు జనించకుండా అన్ని గంటల ప్రయాణం సుఖంగానే సాగింది. ఒకటి మాత్రం నిజం. మనం దర్శనం చేసుకోబోతున్నది ఒక మహా పోరాటం తరువాత సాధించుకున్న ఆధ్యాత్మిక విజయం. ఈ స్పృహే మమ్మల్నందరిని రామాలయం దర్శనం కోసం ఎదురు చూసేటట్టు చేసింది. దర్శనం కలిగించిన తృప్తి సికింద్రాబాద్ వరకు ప్రశాంతంగా తీసుకువచ్చింది. ఇందుకు రైల్వే శాఖ వారికి, సిబ్బందికి అంతా కృతజ్ఞతలు తెలియచేశాం. ★



హనుమాన్ ఘఢీ

రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఏర్పాట్లు చరిత్రలో నిలిచిపోతాయి. జనవరి 22న విగ్రహ ప్రతిష్ఠకు ముహూర్తం పెట్టారు. జనవరి నెల, ఉత్తర భారతదేశపు చలి. భక్తులు రాక మానరు. అయినా వారికి సాధ్యమైనంత మేర ఉచితంగా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. దాదాపు మూడేళ్లలో అసలు ఆలయం పని పూర్తయింది. తిరుమల తిరుపతి లేదా వైష్ణోదేవి క్షేత్రాల మాదిరిగా సకల సౌకర్యాలతో ఉండాలంటే కొద్దికాలం అవసరం. అయినా ఆ లోటు కనిపించకుండానే ట్రస్ట్ గొప్ప ప్రయత్నం చేసింది.

ఇందుకోసం ఏర్పాటు చేసినవే టెంట్ సిటీలు. ఇవి మొత్తం అయిదు. గుప్తార్ ఘాట్, బాగ్ బిజేసి, రామ్‌కథా పార్క్, కరసేవకపురం, బ్రహ్మకుండం అనే ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేశారు. అయోధ్య అభివృద్ధి బోర్డు, ఉత్తర ప్రదేశ్ పర్యాటక శాఖ వీటిని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నది. ఇందులో బాగ్ బిజేసీ టెంట్ సిటీ పెద్దది. ఇవి కాక సరయూ నదికి సమీపంలో కొన్ని విలాసవంతమైన గుడారాలుకూడా ఏర్పాటు చేశారు.

ఒక్కొక్క టెంట్ సిటీని 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఒక్కొక్క దానిలో 20 నుంచి 25 వేల మంది భక్తులు బస చేయవచ్చు. కరసేవకపురం, మణిరామ్‌దాస్ కంటోన్‌మెంట్‌ల వద్ద నిర్మించినవి సాధారణ భక్తుల కోసమే. ఇక్కడే మిథిలా అతిథి గృహ ఉంది.

మేం వెళ్లడానికి ఒక రోజు ముందు అక్కడ వర్షం కురిసింది. ఆ అతిథి గృహం మిథిలను, పక్కనే ఉన్న పంచవటి, ప్రయాగ, అంజనేరి వసతి

సైమన్ కమిషన్ వ్యతిరేకోద్యమ ఘట్టానికి పెద్ద స్థానమే ఉంది. మీ రాజ్యాంగం మేమే రాస్తామంటూ వచ్చిన ఆంగ్లేయ బృందంతో భారతీయులంతా ముక్తకంఠంతో ‘అవతలకి పొండి’ అని చెప్పిన ఘట్టమది. తొలి ప్రధాని నెహ్రూ స్వతంత్ర భారత రాజ్యాంగం అడ్వర్డ్ జెన్నింగ్స్ రాయాలని గట్టిగానే కోరుకున్నారు. అదే సమయంలో గాంధీజీ బీఆర్ అంబేద్కర్ రాయాలని అంతే గట్టిగా కోరుకున్నాడు. అబుల్ కలాం ఆజాద్ వార్షిక స్మారకోపన్యాసం కోసం ఆర్నాల్డ్ టాయన్‌బీని నెహ్రూ 1961లో పిలిచారు. ఆ ప్రముఖ చరిత్రకారుడు ఈ దేశంలో ఔరంగజేబు తన రాజకీయ ప్రత్యర్థులను ఘోరంగా అవమానించడానికే ఆలయాలను కూల్చి మసీదులు కట్టాడని నిర్మొహమాటంగానే చెప్పాడు. ఆ వాస్తవాన్ని నెహ్రూ పట్టించుకోలేదు. సరిగ్గా భారతదేశంలో ఔరంగజేబు నిర్వహించిన పాత్రనే పోలెండ్‌లో రష్యా నిర్వహించింది. తరువాత జరిగిందేమిటి? మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా చిత్తుగా ఓడిన తరువాత





చిన్న గుడారాలు




# గుడారాల నగరాలు

గృహాలన్నీ పంటచేలు కప్పెట్టి నిర్మించారు. ప్రతి టెంట్ సముదాయంలోను ఐదారు విభాగాలు ఉన్నాయి. మొదటిది వేచి ఉండే గుడారం. తరువాతి బస చేసే గుడారం. ఇందులో 875 మంచాలు ఉన్నాయి. ప్రతి మంచానికి ఒక పరుపు, దిండు, రొజాయ్ సరఫరా చేశారు. దట్టమైన గుడ్డతో కప్పినా, మంచు బిందువులు లోపల రాలుతూనే ఉన్నాయి. ఈ పెద్ద టెంట్ పక్కన కొన్ని చిన్న చిన్న గుడారాలు వేశారు. వీటిలో మళ్లీ 20 లేదా 30 మంచాలు ఏర్పాటు చేశారు. కిందంతా ఆకుపచ్చ తివాచీ. ఈ ప్రధాన గుడారం వెనుకే పాయఖానా ఏర్పాటు చేశారు. మరొక పక్క భోజనశాల. ఇలా చూస్తే అన్ని టెంట్ సిటీలు కలసి రోజుకు 80,000 మంది భక్తులకు వసతిని కూర్చగలవు.




మేం ప్రాణప్రతిష్ఠ జరిగిన మూడు వారాల తరువాత వెళ్లాం. అయినా అక్కడ పాయఖానాలు మంచి స్థితిలోనే ఉన్నాయని చెప్పాలి. వెస్టర్న్ కమోడ్‌లు ఏర్పాటు చేశారు. అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన వందల మంది స్నానాలు చేయడం, పాయఖానాలు ఉపయోగించడం వల్ల కొంత ఇబ్బంది ఉన్నా, అది లెక్కలోనిది కాదు. మిథిల అతిథిగృహంలో ఎక్కువగా తెలుగువారు ఉన్నారు. అక్కడ ప్రకటనలు కూడా తెలుగులోనే చేశారు. భోజనం, అల్పాహారం, తేనీరు ఉచితం. ఏడుగంటలకే తేనీరు అందించగలిగారు. తొమ్మిదికి అల్పాహారం. వీటికి ఎదురుగా బయట ఒక పోలీస్ పోస్ట్, ఒక అగ్నిమాపక సెల్, ప్రాథమిక వైద్యం అందించే ఏర్పాటు చేశారు. మరొక వారంలోనే ఎండలు ముదురుతాయి కాబట్టి మేం అక్కడ ఉన్నప్పుడే సీలింగ్ ఫ్యాన్లు బిగించే పని కూడా మొదలయింది.

ఇటు టెంట్ నగరాలలోను, అటు అయోధ్య నగరంలోను, ఆలయ ప్రాంగణంలోను తిరుగులేని విధంగా పారిశుద్ధ్యం ఉండేటట్టు చూస్తున్నారు. అన్ని వేలమంది, అన్ని ప్రాంతాల వారు అక్కడికి వచ్చి వెళుతున్నా, చాలా పరిశుభ్రంగా ఉండేటట్టు చూసుకుంటున్నారు. ★

పోలెండ్ ప్రజలు తమ మత దేవాలయమే అయినా, రష్యా జార్ కట్టిన ఆ చర్చిని కూల్చారు. అది ఒక నియంత, స్థానికుల ఆత్మ గౌరవాన్ని నేలరాసిన పరాయి పాలకుడు కట్టాడు. అక్కడ చర్చిలో సిలువ మీద ఏసు కాదు, తమ దేశ ఆత్మ గౌరవం వారికి కనిపించింది పోలెండ్ ప్రజలకి!

ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా తమదైన అస్తిత్వాన్ని కాపాడుకునే ప్రయత్నం కనిపిస్తున్నది. థాయ్‌లాండ్‌లో పాలకుడైన వాడికి రాజ్యాంగం ఇచ్చే బిరుదు రామ్. తాను కోల్పోయినదేమిటో తెలుసుకుని ప్రతి దేశం ఆత్మాభిమాన దృక్కోణంతో తిరిగి పొందేందుకు అన్వేషిస్తున్నది. తెచ్చుకుంటున్నది. యోగాను మనం అలాగే తెచ్చుకున్నాం. ఇప్పుడు విస్తరించాం. ఐరాసలో 190 వరకు దేశాలు దానిని ఆచరిస్తున్నాయి. మన ఆయుర్వేదం శక్తి ఏమిటో ప్రపంచం తెలుసుకునే అవకాశం కరోనా ఇచ్చింది. ఇది రుద్దడం కాదు. విజ్ఞానాన్ని పంచడం. ఇది భారతదేశ చరిత్ర సూత్రం. ఇదంతా గతం మీద



అంజనేరి బస పవేశద్వారం వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయ విగ్రహం

గుడ్డిప్రేమ కాదు. వాస్తవాన్ని తెలుసుకోవడం. మూలాల అన్వేషణ. ఆ వాస్తవికతకు ఆధారం దొరికిన తరువాత చెబుతున్న మాట.

ఉత్తర భారతం, దక్షిణ భారతం మాటలు ఒక బూటకం. నీచాతినీచమైన రాజకీయ ఎత్తుగడ. జి 20 సదస్సులు దేశం నలుమూలలా నిర్వహించారు. మహాబలిపురంలోను నిర్వహించారు. 198 చోట్ల వేదికలు వచ్చాయి. ఇదంతా దేశంలోని వైవిధ్యాన్ని, అదే సమయంలో భిన్నత్వాన్ని ప్రపంచానికి చూపడానికి చేశారు. కాశీ కారిడార్, ఉజ్జయినీ మహాకాళేశ్వర్ కారిడార్, చారధామ్ అభివృద్ధి అలాంటి ఉద్దేశంతో చేసినవే. అసలు భారతదేశమే సహజంగా ప్రజాస్వామ్యం ఉన్న దేశం. కాంచీపురానికి కొద్దిదూరంలోనే ఒక ఊరిలో కులోత్తుంగ చోళుడి మూడు శాసనాలు ఉన్నాయి. ఆ మూడు ఎన్నికల వ్యవస్థ గురించి చెబుతాయి. ఎలాంటి వారు పోటీ చేయాలి, ఎన్నికల నిర్వహణ ఎలా జరగాలి? ఎన్నికైన వారు తప్పు చేస్తే ఎలాంటి

చర్యలు తీసుకోవాలి? ఇది చెప్పాయి. ప్రజాస్వామ్యం అంటే ఇతరుల అభిప్రాయాలను వారు స్వేచ్ఛగా వెల్లడించే అవకాశం ఉండడం. కానీ సెక్యులరిజం హిందువుల గళాన్ని తొక్కిపెడుతున్నది. హిందూ ద్వేషానికి అది పర్యాయపదమైంది. అందుకే సెక్యులరిజం అంటే రాజకీయ మత మార్పిడి అని వ్యాఖ్యానిస్తున్నారు. అది మానసిక బానిసత్వాన్ని కాపాడేది. గతంతో బంధాన్ని తెంపి వేస్తుంది. గతం మరచిపోయేటట్టు చేసి కొత్త రాజకీయ మతం వైపు నెట్టే చింతన. దానికి మైనారిటీల బుజ్జగింపే ప్రధానం. మెజారిటీ ప్రజల మనోభావాలను అవమానించడమే దాని సిద్ధాంతం. అందుకు తాజా ఉదాహరణ, దేశంలో జైశ్రీరామ్ నినాదం ఒక సెంటిమెంట్‌గా ధ్వనిస్తుంటే కాంగ్రెస్ అగ్రనాయకుడు ఏమిటీ 24 గంటలు రామ జపం అని చిందులు వేయడం. ఎలా చూసినా సెక్యులరిజంతో భారతీయుడు భారతీయుడిగా ఆలోచించలేడు.

వీటన్నిటికీ సమాధానమే అయోధ్యలో రామాలయం. అయోధ్య అనే కాదు, దేశంలో ఆలయ పర్యాటకం విస్తరించాలి. గుడితో సంబంధం ఉన్న అన్ని వ్యవస్థలను మన సొంతం అనుకోవాలి. గుడులను జాతి ఐక్యతా వేదికలుగా చూడాలి. అదే ఇప్పుడు అయోధ్యలో అంకురిస్తున్నది. తెలుగువాళ్లు, తమిళులు, గుజరాతీలు, బెంగాలీలు, అస్సామీస్ అంతా అక్కడ రాముడిని దర్శించుకోవడానికి వచ్చారు. రాముడు ఇప్పుడు భారత జాతి ఐక్యతా ప్రతీక. ఉత్తర భారతమో, దక్షిణ భారతమో, పశ్చిమ భారతమో, ఈశాన్య భారతమో.. ఏదీ అక్కడ ఎవరికీ గుర్తుకు రావడం లేదు.

భద్రతా చర్యలకు సంబంధించిన అన్ని లాంఛనాలు పూర్తి చేసుకుని కొత్త మందిరానికి చేరువగా వచ్చాం. దాదాపు 15 వరకు ఉన్న మెటల్ డిటెక్టర్ల ద్వారా వేలాది మంది నడిచి వెళుతున్నారు. ఓపికగా అన్ని నిబంధనలు చాలావరకు పాటిస్తున్నారు.

రామ మందిర దర్శనం ఆకాంక్ష తొలి మెట్టుకు చేరుకుంది. అదిగో రామమందిరం. ఎంత అద్భుతం. ఎంత కళాత్మకత! ఒక్కొక్క మెట్టును కళ్లకద్దుకుంటూ లోపలికి ప్రవేశిస్తున్నారు భక్తులు. ప్రతి ద్వారాన్ని కళ్లకు అద్దుకుంటున్నవారు ఇంకొందరు. నగరి శైలిలోని ఆ ఆలయం ఆధునిక కాలపు ఆధ్యాత్మిక కళాఖండం. ఆ స్తంభాలు, పై కప్పులు, శిల్పాలు అన్నీ కళ్లు చెదిరే సౌందర్యంతో ఉన్నాయి.

ఎదురుగా కనిపించింది బాలక్ రామ్ ప్రతిమ– అరుణ్ యోగిరాజ్ అద్భుత సృష్టి. తెల్లటి గర్భగుడిలో నీలమేఘ శ్యాముడి ప్రతిమ, చిరునవ్వుతో.

ఒక్కసారి ఆలయమంతా పరికించి నిష్క్రమిస్తున్నారు భక్తులు. అందరి ముఖాలలోను గొప్ప తృప్తి. ఇన్ని శతాబ్దాలకు నాగరికత తనదైన వెలుగుతో మెరిసింది కదా! అందుకే ఆ తృప్తి. ★




# రామమందిరం


అయోధ్య రామమందిర కళాత్మకత గురించి ఎంత చెప్పినా తక్కువే. దీనిని సంప్రదాయ నగర్ శైలిలో నిర్మించారు. 380 అడుగుల పొడవు, 250 అడుగల వెడల్పు, 161 అడుగుల ఎత్తుతో నిర్మించారు. మొత్తం 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉన్నాయి. నృత్య మండపం, రంగ మండపం, సభా మండపం, ప్రార్థనా మండపం, కీర్తన మండపం నిర్మించారు. వీటిని దాటుకుని గర్భాలయం చేరతాం. సింహద్వారం దటాక తూర్పు నుంచి మనం ఆలయంలోకి ప్రవేశిస్తాం. స్తంభాల మీద, గోడల మీద హిందూ దేవీదేవతల విగ్రహాలను చెక్కారు. ఆలయ ప్రాంగణం చుట్టూ సూర్యుడు, దేవీ భగవతి, గణేశ్, శివుడికి మందిరాలు ఉన్నాయి. ఉత్తర దిక్కున అన్నపూర్ణ ఆలయం, దక్షిణాన హనుమ మందిరం ఉన్నాయి.

సింహద్వారానికి కాస్త ముందు దాదాపు 15 మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. వాటి కింద నుంచి భక్తులు అసలు ప్రాంగణంలో ప్రవేశిస్తారు. అక్కడ నుంచి మూడు నాలుగు శ్రేణులుగా భక్తులను విభజించి, దశల వారీగా భక్తులను లోపలికి పంపుతున్నారు. ఇందువల్ల ఆలయంలో రద్దీ బాగా అదుపులో ఉంది. మన వెనుక కొన్ని వేల మంది దర్శనం కోసం వేచి ఉంటారన్నది సత్యం. అందుకే రాముడిని కొన్ని సెకనులు మాత్రమే దర్శించగలం. ప్రస్తుతం రోజుకు రెండు లక్షల మంది దర్శించుకుంటున్నారు. లోపలికి సెల్‌ఫోన్‌లు అనుమతించరు. మీరు రహస్యంగా తీసుకువెళ్లి, అక్కడ భద్రతా సిబ్బంది కంటపడితే కొంచెం కటువైన తిట్లు తప్పవు. చాలా ఉత్తర భారత దేవాలయాలకు వలెనే ఇక్కడ అప్పుడే భారీగానే భద్రతా ఏర్పాటు చేశారు. ఆఖరికి హనుమాన్ ఘఢీ నుంచి తీసుకువెళ్లిన ప్రసాదం కూడా లోపలికి అనుమతించరు. సెల్‌ఫోన్లు, చిన్న బ్యాగులు భద్రపరుచుకోవడానికి గుడిలోకి ప్రవేశించే చోటే లాకర్లు సౌకర్యం ఏర్పాటు చేశారు. దాదాపు ఎనిమిది కౌంటర్లు ఉన్నాయి.

చిన్నదైనా పెద్దదైనా ఆలయాన్ని నాగరికతకు ఆనవాలుగా చూడవలసిన కాలంలో మనం ఉన్నాం. కాబట్టి ఆలయం దగ్గర దాపరికాలు, కాపీనాలు చూపించడం సరికాదన్న సంగతి విస్మరించవద్దు. దేవస్థానాల వద్ద సత్ప్రవర్తన అనివార్యమని గుర్తుంచుకుందాం. మన ఆలయాలను మనం గౌరవించాలి. అది భగవానుడిని నిలయం. కాబట్టి చిత్తశుద్ధి అవసరం. పరిశుభ్రత ఇంకా అవసరం. వీటిని దృష్టిలో ఉంచుకుందాం. ★



మందిర మార్గంలో రామాయణ గాథలు



ప్రతి కూడలిలో పాటలతో నృత్యాలు

డి. అరుణ

సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య, ప్రముఖ చలనచిత్ర గేయ రచయిత (హిందీ) గుల్జార్‌లకు 2023 సంవత్సరానికి గాను జ్ఞాన్‌పీఠ్ పురస్కారానికి ఎంపిక చేశారు. జ్ఞాన్‌పీఠ్ దేశంలోనే అత్యున్నత సాహితీ పురస్కారం. ఇది 58వ పురస్కారం.



# అవి 'జ్ఞాన'చక్షువులు

**ఆధ్యాత్మికత అంటేనే అంతర్గత ప్రయాణం. మనను మనం తెలుసుకునేందుకు చేసే ఈ ప్రయాణంలో అవయవాలతో పనిలేదు. భౌతిక ప్రపంచంలోని మోహాలను, ప్రలోభాలను అధిగమించి తనను తాను తెలుసుకున్న వ్యక్తిని మించిన శక్తిమంతుడు మరొకరు ఉండరు. వారు చేయలేని పనేదీ ఉండదంటే అతిశయోక్తి కాదు. అటువంటి వారిని కారణజన్ములని అంటుంటాం. ఆ కోవలోకి వస్తారు జగద్గురు రామభద్రాచార్యాజీ. దివ్యాంగులు. రామానంద సంప్రదాయానికి చెందిన నలుగురు జగద్గురు రామానందాచార్యులలో ఒకరు. తన రచనల ద్వారా సంస్కృత భాషకు చేస్తున్న సేవకు గుర్తింపుగా ఇటీవల ఆయనకు 58వ జ్ఞాన్‌పీఠ అవార్డును ప్రకటించారు.**

ఆయన నాలుకపై వాగ్దేవి నివాసముంటుందంటారు. సుమారు 22 భాషలు మాట్లాడుతూ, సంస్కృతం, హిందీ, అవధి, మైథిలీ సహా పలు భారతీయ భాషలలో రచనలు చేసిన బహు భాషాకోవిదుడు ఆయన. నేటివరకూ ఆయన నాలుగు పురాణాలు (రెండు సంస్కృతం, రెండు హిందీ) సహా 240 రచనలు చేశారు. రామచరిత మానస్‌పై హిందీలో భాష్యం, అష్టాధ్యాయి, ప్రస్థానత్రయి (బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, ప్రధాన ఉపనిషత్తులు)పై సంస్కృతంలో భాష్యం రచించారు. తులసీదాసుపై విస్తృతమైన అధ్యయనం చేసిన నిపుణుడిగా ఆయన పేరొందారు. అత్యంత ప్రామాణికమైన రామచరిత మానస్‌కు ఆయన సంపాదకత్వం వహించి, కూర్చారని ప్రతీతి. భారత ప్రభుత్వం ఆయనను 2015లో పద్మ విభూషణ్‌తో సత్కరించింది.



రామభద్రాచార్యులు

**ఎవరీ రామభద్రాచార్యాజీ?**

కోర్టులో రామజన్మభూమి అంశంపై విచారణ జరుగుతున్న సమయంలో సాహితీపరమైన ఆధారాలను చూపి, న్యాయమూర్తులు కాదనలేని పరిస్థితిని కల్పించిన సందర్భంలో జగద్గురు రామభద్రాచార్య యావద్భారతానికీ తెలిశారు. నాటివరకూ ఆయన దక్షిణ భారత దేశంలో పెద్దగా తెలిసినవారు కాదు. నిజం చెప్పాలంటే, ఆయన సాక్ష్యం చెప్పకపోతే ఆ కేసులో హిందువులు గెలుపు సాధించేవారు కాదనేది అనేకమంది అభిప్రాయం.

జౌన్‌పూర్‌లోని శాండిల్యఖైర్ గ్రామంలో జనవరి 14, 1950న జన్మించిన రామభద్రాచార్యులు పుట్టిన రెండవ నెలలోనే చూపును కోల్పోయారు. అయినప్పటికీ ఆయన జ్ఞాన సముపార్జనకు, వితరణకు అది అడ్డంకి కాకపోవడం విశేషం. బ్రెయిలీ లిపి నేర్చుకోకుండానే ఆయన శాస్త్రాలను అవపోశన పట్టారంటే అంతకు మించిన అద్భుతం ఏముంటుంది! ఐదేళ్లు వచ్చేసరికి ఆయన భగవద్గీత మొత్తం క్షుణ్ణంగా నేర్చుకోవడమే కాదు, ఏడేళ్లు వచ్చేసరికి రామచరిత మానస్‌ను కూడా కంఠస్థం చేశారట. ఆయన జగద్గురువు కాకముందు పేరు డా॥ గిరిధర్‌లాల్ మిశ్రా. మొదటి తరగతి నుంచి మాస్టర్స్ పూర్తి చేసేవరకూ తరగతిలో ప్రథమునిగా నిలవడమే కాదు, కాశీలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రి, ఆచార్య అధ్యయనంలో స్వర్ణపతకాన్ని పొందారు.

తన పరిశోధనను పూర్తి చేసుకున్న తర్వాత ధర్మసమ్రాట్ స్వామి కరపత్రీజీ మహారాజ్ ఆయనకు రామానంద సంప్రదాయ దీక్షను ఇచ్చారు. తర్వాత ఏకగ్రీవంగా జగద్గురు రామభద్రాచార్యగా నియుక్తులయ్యారు. ఇద్దరు ప్రముఖ ప్రధానమంత్రులు – అటల్‌బిహారీ వాజ్‌పేయి, నరేంద్ర మోదీ ఆయన పుస్తకాలను విడుదల చేశారంటే వారి సాహితీ మేధస్సును అవగతం చేసుకోవచ్చు.

చిత్రకూటంలోని ప్రముఖ ధార్మిక, సామాజిక సేవా సంస్థ తులసీపీఠ్ స్థాపకులు జగద్గురు రామభద్రాచార్యులు. ఆయన 1987లో దానిని ఏర్పాటు చేశారు. హిందూ ధర్మానికి సంబంధించిన ప్రముఖ సాహితీ ప్రచురణకర్తలలో తులసీపీఠం కూడా ఒకటి. నేటివరకూ రామభద్రాచార్యాజీ 1275కి పైగా కథలను శ్రీ రామచరిత మానస్‌పైన, 1115 కథలను శ్రీమద్భాగవతంపైన వెలువరించారు. ఆయన కథలను ప్రపంచవ్యాప్తంగా చదువుతారు. ఆయన దాదాపు ఒకటిన్నర లక్షలపేజీలకు పైగా భారతీయ కవిత్వాన్ని రచించారు. మరొక లక్షన్నర శ్లోకాలు ఆయన మనసులో సిద్ధంగా ఉన్నాయట!

తత్వశాస్త్రం, కవిత్వం, రచనల్లో ఆయన వేగాన్ని అందుకోవడం సాధారణ వ్యక్తులకు అత్యంత కష్టం. సత్వర సమస్యలను పరిష్కరించడం కోసం ఆయన సంస్కృతం, హిందీ తదితర భాషలలో శ్లోకాలు రాస్తుంటారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో జరిగిన చారిత్రిక ప్రపంచ శాంతి సదస్సులో పదహారు నిమిషాల ఉపన్యసించిన ఘనత ఆయనది.

**అలహాబాదు హైకోర్టులో సాక్ష్యం**

రామజన్మ భూమి కేసు విచారణ జరుగుతున్న సమయంలో ఒకవేళ బాబరే రామమందిరాన్ని విధ్వంసం చేసి ఉంటే తులసీదాసు ఎందుకు ఆ విషయాన్ని ప్రస్తావించలేదంటూ ముస్లిం పక్షం తర్కాన్ని లేవనెత్తినప్పుడు, హిందూపక్షం ఒక్కసారిగా సంక్షోభంలో చిక్కుకున్నట్టుగా భావించింది. అయితే, ఈ చిక్కుకు శ్రీ రామభద్రాచార్య సమాధాన మయ్యారు. ఆయన జులై 15, 2003న కోర్టులో సాక్ష్యమిస్తూ, తులసీదాస్ 'దోహాశతక్'లో బాబర్ సైన్యాధ్యక్షుడు మీర్ బకీ ఆలయాన్ని కూల్చివేశాడన్న ప్రస్తావన ఉన్న పద్యాలను న్యాయమూర్తికి వినిపించారు. అంతేకాదు, అయోధ్యలోని రాముడి ఆలయ ఉనికికి సంబంధించిన 437 ఆధారాలను కోర్టుకు ఇచ్చినట్టు స్వామి రామభద్రాచార్య అనంతరం తెలిపారు. ప్రాచీన గ్రంథాలను ప్రస్తావిస్తూ, వాల్మీకి రామాయణంలోని బాలకాండలోని ఎనిమిదవ శ్లోకం, అలాగే స్కంద పురాణంలోని ప్రస్తావనలు, అథర్వణవేదంలోని దశమ కాండలోనూ ఈ ప్రస్తావనలు ఉన్నాయని ఆయన వివరించారు.

**ప్రధాని మోదీ ప్రశంసలు**

ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌మంది దివ్యాంగులు ఉంటే, అందులో మూడు కోట్లమంది భారతదేశంలో ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్ 2, 2015న చేసిన 'మన్ కీ బాత్' ప్రసంగంలో వికలాంగ పదానికి బదులుగా 'దివ్యాంగుల'నే పదాన్ని ఉపయోగించాలని తీసుకున్న నిర్ణయానికి కారణాన్ని వివరించారు. పాశ్చాత్య దేశాలలోని దివ్యాంగులలో నోబెల్ బహుమతిని పొందినవారు సహా విశేషమైన ప్రజ్ఞను ప్రదర్శించిన అనేకమంది ప్రముఖులు ఉన్నారని, భారతదేశం విషయం తీసుకుంటే, ఆదర్శమూర్తి స్వామి రామభద్రాచార్యులవారి పేరు గుర్తువస్తుందన్నారు. అటువంటివారిని దివ్యాంగులని సంబోధించడమే సరైనదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆదర్శ వ్యక్తిత్వం కలిగిన రామభద్రాచార్యుల నుంచి అనేకమంది ప్రేరణ పొందుతారని మోదీ వ్యాఖ్యానిం చడం ద్వారా ఆయన గొప్పతనాన్ని ప్రజలకు పరిచయం చేశారు. తనను ఎవరైనా అంధుడు అని అంటే తనకు నచ్చదని స్వామి రామభద్రాచార్య నిర్మొహమాటంగా చెప్పేస్తారు. అంతేనా, బాలరాముని తన నేత్రాలతో ప్రత్యక్షంగా చూశానంటారు. తాను ఎప్పుడు ఇబ్బందిలో ఉన్నా ఆ శ్రీరాముడే బాలుని రూపంలో వచ్చి తనకు తోడ్పడతాడని ఆయన చెబుతారు. తమను ప్రేమతో ఆరాధించే భక్తులకు వశులు కదా మన దేవుళ్లు.


**తులసీపీఠం ద్వారా సేవలు**

తులసీపీఠం కేవలం ఒక ధార్మిక కేంద్రమే కాదు సేవాకేంద్రం కూడా. నవంబర్ 19, 1992లో మధ్యప్రదేశ్‌లోని చిత్రకూటంలో శ్రీ తులసీ ప్రజ్ఞాచక్షు దివ్యాంగ్ ఉన్నత మాధ్యమిక పాఠశాలను స్థాపించారు. అనంతరం, 2001లో జగద్గురు రామభద్రాచార్య దివ్యాంగ యూనివర్సిటీని ఆయన స్థాపించారు. ఈ విశ్వవిద్యాలయానికి ఆయనే జీవితకాలపు ఛాన్సలర్. ప్రపంచ స్థాయిలో కేవలం దివ్యాంగులకు ఉద్దేశించిన తొలి విశ్వవిద్యాలయమిది. అక్కడినుంచి నేటివరకూ ఐదువేలకుమంది విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం సహా దేశవ్యాప్తంగా ఉన్నత స్థానాలలో నియమితులయ్యారు. వీటితో పాటుగా ఆయన గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో శ్రీ గీతాజ్ఞాన్ మందిర్‌కు, ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో వశిష్ఠ ఆయనం ఏర్పాటు చేశారు. ★

దేశ విభజన రక్తపాత దృశ్యాలూ, నాటి కన్నీటి ప్రయాణాలూ, వెండితెర గీతాల జలపాతాల సమ్మేళనమే గుల్జార్. సంపూరణ్ సింగ్ కాల్రా లేదా గుల్జార్. హిందీ చలనచిత్రాల కోసం చిరస్మరణీయమైన గేయాలు అందించారు. బల్‌రాజ్ సహానీ నటించిన కాబూలీవాలా సినిమాతో ఆయన వెండితెర ప్రయాణం ప్రారంభమైంది. పాటలతో పాటు, పలు చిత్రాలకు ఆయన సంభాషణలు కూడా కూర్చారు. దర్శకత్వం చేపట్టారు. మాచిస్, ఆంధీ, మౌసమ్, ఖుష్బూ, పరిచయ్, కోషిష్ వంటి చిత్రాలకు ఆయన అందించిన గేయాలు ఎంతో ఖ్యాతి గాంచాయి. నిజానికి గుల్జార్‌ను చలనచిత్ర గేయ రచయితగా మాత్రమే పరిగణించలేం. ఆయనకు ఉర్దూ, హిందీ సాహిత్య ప్రపంచాలలో ప్రత్యేక స్థానం ఉంది. ఆరు దశాబ్దాలుగా ఆయన హిందీ చలనచిత్రాలకు పాటలు అందిస్తున్నారు. ఇంతకు ముందు సాహిత్య అకాడెమి పురస్కారం కూడా అందుకున్నారాయన. స్లమ్‌డాగ్ మిలియనీర్‌కు ఆస్కార్ పురస్కారం కూడా లభించింది. దేశ విభజన విషాదం జాడ కాలం మీద ఎంత దీర్ఘంగా ఉందో చెప్పడానికి గొప్ప ఉదాహరణ గుల్జార్ రచనలే.

*కళ్లకు వీసాలతో పనిలేదు/ స్వప్నాలు సరిహద్దులెరుగవు*
*నేను మూసిన కళ్లతో నిత్యం/ సరిహద్దులు దాటతాను*
*మెహిదీ హసన్‌ను కలుసుకోవడానికి!*

దేశ విభజన ప్రభావానికి గురైన పంజాబీ గుల్జార్. ఆ పెను విషాదం మీద ఆయన ఎన్నో రచనలు చేశారు. పై పంక్తులు కూడా విభజన నాటి అనుభవాన్ని ఆవిష్కరించేదే. అవన్నీ 'ఫుట్‌ప్రింట్స్ ఆన్ జీరో లైన్: రైటింగ్ ఆన్ ది పార్టిషన్' పేరుతో సంకలనంగా వెలువరించారు. ఆయన పుట్టిన గడ్డ ప్రస్తుతం పాకిస్తాన్‌లోనే (జీలమ్ జిల్లా, దీనా గ్రామం/ఆగస్ట్ 18, 1934) ఉంది. దేశ విభజనతో వారి కటుంబ జీవనం చెల్లాచెదురైంది. అక్కడ నుంచి బొంబాయి (నేటి ముంబై) చేరుకున్నారు వారు. అంతకు ముందు వారి కుటుంబం అమృత్‌సర్, ఢిల్లీలలోని శరణార్థి శిబిరాలలో తలదాచుకున్నారు.


గుల్జార్

# అక్షర తోటమాలి



విభజన విషాదం మీద గుల్జార్ కొన్ని గొప్ప కథలు కూడా రాశారు. అందులో 'రావి పార్' (రావినది ఒడ్డు), కావూఫ్ (భయం) చాలా ఖ్యాతి గాంచాయి. పాకిస్తాన్ నుంచి ప్రాణాలరచేత పట్టుకుని, కట్టుగుడ్డలతో భారతదేశం వచ్చిన హిందువులు లక్షలలో ఉన్నారు. ఆ దృశ్యాలను అక్షరాలలో బంధించడమే సంఘర్షణతో కూడుకున్న పని.

ఢిల్లీలో ఒక కూరల మార్కెట్ దగ్గర వారు ఉండేవారు. తండ్రి కుమారుడిని చదవించలేకపోయాడు. దీనితో గుల్జార్ ఒక పెట్రోల్ బంకులో పనిచేశారు. ఆ తరువాతే తన భవిష్యత్తును భవ్యంగా తీర్చిన బొంబాయి చేరుకున్నారు. అక్కడే ఆయనకు సాహిత్యవేత్తలతో పరిచయం కలిగింది. తానూ కలం పట్టాలన్న తృష్ణ అంకురించింది. సాహిత్య సభలలోనే ఒకసారి నాటి ప్రఖ్యాత చలనచిత్ర గాయకుడు శైలేంద్రతో పరిచయం ఏర్పడింది. బిమల్‌రాయ్ చిత్రాలకు పని చేసే అవకాశం వచ్చింది. గుల్జార్ జీవితంలో గొప్ప లక్షణం, చలనచిత్ర పరిశ్రమకు ఎంత సన్నిహితమైనా ప్రధాన స్రవంతి సాహిత్యరంగానికి ఆయన దూరం కాకపోవడం.

గుల్జార్‌కు దేశ విభజన దుఃఖంతో పాటు, వ్యక్తిగత జీవితంలోని ఎడబాటు కూడా ఒకటి ఉంది. ఆయన పసితనంలోనే తల్లి కన్నుమూశారు. మారుటితల్లి సరిగా చూసేది కాదు. దీనితో తండ్రి మఖన్‌సింగ్ నడిపే చిన్న దుకాణంలోనే ఎక్కువ సమయం గడుపుతూ ఉండేవారు. పాఠ్య పుస్తకాలంటే ఆసక్తి ఉండేది కాదు. కానీ రవీంద్రనాథ్ టాగూర్, శరత్‌చంద్ర సాహిత్యం ఆయనను బాగా ప్రభావితం చేసింది. మొదట్లో ఆయన ఉర్దూ, పంజాబీ భాషలలో కవిత్వం రాసేవారు. కవిగానే కాకుండా, వచన రచయితగా ఆయనకు ఖ్యాతి ఉంది. 'రెండు' ఆయన నవల. ఇందులో ఇతివృత్తం దేశ విభజన నాటి విషాదమే. భారత్–పాక్ విభజన ఒక అసహజ ప్రక్రియ. ఫలితం– ఉమ్మడి వారసత్వం కలిగిన ఒక జాతి జీవనానికి సరిహద్దులు వచ్చాయి. ఆనాటి చాలామంది సాహిత్యవేత్తలు, ఈ కృతక సరిహద్దులు నిర్మించడాన్ని సహించలేకపోయారు. ఆ కవితలో గుల్జార్ ప్రస్తావించిన మెహిదీ హసన్ రాజస్థాన్ వాసి. గొప్ప గజల్ గాయకుడు. ఆయన 1947లో పాకిస్తాన్ వలస వెళ్లిపోయారు. పాకిస్తాన్ నుంచి గుల్జార్ భారత్‌కు వలస వచ్చారు. ఇదొక వైచిత్రి. తరువాత తాను భారత్‌కు వెళతానంటే పాకిస్తాన్ వీసా నిరాకరించిందని హసన్ వాపోయారు. పైగా ఒకనాడు కరాచీ, బొంబాయి నగరాలను అక్కచెల్లెళ్ల వంటివని పిలిచేవారు. ఎందుకంటే రెండూ సాగరతీరాలే. ఎన్నో పోలికలు వాటి మధ్య. అలాగే భారత్, పాక్ విభజనలో నాయకులు మరచిపోయిన ఉమ్మడి వారసత్వం గురించి గుల్జార్ తీవ్ర వ్యథ చెందేవారు. ఒక కవితలో గుల్జార్ ఇదే భావాన్ని ఎంతో గొప్పగా చిత్రించారు. 'మీ నగరంలో పడి ఉన్న శవాల మీద గద్దలు ఎగురుతున్నాయి, ఇక్కడ మా నగరంలోని కూడళ్లలోనూ (అంటే ముంబై) అదే దృశ్యం' అన్నారాయన.

విభజన విషాదం మీద గుల్జార్ కొన్ని గొప్ప కథలు కూడా రాశారు. అందులో 'రావి పార్' (రావినది ఒడ్డు), కావూఫ్ (భయం) చాలా ఖ్యాతి గాంచాయి. పాకిస్తాన్ నుంచి ప్రాణాలరచేత పట్టుకుని, కట్టుగుడ్డలతో భారతదేశం వచ్చిన హిందువులు లక్షలలో ఉన్నారు. ఆ దృశ్యాలను అక్షరాలలో బంధించడమే సంఘర్షణతో కూడుకున్న పని. పంజాబ్ రెండుగా విడిపోయి ఒక భాగం భారత్‌లోను, మిగిలిన భాగం పాకిస్తాన్‌లోను మిగిలాయి. ఈ రెండు భాగాలకు నరం వంటిదే రావీ నది. కానీ విభజనతో దీని గతి మారిపోయింది. దేశ విభజనతో ఉమ్మడి వారసత్వం ఏం కోల్పోయిందో ఇందులో చెప్పారు గుల్జార్. వలస వస్తున్నవారిలో ఒక యువ జంట ఉంటుంది. అక్కడ నుంచి బయలుదేరిన రైలులో ఆ కుటుంబం ఉంది. ఆ జంటకు కవల సంతానం. ఆ కవలలో ఒకరికి తీవ్ర అస్వస్థత. అయినా పరిస్థితులను బట్టి ప్రాణాలరచేత పట్టుకుని బయలుదేరారు. ఆ యువకుడు, అతని భార్య తమ పిల్లలను మార్చి మార్చి ఎత్తుకుంటూ ఉంటారు. ఒక దశలో కవలల్లో ఒకరు చనిపోయిన సంగతి అర్థమవుతుంది. అయినా గందరగోళం మధ్య, బిడ్డ మీద మమకారం చేత ఆ శవాన్ని అలాగే ఎత్తుకుని తీసుకుని వస్తూ ఉంటారు. చనిపోయిందని ఎవరు అనుమానించినా విసిరేయమని మిగిలిన వారు అంటారేమోనని బిడ్డ మరణవార్తను కప్పి ఉంచుతారు. మార్చి మార్చి ఎత్తుకుంటూనే ఉన్నారు, అనుమానం రాకుండా. రైలు రావి వంతెన మీదకు వచ్చింది. భారత్‌లోని పంజాబ్ తీరం కనిపిస్తూ ఉంటుంది. అతడు తన చేతిలోని బిడ్డను రైలు నుంచి నదిలోకి వదిలేస్తాడు. రైలు మన పంజాబ్‌లోకి వచ్చింది. అంతా హిందుస్తాన్ జిందాబాద్ అని నినాదాలు చేస్తున్నారు ఆనందంగా. తీరా భారత్‌లోకి ప్రవేశించిన తరువాత చూస్తే వారు విసిరినది శవాన్ని కాదు, బతికి ఉన్న బిడ్డను. కూడా తెచ్చుకున్నది శవాన్ని.

కావూఫ్ కథ కూడా ఇలాంటిదే. విభజన సమయంలో భయం సాటి మనిషిని ఎంత దారుణంగా అనుమానించేటట్టు చేసిందో వివరిస్తారు గుల్జార్. అందరినీ అనుమానించడం అలాంటి సమయంలో సాధారణమే. యాసిన్ అనే ముస్లిం యువకుడు రైలులో ప్రయాణిస్తుంటాడు. మనసంతా భయం. ఎవరిని చూసినా శత్రువులుగాగే కనిపిస్తున్నారు. దారిలో ఒక వ్యక్తి రైలు ఎక్కడం చూశాడు యాసిన్. యాసిన్‌కు అనుమానం వస్తుంది. అతడు హిందువే అయి ఉంటాడు. తనను చంపడమే అతని లక్ష్యం కావచ్చు. ఈ భయానికీ, ఆందోళనకీ హేతువు ఏమీ లేదు. కేవలం అనుమానం. అంతకంటే శంక. అతడు తనని చంపడానికి ముందే తాను అతడిని చంపాలని పథకం వేస్తాడు. అదను చూసి రైలులో నుంచి నెట్టివేస్తాడు. పెద్ద చావు కేక వినిపిస్తుంది– 'యా అల్లా!'.

పాకిస్తాన్, భారత్‌ల మధ్య విభజన, దాని నేపథ్యం, దారి తీసిన పరిస్థితులు గుల్జార్ గొప్పగా గమనించారు. వాస్తవికంగా, తార్కికంగా చూశారని కూడా చెప్పుకోవచ్చు. అందుకే ఒక కవితలో అంటారు, 'అది ఇప్పటికీ నా జన్మభూమే. కానీ నా దేశం ఎప్పటికీ కాదు/ అక్కడికి వెళ్లాలంటే రెండు ప్రభుత్వాలకీ చెందిన అనేక కార్యాలయాల చుట్టూ నేను ప్రదక్షిణలు చేయాలి/ నా కలలకు రుజువులు చూపించడానికి ఈ ముఖానికో ముద్ర వేయించుకోవాలి' అని.

గుల్జార్ అంటే తోటమాలి అని అర్థం. అది ఆయన కలం పేరు. దానికి తగ్గట్టే ఎన్నో వన్నెలతో, లావణ్యంతో ఆయన రచనలు సాగాయి.


– జాగృతి డెస్క్

ప్రభుత్వ కార్యక్రమాలను తమ పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటూ వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది. ఇప్పటికే 'గడపగడపకూ మన ప్రభుత్వం', 'బస్సు యాత్రలు' వంటి కార్యక్రమాలకు జన సమీకరణ, కార్యక్రమం నిర్వహణ వరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకున్న ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న పార్టీ సిద్ధం. సభలకు ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను, ప్రైవేటు వాహనాలను, ప్రభుత్వ అధికారులను వాడుకుంది.




# అధికార దుర్వినియోగానికి అ

రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికారపక్షం వైపీపీ అధికారయంత్రాంగం దుర్వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. అందుకే ఏ అవకాశాన్ని వదులు కోవడం లేదు. 'వాలంటీర్ల వందనం'సభలో నిర్వహణ తాజా ఉదాహరణ. ఇటీవల ఫిరంగిపురంలో జరిగిన వాలంటీర్ల సభలో కూడా ప్రతిపక్షాలను విమర్శిస్తూ రాజకీయ సభగా మార్చివేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. వాలంటీర్లకు పురస్కారాల పేరుతో రూ.392.05 కోట్లను బహుమతులుగా ఇచ్చే కార్యక్రమాన్ని రాజకీయవేదికగా మార్చారు. అన్ని కార్యక్రమాలకు 75 శాతానికి పైగా ఆర్టీసీ బస్సులను వాడుకుంటూ ప్రయాణికులను ఇబ్బందిపెట్టారు. ఎన్నికల సమయంలో సహకరించి దేశవ్యాప్తంగా విమర్శల పాలైన పోలీసులు, రెవిన్యూ ఇతర అధికార యంత్రాంగాలు ఇంకా తమ విధానాలను మార్చుకోకపోవడం గమనార్హం.



**వల్లూరు జయప్రకాష్ నారాయణ**
చైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ

గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమం ఇటీవల నిర్వహించి గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవామిత్ర, రత్న, వజ్ర' పురస్కారాలు ప్రదానం చేశారు. ఇది ప్రభుత్వ నిధులతో ఏర్పాటైన కార్యక్రమమైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజకీయ ప్రసంగానికే ప్రాధాన్యం ఇచ్చి పార్టీ కార్యక్రమంలా నిర్వహించారు. ఒక విధంగా ఎన్నికల ప్రచార కార్యక్రమంలా దీనిని ఉపయోగించుకొన్నారు. తన జెండాని అజెండాగా తీసుకొని త్రికరణ శుద్ధితో పని చేస్తున్నందుకు వాలంటీర్లకు బహుమతిగా ఈ పురస్కారాలు ఇస్తున్నట్లు చెప్పారు. వాలంటీర్ల సైన్యాన్ని చూస్తే ప్రతిపక్షాలకు గుండెల్లో రైళ్లు పరిగెడుతుంటా యన్నారు.

టీడీపీని అధికారం నుంచి దించడానికి జన్మభూమి కమిటీలే కారణమైతే, తాను ఏర్పాటు చేసిన వాలంటీర్ల సైన్యం... గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థతో అనుసంధానమై ప్రతి ఎన్నికల్లో వైసీపీ ఘన విజయానికి కారణమవుతోందని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కూడా తన జైత్రయాత్రకు వాలంటీర్లు దారులు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును జీతాలుగా ఇచ్చే సిబ్బందిని పార్టీ కార్యకర్తల్లా వాడుకోవడం, తమకోసం పనిచేయాలని బహిరంగంగా చెప్పడం నిబంధనలకు విరుద్ధమని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

**నాకు రుణపడి ఉండాల్సిందే**

వైసీపీ ప్రభుత్వం వాలంటీర్లను తమ పార్టీ కార్యకర్తలుగా భావిస్తోంది. 'మీకు జీతంతో పాటు పురస్కారాల పేరుతో నగదు పారితోషకం అందించినందుకు మీరు నాకు రుణపడి ఉండాలి' అని తేల్చేశారు. వాలంటీర్లని తన పార్టీ కార్యకర్తల మాదిరిగా భావిస్తూ హితబోధ చేశారు. రాబోయే రెండు నెలలు వాలంటీర్లు చేసే యుద్ధం పైనే తన ప్రభుత్వ సౌధం నిలబడుతుందన్నారు. ప్రతీ వలంటీర్ తన క్లస్టర్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందినవారిని ఎన్నికల్లో తన పార్టీకి ప్రచారం చేసేలా చూడాలని సూచించారు. వాలంటీర్లు వైసీపీకి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని కోరారు.

రాష్ట్రంలో 2.60 లక్షల మంది వాలంటీర్లు ఉండగా, వారికి ప్రతి నెలా రూ.5 వేల వంతున గౌరవ వేతనం, పేపర్ బిల్లు చెల్లిస్తున్నారు. గౌరవ వేతనం రూపంలోనే ఏటా రూ.1530 కోట్లు ఇస్తున్నారు. ఇది కాక ప్రతి ఏటా సేవా మిత్ర, రత్న, వజ్ర పేరుతో ప్రత్యేక పారితోషికం చెల్లిస్తున్నారు. ఈ ఏడాది సేవా మిత్రకు రూ.10 వేల నుంచి రూ. 15 వేలు, సేవా రత్నకు రూ.20 వేల నుంచి రూ. 30 వేలు, సేవ వజ్ర పురస్కారానికి రూ.30 వేల నుంచి రూ. 45 వేలకు పెంచారు. ఇందుకోసం రూ. 392 కోట్లు తాజాగా విడుదల చేశారు.

**వాలంటీర్లపై ఒత్తిడి?**

వాలంటీర్ల వందనం సభకు తప్పనిసరిగా




# ంతెక్కడ?

హాజరు కావాల్సిందేనని వైసీపీ అధికారులతో వాలంటీర్లను బెదిరించినట్లు ఆరోపణలు వచ్చాయి. జ్వరంతో బాధపడుతున్నా, సొంతింట్లో శుభకార్యం ఉందని చెప్పినా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ సభకు రావాల్సిందేనంటూ హుకుం జారీ చేశారంటున్నారు. వారిని తీసుకువచ్చే బాధ్యతను సచివాలయ కార్యదర్శికి అధికారులు అప్పగించారు. ఎవరు కార్యక్రమానికి వస్తున్నారు.. ఎవరు వెనకడుగు వేస్తున్నారు.. అన్న దానిపై సచివాలయ కార్యదర్శులు వివరాలు సేకరించారు. అయినా చాలామంది పెద్దగా ఆసక్తి ప్రదర్శించలేదు.

ఈ పరిస్థితుల్లో వారిని సీఎం సభకు తరలించే బాధ్యతను ఆయా పంచాయతీల సర్పంచ్లు, అధికార పార్టీ నేతలు నెత్తికి ఎత్తుకున్నారు. కొన్ని నియోజక వర్గాల్లో వాలంటీర్లను తరలించే కార్యక్రమాన్ని నేరుగా ఎమ్మెల్యేలు పర్యవేక్షించారు. కొందరితో ఎమ్మెల్యేలే ఫోన్లో చెప్పినట్లు తెలుస్తోంది. మొదట నయాన, భయాన చెప్పి చూసినా వాలంటీర్లు వెళ్లేందుకు ససేమిరా అనడంతో నేతలు దూషణలు, బెదిరింపులకు దిగారు. 'సభకి రాకపోతే ఉద్యోగం పోతుంది. అంతటితో ఆగం ఇంకా చాలా జరుగుతాయి' అంటూ పలు ప్రాంతాల్లో బెదిరించారు. ప్రత్తిపాడు, బాపట్ల, తెనాలి, వేమూరు, పొన్నూరు, గుంటూరు–2, సత్తెనపల్లి, పెదకూరపాడు, నరసరావుపేట, గురజాల తదితర నియోజకవర్గాల్లో ఎక్కువ మంది వాలంటీర్లు సభలో పాల్గొనేందుకు వెనకడుగు వేసినట్లు తెలుస్తోంది. ఉదయం 7 గంటలకే ఆయా ప్రాంతాలకు బస్సులు వెళ్లాయి. అయినా ఉదయం 11 గంటలు దాటినా చాలామంది వాలంటీర్లు బస్సులు ఎక్కక పోవడంతో స్థానిక వైసీపీ నేతలు తిట్లు అందుకున్నారని వాలంటీర్లు ఆరోపిస్తున్నారు. ఇక స్వయం సహాయక సంఘాల బృందాలది మరో దుస్థితి.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని సమావేశాలకు బాధితులు వీరే. ప్రభుత్వం నిర్వహించే ఏ కార్యక్రమమైనా వీరు విజయవంతం చేయాల్సిందే. సభకు రాకుంటే గ్రూపులకు ఏటా ఇచ్చే అప్పురద్దు మొత్తాన్ని నిలిపివేస్తామని బెదిరిస్తున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న వైసీపీ సిద్ధం సభల్లోనూ ఇదీ రీతిలో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలను బలవంతంగా తీసుకెళ్తున్నట్లు చెబుతున్నారు.

**బస్సుల తరలింపు**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సభలకు ఆర్టీసీ బస్సులను, ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను వాడుకోవడం చూస్తున్నదే అయినా మరింత విస్తృతమైంది. ప్రతిపక్షా లకు, ప్రజలకు తమ బలం నిరూపించుకునే లక్ష్యంతో ఆయా డిపోల్లో 75 శాతం బస్సులను సభలకు తరలిస్తున్నారు. వీటికి బిల్లులు ఎప్పుడిస్తారో దేవుడికే ఎరుక. బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వీటితో పాటు ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను కూడా తరలించారు.


ఒక్కో బస్సుకు ఖర్చుల కింద రూ.10 వేలు, నియోజకవర్గానికి 2 వేల మంది సేకరించాలని నాయకులకు లక్ష్యం నిర్దేశించి అధికారులు సహకరించాలని అధినాయకత్వం ఆదేశించింది. అధినేత చెప్పినట్లు చేస్తే తాము కోరిన ప్రాంతానికి బదిలీ చేస్తారని కొందరు, ఏం చేసినా పట్టించుకోరని మరికొందరు ప్రభుత్వ అధికారులు భావించి వైసీపీ సేవలో తరిస్తున్నారని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.


**అయిదేళ్ల నుంచి ఇదే పరిస్థితి**

వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి జరిగిన అన్ని ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో అధికార యంత్రాంగం కార్యకర్తల్లా పనిచేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు, ఉప ఎన్నికలు జరిగిన తీరు చూస్తే ఈ విషయం స్పష్టమైపోతుంది.

ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాల అభ్యర్థులకు పోలీసు, రెవిన్యూ యంత్రాంగం ఏమాత్రం రక్షణ కల్పించలేదు సరికదా ఎదురుదాడులు చేయడం, కేసులు పెట్టడం రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిదే. వైసీపీ నాయకులు ప్రతిపక్షాల అభ్యర్థులను బెదిరించినా, భౌతికదాడులు చేసినా, నామినేషన్ పత్రాలు చింపేసినా పట్టించుకోలేదు. వారు కూడా పార్టీ నాయకులతో కలిసి పనిచేశారని విమర్శలొచ్చాయి. ప్రజల కుల, మత ఆర్థిక సమాచారం మొత్తం వాలంటీర్ల వద్ద ఉండగా, ఈ డేటా మొత్తాన్ని ప్రభుత్వం సేకరించిందని ప్రతిపక్షం ఆరోపించింది. ఈ సమాచారం ఆధారంగా ఓటర్లపై ఒత్తిడి తీసుకువచ్చారని అభియోగాలు వచ్చాయి. ఇక ఎన్నికల్లో దొంగ ఐడీలు సృష్టించి ఓట్లు వేయించుకున్న విషయం సంచలనమైంది.

తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికల్లో 35 వేల ఓటరు ఐడీలను డౌన్‌లోడ్ చేసి ఫోటోలు మార్చి వైసీపీ ప్రభుత్వానికి సహకరించిన అధికారులను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసింది. దీనికి సహకరించిన పోలీసులపై కూడా చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇదే రీతిన ఓటర్ల నమోదు, తొలగింపుకు అధికార యంత్రాంగం వైసీపీ ప్రభుత్వానికి సహకరించినట్లు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు అందాయి. ★






13

# రామాయణం నాటి మంత్రి వ్యవస్థ

ఈ నిర్ణయం వశిష్ఠుడు ఒక్కడే తీసుకోలేదు. ఇది వశిష్ఠుని ఆయన నేతృత్వంలో పనిచేసే మంత్రి సంస్థ సంయుక్కత నిర్ణయం. కనుకనే వాల్మీకి మహర్షి "తేషాం తత్పవేతానామ్ వాక్యం ధర్మార్థ సంహితమ్" అనే శబ్దాలను ప్రయోగించాడు. దీనివల్ల పురోహితుని నియామకత్వము అధికారము స్పష్టమవుతోంది.

**పురోహితునికన్న శ్రేష్ఠమైనది ధర్మం**

ఈ విధంగా పురోహితుడు ధర్మాధర్మ నిర్ణయంలో రాజుకు నియామక అధికారిగా ఉన్నాడు. మంత్రిసత్తా రాజ్యసత్తాను నియంత్రణ చేసే వ్యవస్థ రాజ్య పద్ధతిలోనే ఏర్పడింది. అయితే మంత్రిసమితి కాని, పురోహితుడుకాని చేసిన నిర్ణయం ధర్మవిరుద్ధం – అయినప్పుడు ఏమి చేయాలి? అనే ప్రశ్న ఏర్పడుతుంది. దీనికి కూడ హిందూ రాజ్య వ్యవస్థలో ఏర్పాటు జరిగింది. పురోహితుని నిర్ణయం ధర్మానికి, శాశ్వత నీతి తత్వానికి అనుగుణంగా ఉన్నప్పుడే రాజసత్తా దానిని అంగీకరించేది. దీనికికూడ ఉదాహరణ వాల్మీకి రామాయణంలో లభిస్తుంది.

రామచంద్రుని తిరిగి అయోధ్యకు తేవడానికై భరతుడు చిత్రకూటానికి వెళతాడు అప్పుడు వశిష్ఠుడు భరతుని కోరికకు అనుగుణంగా మాట్లాడుతూ ధర్మం పేరిట హితవుతో కూడిన తన వ్యక్తిత్వాన్ని రామచంద్రుని ముందు ఇలా ఉంచాడు.

**పురుషస్యే హ జాతస్య**
**భవానీ గురవః సదా।**
**ఆచార్యశ్చైన కాకుత్థ**
**పితా మకా:చ రాఘవ။**

**పితా హ్రేనం "జనయతి**
**పురుషంచ పురుషర్షభ**
**ప్రజ్ఞాం దదాతి చాచార్యః**
**తస్మాత్ స గురురుచ్యతే**

**సతేహం పితురాచార్యః।**
**తపచైన పరంతప మమత్వం**
**మమత్వం వచనం కుర్వన్**
**నాస్తి వర్తే ః సతాం గతిమ్**

పురుషునికి తండ్రి, తల్లి, ఉపాధ్యాయుడు ముగ్గురు గురువులు. తండ్రి అతనికి జన్మ ఇస్తాడు. ఉపాధ్యాయుడు ఆతనికి జ్ఞానం ఇస్తాడు. నేను నీ గురువును. నీ తండ్రిగారి గురువును కూడ నేనే. తమ గురువు ఆజ్ఞను పాలించడం సజ్జనుల ఆచారం. కనుక నీవు నా ఆజ్ఞను పాలించవలసి ఉంది. శ్రీ

కాని వశిష్ఠుని ఈ మాటలు ప్రతిజ్ఞపైన గతంలోని కర్తవ్యం పైన ఆధారితములు కావు. ఆయోధ్య రాజ సింహాసనం మూల ప్రతిష్ఠకు ఆధారశీల సత్యధర్మముల పాలన. శ్రీరామచంద్రుని వనగమన నిర్ణయం సత్యధర్మానికి అనుగుణమైనది. కనుక రామచంద్రుడు గురువు చెప్పిన ఈ మాటలను అంగీకరించలేదు. "తండ్రి ఆజ్ఞను నేను భంగం చేయను" అనే ఒక చిన్న వాక్యంతో రామచంద్రుడు తన నిర్ణయాన్ని వ్యక్తం చేశాడు. వశిష్ఠుడు కూడ అర్థం చేసుకోవలసింది అర్థం చేసుకుని శాంతంగా ఉండిపోయాడు.

జీవన శాశ్వతత్వం, వికసనాత్మకము అయిన సిద్ధాంతమే, అనగా ధర్మమే రామాయణ కాలీన సమాజానికి, రాజ్యతంత్రానికీ వాస్తవికమైన నియంత అనేది దీని తాత్పర్యం. ఈ నియంత్రణను ప్రత్యక్షంగా ఆచరణలోకి తేవడానికై జీవన వికాశం ఈ స్వరూపం ఎవరి జీవనంలో ప్రత్యక్షంగా ఆవిష్కృతం ఆపుతుందో అట్టివారితో మంత్రి సంస్థను రాజ్యపద్ధతిలోనే ఏర్పాటు చేశారు. వాల్మీకి రామాయణంలో వర్ణితమైన రాజ్య వ్యవస్థ స్వరూపమిది.

– శ్రీ బాలశాస్త్రి హరదాస్

**జాగృతి 31.08.1964 సంచిక నుంచి**

ఆధ్యాత్మికం

నవ చిరంజీవులు

# 'సుందర' నాయకుడి అంకితభావం



శ్రీమత్ మహాభారతంలోని భగవద్గీతలా శ్రీమద్రామాయణంలో 'సుందరకాండ' సుప్రసిద్ధం. ఆ కావ్యానికి తలమానికం. ఈ కాండకు హనుమ సౌందర్యాన్ని ఆపాదించాడు. సూర్యుని వద్ద వ్యాకరణం నేర్చి నవవ్యాకరణ కర్తగా, సంగీతంలో నారదతుంబురులతో సరిసాటి అనిపించుకున్న విద్వన్మణిగా, ఇతరుల మనసులోని అంశాలను గ్రహించడంలో దిట్ట తదితర విశేషాలు సుందరకాండ ద్వారా తెలుస్తాయి. ఆంజనేయుని విజయపరాక్రమాలు ఆహ్లాదకరంగా వర్ణితం కావడంతో ఈ 'కాండ' సౌందర్యానికి మారుపేరుగా నిలిచింది' అని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. ఆరు కాండలతో విరాజిల్లే శ్రీమద్రామాయణ మహాకావ్యంలో ఐదవ కాండ (సుందరకాండ) ఆంజనేయుడి వీరవిహారానికి, సాహస కృత్యాలకు,భక్తి వైభవాలకు నెలవు. సీతామాత జాడ తెలుసుకోవడం నుంచి శ్రీరామచంద్రమూర్తికి ఆమె ఆచూకీ తెలిపేంతవరకు ఎదురైన ఇబ్బందులు/అవాంతరాలను అధిగమించి స్వామి కార్యం నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం వ్యక్తమవుతుంది. ఒక దశలో జానకి జాడ తెలుసుకో లేక, అలా అని తిరిగి వెళ్లలేక ఆత్మ హత్య ఆలోచన చేస్తాడు. 'అలా చేస్తే రామలక్ష్మణుల పరిస్థితి ఏమిటి? ఆత్మహత్య మహాపాపమే కాక సుగ్రీవాజ్ఞను అతిక్ర మించినట్లు అవుతుంది కదా?' అని పునరా లోచన చేసి 'అమ్మ' ఆచూకీ కనుగొనే రామదర్శనం చేసుకోవాలని స్థిర నిర్ణయానికి వచ్చిన ధీశాలి.

హనుమపరంగా వెలసిన వాఙ్మయంలో

# గుప్త సామ్రాజ్యంలో వేదభాష్య రచన

13




శ్రీ సాయణులు భాష్య మొనరించిన గ్రంథములివి:- (i) ఋగ్వేద సంహిత: ఋగ్వేద (బ్రాహ్మణ) సంబంధులగు. (1) ఐతరేయ బ్రాహ్మణము. 2) ఐతరేయ అరణ్యకము.

(ii) **కృష్ణయజుర్వేద సంహిత:** (కృష్ణయజుర్వేదము. తైత్తరీయమని నామాంతరము) కృష్ణయజుర్వేద సంబంధులగు (1) తైత్తరీయ బ్రాహ్మణము, తైత్తరీయ ఆరణ్యకము. (iii) శుక్లయజుర్వేద సంహిత (శుక్ల యజుర్వేదము) కాణ్వసంహితయని నామాంతరము) (1) శతపథ బ్రాహ్మము.

(iv) సామవేద సంహిత సామవేద సంబంధులగు. (1) తాండ్య (పంచ వింశమహా) బ్రాహ్మణము. (2) షడ్వింశ బ్రాహ్మణము 3) సామవిధాన బ్రాహ్మణము. (4) ఆర్షేయ బ్రాహ్మణము, (5) దేవతాధ్యాయ బ్రాహ్మణము. (6) ఉపనిషత్ బ్రాహ్మణము (7) సంహితోపనిషత్ బ్రాహ్మణము, (8) వంశ బ్రాహ్మణము.

(v) ఆథర్వణవేద సంహిత. ఈ విధముగ నాల్గు వేదములకు సంబంధించిన 5 సంహితలకును 18 బ్రాహ్మణములకును ప్రామాణిక భాష్యమును రచించెను. ఋగ్వేదమునకు గల కౌషీతకి బ్రాహ్మణ అరణ్యకములను విడిచి ఐతరేయ బ్రాహ్మణ అరణ్యకములను వ్యాఖ్యానించెను, యజుర్వేదమునకు (శుక్ల) గల పెద్ద పెద్ద నూరు అధ్యాయములుగల శతపథ బ్రాహ్మణమును సమగ్రముగ సుందరముగ వివరించెను. శుక్లయజుఃశాఖకు సంబంధించిన బ్రాహ్మణం ఒక్కటే ప్రస్తుతం లభించుచున్నది.

కృష్ణయజుర్వేదమునకు అనేక బ్రాహ్మణములున్నవి. అన్నిటిని వదలి తన శాఖకు చెందిన బ్రాహ్మణారణ్యములకే భాష్యము రాశారు. సామవేదమునకు లభించు 8 బ్రాహ్మణములకును భాష్య మొనర్చెను. ఈ విధముగ వైదిక సాహిత్యమున సువిశాల భాగమునకు సువిస్తృత పరమ ప్రామాణిక భాష్యమును శ్రీ సాయణాచార్యులు రచించి ఆచంద్ర తారార్కయశస్కులైరి.

**భరతస్వామి**

వీరు సామసంహితకు భాష్యం రాసినట్టు క్రింది శ్లోకమువలన తెలియుచున్నది.

**"సత్వా నారాయణ తాతంత్రప్రసాదాదవా ప్తదీ సామ్నాం శ్రీభరతస్వామీ కాశ్యపో వ్యాకరో ధృడం।**

**హోసలాధీస్వరే పృధ్వీం రామనారే ప్రశాసతి వ్యాఖ్యా కృతేయం క్షేమేణ శ్రీరంగే వనతా మయా॥**

దక్షిణ భారతీయుడైన ఇతడు సామబ్రాహ్మణములకును భాష్యము రాశారు.

**మాధవులు**

ఆ సామవేదమునకు ప్రథమ భాష్యకారుడు ఈ మాధవుడేయని తోచును. సామవేద భాగములైన ఛంద అర్చిక ఉత్తర అర్చికములను "వివరణ"మను భాష్యమును వ్రాసెను.

**గుణవిష్ణువు**

వీరి సామవేదభాష్యము మిధిల ప్రాంతమునను, వంగదేశమునము మిక్కిలి ప్రచారము పొందినది. ఛాందోగ్య మంత్రభాష్యము ప్రసిద్ధము.

శుక్ల యజుర్వేద సంహితకు ఆనందబోధ ఆనందపుర నివాసియగు "ఉపటుడు."

అనన్తాచార్య. మహీధర, వాలాయుధుల భాష్యములను, ఋగ్వేదీయ ఐతరేయ బ్రాహ్మణమునకు శ్రీ షడ్గురు శిష్య. భవ స్వామి, భట్టు భాస్కరుల భాష్యములు వేద పాఠకుల కాదరణీయములు.

సామవేదీయ బ్రాహ్మణములలో శ్రీ జయ స్వామి తాండ్య బ్రాహ్మణమునకును. భాస్కర మిశ్రులు ఆర్షేయ బ్రాహ్మణమునకును. భరత స్వామి సామవిధాన బ్రాహ్మణమునకు తమ తమ భాష్యములను వేదపాఠక లోకోపాకారార్థము వెలయించిరి.

శ్రీ మాక్స్‌ముల్లర్, పీటర్సన్ మున్నగు విదేశీయ మహాశయులు అనేక వైదిక గ్రంథములకు అనువాదములు, వ్యాఖ్యలు రచించి ప్రశంసనీయమైన కృషి చేశారు. వారిలో చాలామంది వేద భాష్యకారులుగా ప్రసిద్ధికెక్కిన వారున్నారు. **–యలమంద్రి సుబ్రహ్మణ్యశాస్త్రి**

**'జాగృతి' 03.01.1966 సంచిక నుంచి**

---

తులసీదాసు విరచిత 'హనుమాన్ చాలీసా' మకుటాయమానమైనది. దేశవ్యాప్తంగా హిందువులకు పారాయణ గ్రంథమైంది. జానకీదేవి వరం కారణంగా ఆయన అష్టసిద్ధులను, నవ నిధులను ప్రసాదించగలడని తులసీదాస్ ఆవిష్కరించారు. స్వామి కార్యమే తప్ప ఇతరత్రా ఆలోచనలు లేక బాహ్యాకర్షణలకు చలించని మనోనిగ్రహ సంపన్నుడు. అవరోధాలను సమయ స్ఫూర్తితో అధిగమించిన ధీశాలి. సీతాన్వేషణకు కడలి దాటుతున్నప్పుడు సాగరగర్భం నుంచి మైనాకుడు (స్వర్ణమయ పర్వతం) పైకి వచ్చి ఇవ్వజూపిన ఆతిథ్యాన్ని మృదువుగా తిరస్కరించి 'నేను విశ్ర మించేందుకు ఇది సమయం కాదు. శ్రీరామ కార్యమే ప్రథమ కర్తవ్యం అంటూ ముందుకు సాగిన అంకితభావం గల సేవకుడు. సీతాన్వేషణ, యుద్ధంలో సంజీవనితో లక్ష్మణుడికి ప్రాణదాతగా, మైరావణాది అసుర సంహారంలాంటి ఘనకార్యం సాధించినా, 'రాముడు వదిలిన బాణాన్ని' అనే పొగడ్తలకు లొంగని వినయ శీలి. కార్యసాధనకు స్వీయసుఖాలను కాదనుకున్న త్యాగశీలి. ఆదిత్యుడి ద్వారా విద్యాభ్యాసం నుంచి చివరి వరకు ఆత్మవిశ్వాసం విజయానికి తొలిమెట్టు అనే సూత్రాన్ని హనుమ అక్షరాలా పాటించాడు. జ్ఞానులలో అగ్రగణ్యుడు, సకల గుణనిధానుడు. అయినా పెద్దల ముందు అతి వినయశీలి. అదీ ఆయన ఔన్నత్యం. అందుకే పదకవితా పితామహుడు అన్నమాచార్యులు 'ఒక్కడే ఏకాంగ వీరుడుర్వికి దైవమౌనా/యెక్కడా హనుమంతుని కెదురా లోకము' అనీ, 'అన్నిటా నేరుపరి హనుమంతుడు/పిన్ననాడె రవినంటె పెద్ద హనుమంతుడు..' అని శ్లాఘించారు.

**– రామచంద్ర రామానుజ**

---

## వివేకానంద సూక్తిశతి

**Let the people say whatever they like, stick to your own convictions, and rest assured, the world will be at your feet. they say, "Have faith in this fellow and that fellow", but i say "Have faith in yourself first," that's the way.**



**ఆశయాల మీరు ఆచరించిననాడు**
**జయము పల్కుమీకు జగతియంత**
**మిమ్ము మీరు నమ్మ మీకు**
**జయముగల్లు**
**వినుడి స్వామి సద్వివేకవాణి!!**



బండిరాజుల శంకర్

**జమ్మూ, కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించి, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ లద్దాక్‌లో కదలిక వచ్చింది. తమ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా పరిమితం చేయకుండా, రాష్ట్ర హోదా ఇవ్వడంతో పాటు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలంటూ వేలాదిమంది రోడ్డెక్కారు.. అంతేకాదు లద్దాక్‌కు మరో లోక్‌సభ సీటును కోరుతున్నారు. పైకి చూసేందుకు వారి డిమాండ్లు సమంజసం గానే కనిపించినా, కొన్ని దేశ ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించేలా ఉన్నాయి. ఈ ఆందోళనల వెనుక కొన్ని స్వార్థ, బాహ్య శక్తుల హస్తం ఉందని స్పష్టమైపోయింది.**



# లద్దాక్ ఎందుకు అట్టు

ఫిబ్రవరి 3వతేదీన లేహ్‌లో భారీ నిరసన ర్యాలీ జరిగింది. ఇది లద్దాక్ చరిత్రలోనే అపూర్వ ఘట్టమని చెబుతున్నారు. వీరంతా లేహ్‌లోని పోలో గ్రౌండ్‌లో సమావేశమయ్యారు. గుంపులోని కొంతమంది ప్రదర్శనకారులు భారతీయ త్రివర్ణ పతాకాన్ని ఊపారు. ఎముకలు కొరికే చలిని కూడా లెక్క చేయకుండా దాదాపు 30,000మంది గుమి గూడారు.. "బహాల్ కరో, బహాల్ కరో (పునరుద్ధరించండి, పునరుద్ధరించండి)" అంటూ వేదికపై ఉన్న వ్యక్తి నినదించగా "డెమోక్రసీకో బహాల్ కరో" అంటూ జనం ప్రతిస్పందించారు. ఆ రోజున లద్దాక్‌లోని మూడింట ఒక వంతు జనాభా అక్కడికి వచ్చిందని చెబుతున్నారు.

"లేహ్ చలో–లేహ్ చలో"అనే నినాదంతో లేహ్ అపెక్స్ బాడీ (ఎల్ఏబీ), కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ (కేడీఏ) సంస్థల పిలుపు మేరకు వీరంతా ఇక్కడికి తరలివచ్చారు. లేహ్‌లో చలితో గడ్డకట్టుకు పోయే వాతావరణం ఉన్నా రాజకీయ పరంగా అక్కడి వాతావరణం వేడి వేడిగా ఉంది.

నిరసనకారులు లేహ్‌లోని సెంగె నామ్‌గ్యాల్ స్క్వేర్ నుండి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం వరకు నిర్వహించిన ప్రదర్శణలో ఆద్యంతం రాజ్యాధికారం, ఆరో షెడ్యూల్ లో చేర్చడంసహా తమ డిమాండ్లు రాసిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూనే ఉన్నారు. కార్గిల్ జిల్లాలో ఇటువంటి ప్రదర్శనే జరిగింది. అక్కడ కూడా వేలాదిమంది పాల్గొన్నారు. ఆరో షెడ్యూల్‌కు అనుకూలంగా, లడఖ్ ప్రజలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని నిరసనకారులు నినాదాలు చేశారు.

**ఆర్టికల్ 370 రద్దుకు ముందు..**

జమ్మూ కశ్మీర్ రాష్ట్రం భారత్‌లో విలీనమైన తర్వాత పాకిస్తాన్ దాదాపు సగం భూభాగాన్ని ఆక్రమించుకుంది. నేటికీ ఆ సమస్య రావణకాష్టంలా రగులుతోంది. పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదం కారణంగా రాజధాని శ్రీనగర్ చుట్టూ ఉన్న కశ్మీర్ లోయలో నిరంతరం అశాంతియుత వాతావరణం కొనసాగుతోంది. నేటివరకూ రాష్ట్రాన్ని పాలించిన నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీలు శ్రీనగర్ లోయకే పరిమితమవడమే కాక జమ్మూతో పాటు లద్దాక్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. ఈ ప్రాంతాలకు ఆర్టికల్ 370పెద్ద గుదిబండైంది. నిధుల్లో ఎక్కవభాగం లోయకే కేటాయించడంతో ఇతర ప్రాంతాలు వివక్షకు గురయ్యాయి.

దశాబ్దాలుగా రగులుతున్న కశ్మీర్ సమస్యను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 5, 2019న ఆర్టికల్ 370ని రద్దుచేసింది. దీంతో ప్రత్యేక హోదా పేరుతో అక్కడ జరుగుతున్న రాజకీయ అరాచకానికి తెరపడింది. అలాగే, జమ్మూకశ్మీర్, లద్దాక్‌లు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారాయి. జమ్మూ కశ్మీర్ రాష్ట్రం నుంచి లద్దాక్‌ను విడదీసి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చిన రోజున ఆనందోత్సహాలతో సంబరాలు జరుపుకున్నారు.

**దేశ భద్రతలో అత్యంత కీలకం**

భౌగోళికంగా చూస్తే జమ్మూ కశ్మీర్‌కన్నా లద్దాక్ ప్రాంతం అతిపెద్దది. ఈ ప్రాంతాన్ని పాకిస్తాన్, చైనాలు వరుసగా 78,114 చ.కి.మీ, 37,555 చ.కి.మీ.లను ఆక్రమించుకున్నాయి. మిగిలిన 59,146 చ.కి.మీ.లు లద్దాక్ భూభాగంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలున్నాయి. లద్దాక్ మొత్తం జనాభా 2,74,289 కాగా, కార్గిల్ జనాభా 1,40,802. లేహ్ జనాభా 1,33,487. జనాభాలో ఎక్కువమంది ముస్లింలు, బౌద్ధులు, ఆ తర్వాత హిందువులు. లద్దాక్ కేంద్ర పాలిత ప్రాంత జనాభా మొత్తం హైదరాబాద్‌లోని ఒక సర్కిల్ జనాభాకన్నా చాలా తక్కువన్నది గమనార్హం. లేహ్, కార్గిల్ ప్రాంతాలకు రెండు హిల్ కౌన్సిల్స్ ఇప్పటికే ఉనికిలో ఉన్నాయి.

దేశ రక్షణపరంగా చూస్తే లద్దాక్ ప్రాంతం అత్యంత సున్నితమైన ప్రాంతం. గిల్గత్ బాల్టిస్తాన్ ప్రాంతం పాకిస్తాన్ కబ్జాలో ఉండగా.. అక్సాయ్ చిన్, షక్స్‌గమ్ వ్యాలీ చైనా దురాక్రమణకు గురయ్యాయి. 1999లో యుద్ధం జరిగిన కార్గిల్ ఈ ప్రాంతంలోనే ఉంది. నిరంతరం పాకిస్తాన్, చైనాలు ఇక్కడ కవ్వింపు చర్యలతో పాటు ఆక్రమణలకు ప్రయత్నిస్తుంటాయి. వేలాదిమంది జవాన్లు నిరంతరం కావలా కాస్తుంటారు. ఈ కారణంగానే కేంద్ర ప్రభుత్వం లద్దాక్ ప్రాంతాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా కొనసాగించడంతో పాటు ఇక్కడ వెనుకబడిన ప్రాంతాల్లో రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనపై ఎక్కువగా దృష్టి పెట్టింది.

**లద్దాక్ అసంతృప్తి వెనుక..**

లద్దాక్‌లో నిరసనల వెనుక కారణాన్ని అర్థం చేసుకోవాలంటే కాస్త పూర్వాపరాల్లోకి వెళ్లాలి. 2019లో లద్దాక్‌ను జమ్మూ కశ్మీర్ నుంచి విడదీసిన తర్వాత శ్రీనగర్ కబంధ హస్తాల నుంచి తమకు విముక్తి కలిగిందంటూ అక్కడి ప్రజలు సంబరాలు




# ...డుకుతోంది?

చేసుకున్నారు. వీధుల్లో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలుచేశారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన తమ ప్రాంతంపై నేరుగా కేంద్రం దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందని ఆకాంక్షించారు. కానీ ఇప్పుడు అదే జనం తమకు రాష్ట్ర హోదా కావాలంటూ వీధుల్లోకి వచ్చారు.


లద్దాక్ కేంద్రపాలిత ప్రాంతంగా మారినప్పటి నుంచి దానికి ప్రత్యేక శాసనసభ లేకుండాపోయింది. విభజనకు ముందు లద్దాక్ ప్రాంతం నుంచి జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి నలుగురు సభ్యులు ప్రాతినిధ్యం వహించేవారు. కౌన్సిల్‌లో ఇద్దరు సభ్యులు ఉండేవారు. జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదం క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్కడి శాసనసభను పునరుద్దరించి అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం సంకేతాలు ఇచ్చింది. ఇందుకోసం అక్కడి నియోజకవర్గాలను పునర్వ్యవస్థీకరించింది. అయితే లద్దాక్ మాత్రం కేంద్ర పాలిత ప్రాంతంగా కొనసాగడం ఈ ప్రాంత ప్రజల్లో కాస్త ఆందోళన కలిగిస్తోంది.

**ఏం కోరుకుంటున్నారు?**

ఆందోళనకారులు ప్రధానంగా నాలుగు డిమాండ్లు చేస్తున్నారు. ఇందులో మొదటిది శాసన సభతో కూడిన రాష్ట్ర హోదా, రెండోది రాజ్యాంగంలో ఆరో షెడ్యూల్‌లో చేర్చడం, మూడోది స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించడం.. నాలుగవది లద్దాక్‌కు రెండు సీట్లు కేటాయించడం. ప్రస్తుతం లద్దాక్‌కు ఒకే సీటు ఉంది. దీని స్థానంలో లేహ్, కార్గిల్‌లకు చెరొక సీటు ఇవ్వాలన్నది వారి డిమాండ్. లద్దాక్ ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నందున తమ ప్రత్యక్ష నియంత్రణలో లేదని, సొంతంగా నిర్ణయాలు తీసుకోలేకపోతున్నామన్నది వారి వాదన. ఫలితంగా భూమి, ఉద్యోగాల రక్షణ కోల్పోయామని.. జనాభా సమతౌల్యం దెబ్బ తింటోందని చెబుతున్నారు.

ఆర్టికల్ 370 రద్దు చేయడంతో, బయటి వ్యక్తులు భూమిని కొనుగోలు చేస్తారని, గతంలో లద్దాక్‌కు కేటాయించిన ఉద్యోగాల కోసం పోటీ పడతారని స్థానికులు భయపడుతున్నారు. లద్దాక్‌లో ప్రధానంగా తమ అస్తిత్వంతో పాటుగా భౌగోళిక, సాంస్కృతిక పర్యావరణ సమతౌల్యం కాపాడు కోవడంతో పాటుగా తమ వనరులపై హక్కును కాపాడుకునేందుకు ఆరో షెడ్యూల్ రక్షణ అవసరమని చెబుతున్నారు. తమ ప్రమేయం లేకుండా పారిశ్రామిక ప్రాజెక్టులకు కేంద్ర అనుమతి ఇవ్వరాదన్నది వారి ప్రధాన వాదన. ఈ ప్రాంతంలో గెజిటెడ్ ఉద్యోగ అవకాశాలు లేవని పేర్కొంటూ, ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కూడా డిమాండ్ చేశారు. భారతదేశంలోని అతి చిన్న రాష్ట్రం, 3,702 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గోవాకు రాష్ట్ర హోదా ఇచ్చినప్పుడు 59,146 చ.కి.మీ. ఉన్న లద్దాక్‌కు ఎందుకు ఇవ్వరని వారు ప్రశ్నిస్తున్నారు. ఆరో షెడ్యూల్ రక్షణలో ఉన్న అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాష్ట్రాలను ఉదహరిస్తున్నారు.

అంతకు ముందు లేహ్, కార్గిల్ హిల్ కౌన్సిల్ ఈ తీర్మానాలను ఆమోదించి, డిమాండ్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం ముందు పెట్టాయి. లేహ్ కౌన్సిల్ తీర్మానాల్లో భూరక్షణ, ఉపాధిహామీ, సంస్కృతి, వాణిజ్యం, పర్యావరణ రక్షణ, కొండ ప్రాంత మండళ్లకు రాజ్యాంగంలోని నిబంధనలను పొడిగించడంలాంటివి ఉన్నాయి. కాగా, కార్గిల్ హిల్ కౌన్సిల్ తీర్మానం మరింత విస్తృతంగా ఉంది. లద్దాక్‌కు రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ హోదా, ఒకటికి బదులుగా రెండు పార్లమెంట్ సీట్లు, ఉద్యోగ భద్రత అనే నాలుగు డిమాండ్లను అది ముందుకు తెచ్చింది.



సోనం వాంగ్‌చుక్

**కేంద్రంతో చర్చలు**

2019 పార్లమెంట్ ఎన్నికల్లో లద్దాక్ నుంచి విజయం సాధించిన బీజేపీ ఆ తర్వాత 2020 జరిగిన అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎన్నికల్లో తమ పార్టీ రాష్ట్ర హోదాను పునరుద్ధరి స్తుందని వాగ్దానం చేసింది. ఈ నేపథ్యంలోనే లేహ్ అపెక్స్ బాడీ, కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ ప్రతినిధులు కొద్దిరోజుల క్రితం కేంద్ర ప్రభుత్వానికి ఒక వివరణాత్మక లేఖ సమర్పించారు, దీనిలో లద్దాక్‌కు పూర్తి రాష్ట్రహోదా కల్పించడానికి జమ్మూ, కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2019ని సవరించే బిల్లు తయారుచేయాలని సూచించారు.

గత సంవత్సరం డిసెంబర్ 4న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ లేహ్, కార్గిల్‌కు చెందిన ఎల్ఏబీ, కేడీఏ నాయకులతో సమావేశమై చర్చలు నిర్వహించింది. అయితే ఇందులో ఎటువంటి పురోగతి కనిపించలేదు. రెండుపక్షాలతో రెండో విడత చర్చలు ఫిబ్రవరి 19న ఢిల్లీలో జరగనున్నాయి. లద్దాక్ నేతల నుంచి వస్తున్న కొన్ని కొత్త డిమాండ్లు ఆచరణయోగ్యం కాకపోవడంతో కేంద్రప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది.

**లద్దాక్ నాయకులు ఏమంటున్నారు?**

మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ ఈ ఉద్యమానికి ప్రధాన మద్దతుదారుగా నిలిచారు. తమ డిమాండ్లను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు ఆరో షెడ్యూల్ గురించి మాట్లాడే వారు వేధింపులకు గురవుతున్నారని, మైనింగ్ పరిశ్రమలతో లద్దాక్‌ను సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. తాము రాజ్యాంగ హక్కులను మాత్రమే డిమాండ్ చేస్తున్నామని, అవి సాధించేదాకా విశ్రమించబోమని స్పష్టంచేశారు.

గతంలో జమ్మూ కశ్మీర్ రాష్ట్రమంత్రి, బీజేపీ లద్దాక్ అధ్యక్షునిగా పని చేసిన చెరింగ్ దోర్జయ్ కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించాలని కోరారు. గిరిజన హోదా లద్దాక్ ప్రజల హక్కని, కేంద్రం తమ మనోభావాలను గౌరవించాలి అన్నారు.

తమ డిమాండ్లను కేంద్రం పట్టించుకోనందున హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇటీవల ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి కమిటీకి దూరంగా ఉండాలని తాము నిర్ణయించుకున్నామని మాజీ ఎంపీ, అపెక్స్ చైర్మన్ తుప్‌స్తాన్ ఛెవాంగ్ స్పష్టం చేశారు. లద్దాక్ ప్రయోజనాలను కాపాడేందుకే తాము ఏడీఏతో చేతులు కలిపామని చెవాంగ్ తెలిపారు. కాగా, కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు తాము వ్యతిరేకం కాదని లేహ్ డిప్యూటీ త్సెరింగ్ దోర్జీ లక్రుక్, కెడిఎ

కో–ఛైర్‌పర్సన్‌లు ఖమర్ అలీ అఖూన్, అస్గర్ అలీ కర్బలాయ్ అంటున్నారు.

2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత పార్లమెంటులో జరిగిన చర్చ సందర్భంగా లద్దాక్ నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీ జమ్యాంగ్ త్సెరింగ్ నామ్‌గ్యాల్ తమ భూమి, ఉపాధి, సాంస్కృతిక గుర్తింపును కాపాడాలని కేంద్రాన్ని కోరుతూ చేసిన ప్రసంగంతో దేశ ప్రజలను ఆకట్టుకున్నారు.

**రాష్ట్ర హోదా సాధ్యమేనా?**

రాష్ట్రహోదా కావాలనే స్థానికుల ఆకాంక్షలో తప్పులేదు. లద్దాక్ భౌగోళికంగా పెద్దదే అయినా జనాభా తక్కువ. మన దేశంలోని అతి చిన్న రాష్ట్రం గోవాలో 15,42,750 ఉంటే.. లద్దాక్‌లోని లేహ్, కార్గిల్ జిల్లాలు కలిపి కేవలం 2,74,289 మంది




ఉంటారు. ఇంకా ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే లద్దాక్ లోక్‌సభ స్థానం పరిధిలోని మొత్తం ఓటర్ల సంఖ్య 1,79,232. మన హైదరాబాద్‌తో పోలిస్తే గోషామహల్ ఓటర్ల సంఖ్య 2,86,264. తెలంగాణలో అతితక్కువ ఓటర్లు ఉండే భద్రాచలంలో మొత్తం ఓట్లు 1,45, 964.. దేశంలోనే అతిపెద్ద లోక్‌సభ నియోజవర్గమైన మల్కాజిగిరిలో 31,50,303 ఓటర్లు ఉన్నారు. దీని పరిధిలో కేవలం 7 అసెంబ్లీసీట్లు మాత్రమే ఉన్నాయి.. ఈ గణాంకాలను గమనిస్తే లద్దాక్‌కు అసెంబ్లీ ఏర్పాటు అసాధ్యమని అర్థమవుతోంది.. అక్కడ ఇప్పటికే కార్గిల్, లేహ్ ప్రాంతీయ అభివృద్ధి మండలులు ఉన్నాయి. ఇది దాదాపుగా రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు చేసిన జిల్లా, ప్రాంతీయ మండలులతో సమానం.

**కనిపించని కుట్రలు ఎన్నో..**

లద్దాక్ సమస్య ఇప్పుడు తేనెతుట్టెలా మారింది. కొన్ని స్వార్థశక్తులు తమ ప్రయోజనాల కోసం ఈ తుట్టెను కదిలించాయి.. తరచి చూస్తే తెరవెనుక కుట్రలు, కుతంత్రాలు స్పష్టంగా కనిపిస్తాయి.

లద్దాక్‌లో థోరియం, లిథీనియంలాంటి అపారమైన ఖనిజ లవణ సంపదతో పాటు పెట్రోలియం నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని వెలికి తీసి దేశ అవసరాలకు ఉపయోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. తాజాగా పుగా లోయలో భారీ స్థాయిలో గ్యాస్, చమురు, ద్రవ మిశ్రిత ఖనిజాలు కనుగొన్నారు. వీటిని వెలికి తీసేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఓఎన్‌జీసీ ఇప్పటికే లద్దాక్ ప్రాంతీయ అభివృద్ధి మండలితో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అయితే కేంద్రం తీసుకుంటున్న చర్యలు కొన్ని స్వార్థ శక్తులకు నచ్చడం లేదు. వీరు ఎప్పటినుంచో దీనిపై కన్నేశారు. ఈ కారణంవల్లే ఆరో షెడ్యూల్‌ను అడ్డం పెట్టుకొని స్థానికంగా పెత్తనం కోసం కుట్రలు పన్నుతున్నారు. ఇక్కడి వనరుల మీద సంపూర్ణ ఆధిపత్యం తమకే ఉండాలి, తమ నిర్ణయం ప్రకారమే అంతా జరగాలి అనేది వీరి వాదన.

లద్దాక్ జమ్మూ కశ్మీర్‌లో భాగంగా ఉన్న సమయంలో నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఖమర్ అలీ అఖూన్, కార్గిల్‌కు చెందిన కాంగ్రెస్‌నేత హాజీ అస్గర్ అలీ కర్బలాయితో పాటు కొందరు పెత్తందారులు, కాంట్రాక్టర్లు ఈ ఉద్యమంలో ఉన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఇక్కడి వనరులను కొల్లగొట్టిన చరిత్ర గలవారే. సోనం వాంగ్‌చుక్‌ను తెరముందుకు తెచ్చి అతనితో ఉద్యమాలు చేయిస్తున్నారు. ఈ సోనం వాంగ్‌చుక్ తక్కువేం తినలేదు. ఈయన దాదాపు 250 ఎకరాలు కబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకుగాను నోటీసులు కూడా అందుకున్నారు.

లద్దాక్ భౌగోళిక స్వరూపాన్ని గమనిస్తే కార్గిల్ జిల్లా భౌగోళికంగా చిన్నదే అయినా జనాభా ఎక్కువ, లేహ్ భౌగోళికంగా పెద్దది, కాని జనాభా తక్కువ. కార్గిల్‌లో ముస్లింల ఆధిపత్యం ఉంటే, లేహ్‌లో బౌద్ధుల మెజారిటీ. సాధారణంగా లద్దాక్ నుంచి లేహ్ వారే గెలుస్తుంటారు. ఇప్పుడు లద్దాక్ లోక్‌సభ స్థానం బదులు కార్గిల్, లేహ్‌లకు విడివిడిగా లోక్‌సభ సీట్లు కావాలని కోరడం వెనుక కుట్ర కనిపిస్తోంది. గతంలో శ్రీనగర్ పెత్తనంలా ఇప్పుడు కార్గిల్ ఆధిపత్యం పెరగాలని భావిస్తున్నారు. వీరు లేహ్ మీద అధిపత్యం సాధించి లద్దాక్ మొత్తం కబ్జా చేయాలని వ్యూహంపన్నారు. లద్దాక్ అసెంబ్లీ ఏర్పడితే ఎక్కువ సీట్లును గెలుచుకోవాలని లెక్కలు వేస్తూ, తెలివిగా బౌద్ధులను ముందుపెట్టి ఉద్యమాన్ని ఎగదోస్తున్నారు. ఇదే జరిగితే లద్దాక్ సాంస్కృతిక, వారసత్వ, భౌగోళిక స్వరూపం దెబ్బతినే ప్రమాదం ఉంది.

దేశ భద్రత రీత్యా లద్దాక్ అతి సున్నిత ప్రాంతం. ఒకవైపు పాకిస్తాన్, మరో వైపు చైనా అక్కడ నిరంతర యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. కశ్మీర్ తరహాలోనే లద్దాక్‌లో అశాంతి, అస్థిరతలు పెంచేందుకు తెరవెనుక నుంచి ప్రయత్నిస్తున్నాయి. లద్దాక్‌కు ఉన్న టిబెటన్ మూలాలను ఉపయోగించి ప్రాంతీయ వాదాన్ని తెరపైకి తెచ్చి, ఇక్కడి పౌరులను భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మార్చాలనే కుట్ర కనిపిస్తోంది. లద్దాక్ మతసామరస్యాన్ని దెబ్బతీసి స్కార్దూ, గిల్గిత్ బాల్టిస్తాన్‌ల ద్వారా ఇక్కడ చొరబడేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు కూడా కనిపిస్తున్నాయి. ఈ వాస్తవాలను ప్రజలు తెలుసుకోవాలి.

**రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ అంటే?**

గిరిజన ప్రాంతాల హక్కుల పరిరక్షణ కోసం భారత రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో కొన్ని అంశాలను పొందుపరిచారు. ఈ షెడ్యూల్ గిరిజనుల భూమి, వనరులను రక్షించడంతోపాటు, ఈ వనరులను గిరిజనేతరులకు, వర్గాలకు బదిలీ చేయడాన్ని నిషేధిస్తుంది. అలా, గిరిజనేతరుల దోపిడీకి గురికాకుండా రక్షణతో పాటు స్థానిక ప్రజల సాంస్కృతిక, సామాజిక గుర్తింపులకు భద్రత, ప్రోత్సాహం ఉంటుంది.

ఆరవ షెడ్యూల్‌లోని 244(2)ప్రకారం ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరంలలో స్వయంప్రతిపత్తి గల జిల్లాలు, ప్రాంతాలు ఏర్పాటు చేశారు. ఈ జిల్లాలను పునర్వ్యవస్థీకరించడానికి గవర్నర్‌కు అధికారం ఉంటుంది. అలాంటి జిల్లాలో వేర్వేరు షెడ్యూల్డ్ తెగలు ఉన్నట్లయితే , గవర్నర్ వారు నివసించే జిల్లాను స్వయంప్రతిపత్తిగల ప్రాంతాలుగా విభజించవచ్చు.

స్వయంప్రతిపత్తిగల జిల్లాలు, ప్రాంతాలకు 30 మంది సభ్యులకు మించని ప్రత్యేక ప్రాంతీయమండలి ఉంటుంది. వీరిలో నలుగురికి మించకుండా

సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తారు, ఇతరులను ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు.

వీరికి భూములు, అటవీ నిర్వహణ, ఆస్తి, వారసత్వం తదితర విషయాలపై చట్టాలను రూపొందించడానికి అధికారం ఉంటుంది. షెడ్యూల్డ్ తెగ నివాసితులు కాకుండా, ఇతర వ్యక్తులు రుణాలివ్వడం, వ్యాపార నియంత్రణపై చట్టాన్ని రూపొందించుకోవచ్చు. ఇందుకు గవర్నర్ ఆమోదం అవసరం.

జిల్లా, ప్రాంతీయ కౌన్సిళ్లు భూ ఆదాయ సేకరణ, వృత్తులు, వ్యాపారాలు, జంతువులు, వాహనాలు మొదలైన వాటిపై పన్నులు విధించే అధికారం కలిగి ఉంటాయి. తమ పరిధిలోని ఖనిజాల వెలికితీత కోసం లైసెన్స్‌లు లేదా లీజులు మంజూరు చేసే అధికారం వాటికి ఇచ్చారు. ప్రాథమిక పాఠశాలలు, డిస్పెన్సరీలు, మార్కెట్‌లు, పశువుల చెరువులు, చేపలపెంపకం, రోడ్లు, రోడ్డురవాణా, జల మార్గాల ఏర్పాటు, నిర్వహణకు అధికారం ఉంటుంది. షెడ్యూల్డ్ తెగలకు చెందిన వివాదాలు, నేరాల కేసుల కోసం గ్రామ, జిల్లా కౌన్సిల్ కోర్టుల ఏర్పాటుకు అధికారం ఉంది. అయితే ఐదేళ్లకు మించిన జైలుశిక్ష, మరణశిక్ష విధించే అధికారం కౌన్సిల్ కోర్టులకు లేదు. అయితే, ఈ నిబంధన కింద రూపొందించిన అన్ని చట్టాలకూ గవర్నర్ ఆమోదం అవసరం.

స్వయంప్రతిపత్తిగల జిల్లాలు, ప్రాంతాలకు పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ రూపొందించే చట్టాలు, అందులో మార్పులు, మినహాయింపులు వర్తించవు. ఈ జిల్లాలు, నిర్వహణకు సంబంధించిన ఏదైనా సమస్యపై దర్యాప్తు చేసి నివేదిక అందించడానికి గవర్నర్ ఒక కమిషన్‌ను నియమించవచ్చు. మన దేశంలో ప్రస్తుతం నాలుగు రాష్ట్రాల్లో గిరిజన ప్రాంతాలు ఉన్నాయి. అవి..

**అసోం:** ఉత్తర కాచర్ హిల్స్ జిల్లా, కర్బీ అంగ్లాంగ్ జిల్లా, బోడోలాండ్ ప్రాదేశిక ప్రాంతాల జిల్లా... **మేఘాలయ:** ఖాసీ హిల్స్ జిల్లా, జైంతియా హిల్స్ జిల్లా, గారో హిల్స్ జిల్లా.. **త్రిపుర:** త్రిపుర గిరిజన ప్రాంతాల జిల్లా.. **మిజోరం:** చక్మా జిల్లా, మారా జిల్లా, లై జిల్లా.

**ఎవరీ సోనమ్ వాంగ్‌చుక్?**

అతను విద్యా సంస్కర్త, గొప్ప అవిష్కర్త, పర్యావరణ వేత్త, సోషల్ ఇంజినీర్, లద్దాక్ పాలిట దేవుడు, దేశ భక్తుడు అంటారు.. కాస్త అతిశయోక్తి ఉన్నా మెగసెసే అవార్డ్ గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ పరిచయం ఇది. 2009లో అత్యంత ప్రేక్షకాదరణ పొందిన హిందీ సినిమా 3-ఈడియట్స్‌లో అమీర్‌ఖాన్ పోషించిన 'ఫున్సుఖ్ వాంగ్డు' పాత్రకు స్ఫూర్తి సోనమ్ వాంగ్‌చుక్.

వాంగ్‌చుక్ 1966లో లద్దాక్‌లోని లేహ్ జిల్లాలోని ఆల్చి సమీపంలో జన్మించాడు. ఆ




గ్రామంలో పాఠశాలలు లేనందున 9ఏళ్ల వరకూ చదువులేదు. తల్లి మాతృభాషలో అన్ని ప్రాథమిక విషయాలను నేర్పింది. తండ్రి సోనమ్ వాంగ్యాల్ రాష్ట్ర మంత్రి అయ్యాక వాంగ్‌చుక్‌ను శ్రీనగర్‌లో ఓ పాఠశాలలో చేర్పించారు. భాషా సమస్యతో అక్కడ చదువు సాగలేదు. అందరి అవహేళనను భరించ లేక,1977లో సోనమ్ ఢిల్లీకి పారిపోయాడు. అక్కడ కేంద్రీయ విద్యాలయంలోని ప్రిన్సిపాల్ చొరవతో బి.టెక్ పూర్తి చేశాడు. 1987లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శ్రీనగర్ నుండి మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. ఆ తర్వాత 2011లో ఫ్రాన్స్‌లోని గ్రెనోబుల్‌లోని క్రేటర్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లో ఎర్తెన్ ఆర్కిటెక్చర్‌లో ఉన్నత చదువులు చదివాడు

సోనమ్ వాంగ్‌చుక్ ఇంజనీర్ మాత్రమే కాదు. ఎన్నో పరికరాలను ఆవిష్కరించారు. భారత సైన్యం కోసం సోలార్ టెంట్లు తయారు చేశాడు. పర్వతాలలో కఠినమైన పరిస్థితులలో నివసించే ప్రజల జీవితాలకు గణనీయమైన సహకారం అందిస్తున్నారు. లడఖ్, నేపాల్, సిక్కింలలో మట్టి భవనాలను రూపొందించడంలో సాయం చేస్తున్నాడు.

అతడు విద్యా సంస్కరణవాది కూడా. విద్యార్థుల విద్య, సాంస్కృతిక ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. 1993 నుండి 2005 దాకా వాంగ్ చుక్ లడాక్స్ మెలాంగ్ పత్రికకు ఎడిటర్‌గా, ప్రభుత్వ సంస్థలకు సలహాదారుడిగా పని చేశారు. అనంతరం ఎడ్యుకేషన్ అండ్ టూరిజంపై పాలసీని రూపొందించే బాధ్యతను చేపట్టారు. 2018లో రామన్ మెగసెసే అవార్డు పొందారు. ఐసీఏ పురస్కారం సహా పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి.

గత ఏడాది జనవరి 26న భారత రాజ్యాంగం దినోత్సవ వేడుకల సందర్భంగా సోనమ్ వాంగ్‌చుక్ పేరు దేశమంతా వినిపించింది. మైనస్ 20డిగ్రీల ఉష్ణోగ్రతలో లద్దాక్ ప్రమాదంలో పడింది, శ్వాస పీల్చుకునేందుకు అల్లాడుతోంది అంటూ నిరాహార దీక్షకు కూర్చున్న సోనమ్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. కొత్తగా వస్తున్న పరిశ్రమల కారణంగా కాలుష్యం బారిన పడకుండా లద్దాక్‌ను కాపాడాలని ప్రధాని మోదీని కోరారు.

తాజాగా ఆర్టికల్ 370 రద్దు తర్వాత లద్దాక్‌కు ఇతర ప్రాంతాల ప్రజల తాకిడి ఎక్కువైందని సోనమ్ వాంగ్‌చుక్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. షాపింగ్ మాల్స్, రిసార్ట్స్, మైనింగ్ పెట్టుబడిదారుల కన్నుపడిందని, ఈ తాకిడితో మంచు కొండలు వేగంగా కరిగిపోతున్నాయన్నది వాంగ్‌చుక్ ఆవేదన. ఇప్పటికే లద్దాక్‌లో నీటికొరత ఏర్పడిందని, సగటున రోజుకు 5లీటర్ల నీటితోనే జీవిస్తున్నామని అంటున్నారు. తమ ప్రాంతం, భాష, సంస్కృతులను కావాలని కోరుతున్నారు.

50 శాతం గిరిజనులు ఉన్న కొన్ని ఈశాన్య రాష్ట్రాలకు మాదిరిగానే 90 శాతం గిరిజనులు ఉన్న లద్దాక్‌కు ఆరో షెడ్యూల్ రక్షణ కల్పించాలని సోనమ్ డిమాండ్‌ను చేస్తున్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఈ హామీని ఇచ్చినందునే బీజేపీకి చెందిన జమ్యాంగ్ త్సెరింగ్ నామ్‌గ్యాల్‌గు గెలిపించామన్నారు. నాటి కేంద్ర గిరిజనసంక్షేమ మంత్రి అర్జున్ ముండా షెడ్యూల్ ఏరియా స్టేటస్ ఇస్తామంటూ తనకు లేఖ రాశారని చెబుతున్నారు. 3 ఈడియట్స్ చిత్రంలోని 'ఆల్ ఈజ్‌వెల్' అనే పాటకు భిన్నంగా 'ఆల్ ఈజ్ నాట్ వెల్ ఇన్ లద్దాక్' అంటున్నారు సోనమ్ వాంగ్‌చుక్.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# అసత్యాలు ఆర్‌ఎస్‌ఎస్

**"హిందువు నశించకూడదు. హిందువు నశించడం అంటే వ్యక్తి స్వేచ్ఛ నశించడం. ఉపాసనా స్వాతంత్ర్యం నశించడం, హింస, ఆక్రమణ, దురాక్రమణ, రక్తపిపాస గెలవడం.. విశ్వమానవ ధర్మం ప్రపంచంలో బ్రతుకలేక కనుమూయడం.. ఇది జరుగకూడదు"**



'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' అని సంస్థకు పేరు పెట్టడానికి కాస్త ముందు, 1925 విజయదశమి పర్వదినాన పదిహేను మంది ఆత్మీయులతో నాగపూర్‌లో తన ఇంట్లో సమావేశమైనప్పుడు సంస్థ సంస్థాపకులు పరమ పూజనీయ కేశవరావు బలిరాం హెడ్గెవార్ (డాక్టర్‌జీ) మదిలో మెదిలిన భావాలు ఇవేనంటారు. అటువంటి సంస్థపై రాహుల్ గాంధీ, ఖర్గే వంటివారు నిరాధార ఆరోపణలు చేయడం అజ్ఞానమే.

భారతదేశం బయట యూరఫ్ ఖండాన్ని మార్క్స్, ఫ్రాయిడ్, డార్విన్ ముగ్గురూ విశేషంగా ప్రభావితం చేసారు. మరో భూభాగాన్ని జీసస్ క్రైస్ట్, మధ్య ఆసియా ప్రాంతంలో మహ్మద్ ప్రవక్తతో నిండిపోయింది. 'ఏకేశ్వరోపాసన' మనకు క్రొత్త కాకపోయినా, హిందూ దృక్కోణంలో దాని నిర్వచనం వేరేగా గొప్పగా ఉంది. మనకు 'ఒక్క దేవుడు' కాదు 'ఒకే దైవత్వం' ఉంది. ఇది సనాతన హిందూ ధర్మోపదేశం. "ఏకం సత్: విప్రా బహుదా వదన్తి" అని వైదికమైన ప్రబోధం హిందుత్వగా మనం ఆచరించాం. అయితే నా దేవుడిని మాత్రమే నమ్మాలనే అబ్రహామిక్ మతాలు భారతదేశంపైకి అరబ్బు గుర్రాలనెక్కి కత్తి పట్టుకొని వచ్చాయి. మత వ్యాప్తికి ఆంగ్లేయుల కాలంలో కుట్రపూరితంగా హిందూధర్మాన్ని సిద్ధాంతపరంగా లార్డ్ మెకాలే దెబ్బకొట్టాడు. స్వాతంత్ర్యం కోల్పోయిన హిందువులు సుమారు వెయ్యేళ్ల నిరంతర పోరాటం కొనసాగించారు. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటం, 1885 రామమందిర ఉద్యమం, శివాజీ, గణేష్ ఉత్సవాలు, స్వదేశీ, స్వావలంబన, స్వాత్మదర్శనం, ఆధ్యాత్మిక ఉద్యమాలు, స్వామి వివేకానంద, దయానందల తపస్సు అన్నీ డాక్టర్‌జీ ఆశయంలో ప్రతిఫలించాయి.

ఈ దేశ కర్త కర్మ క్రియ హిందువే అన్నది చరిత్ర చెప్పిన సత్యం. హిందువు శరీరమే ఈ దేశం. అతని మనసులో మెదిలే దేశభక్తి ఆత్మ సాక్షాత్కారం వంటిదే ఇందులో భౌతికం, అలౌకికం కలగలసి ఉంటాయి. భౌతికం అరటిపండు తొక్క లాంటిది. అది రక్షణగా ఉన్నంతవరకు అందులో మధురమైన ఫలం సురక్షితంగా ఉంటుంది. ఈ దేశంలో జరిగిన విధ్వంసాన్ని డాక్టర్‌జీ ఇలా దర్శించారు. లోపలున్న మధుర పదార్థాన్ని కాపాడే కంచె దేశభక్తి. దైవభక్తి రక్షణ జరగాలంటే దేశభక్తి ముఖ్యం అనుకొన్నారాయన. దైవత్వం అంటే మనం అనకొనే అధమస్థాయి వ్యవహారం కాదు. ఆయన దృష్టిలో దైవత్వం ఒక దర్శనం. ఆయనో ద్రష్టలా దీన్ని అధ్యయనం, అనుశీలనం చేసారు. హిందుత్వంలోని భిన్నత్వంలోని ఏకత్వం. డాక్టర్‌జీది తత్త్వదర్శనం. 'నాది మాత్రమే సత్యం' అని ఎవరు అనుకొంటారో వాళ్లు ఇతరులపై దాడిచేస్తారని డాక్టర్‌జీ గమనించారు. అంతరంగంలో నీవు నాస్తికుడిగా కూడా ఉంటే ఉండు. కానీ భౌతికస్థాయిలో దేశీయ విలువలను గౌరవించాలనేది కూడా మనకో సిద్ధాంతం. ఇప్పటి నాస్తికుల్లా అవార్డు వాపసీ గ్యాంగ్ వ్యవహారం కాదిది. చార్వాక, జాబాలి, బృహస్పతిలాంటి వాడైనా 'ధర్మం' ఒక సజీవ స్వరూపమై దేశంగా నిలబడినపుడు దానిని అందరూ గౌరవించాల్సిందే.

వెయ్యేళ్లు పరాధీనంగా ఉన్న మన దేశం.. కులం, ప్రాంతం, వర్గం, భాష, సంప్రదాయాల పేరుతో గిరిగీసుకొనే అధమ స్థాయికి దిగజారడాన్ని డాక్టర్‌జీ నిశితంగా పరిశీలించారు. ఈ సంకుచిత ధోరణులు సాంఘిక దురాచారాలుగా మారిపోయి సంస్కరణోద్యమాల పేరిట మరో కొత్త తెగ పుట్టుకురావడం ఇంకో విచిత్రం. వైద్యం రోగం కన్నా ప్రమాదకరంగా మారడం డాక్టర్‌జీని కలచివేసింది.

హిందుత్వను సరైన మార్గంలో తీసుకెళ్లే సమైక్య శక్తిని కల్పిస్తే ఈ దేశానికున్న ప్రత్యేకతలు నిలబడుతాయని తొలి సర్ సంఘచాలక్ భావన. ఈ తలంపు సంఘ్ స్థాపనకు దారితీసింది. సంఘ్ స్థాపించే నాటికే అనేక సంస్థలు తమ కార్యకలాపాలు ఉధృతంగా నడిపిస్తున్నాయి. దివ్యజ్ఞాన సమాజం, బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, రామకృష్ణ మిషన్, హిందూ మహాసభ వంటివి చాలా చైతన్యవంతంగా ఉన్నాయి. ఇందులో ఆర్య సమాజం, రామకృష్ణ మిషన్‌లో సామాన్య హిందువులకు తగినంత ప్రోద్బలం ఉంది. బ్రహ్మ సమాజం, దివ్య జ్ఞాన సమాజం 'హైప్రొఫైల్'ను ఆకర్షించేవి. హిందు మహాసభకు నిరంతర సంఘర్షణ ఉండేది. ఇలాంటి సంక్లిష్ట సమయంలో మఖలో పుట్టి పుబ్బలో మునిగే సంస్థ పెడితే అనాలోచితం అవుతుందని డాక్టర్‌జీ భావించారు. త్యాగధనులైన మునీశ్వరుల్లాంటి 15మందితో తన యజ్ఞం ప్రారంభించారు. ఇదొక మిషన్‌లా మారాలని 'భగవాధ్వజాన్ని' ముందు పెట్టారు. హిందుత్వంలో దేవుడు పసుపు కొమ్ములోకి గణపతిగా, నీళ్లలోకి గంగగా, డబ్బులోకి లక్ష్మిగా వచ్చినట్లే 'ధ్వజం'లోకి భగవాన్‌గా ఆవహించాడు.

ఆ ధ్వజంలో దేవుడు, దేశం రెండూ కలసి ఉన్నాయి. రెండు కొనల అంతరార్థం ఇదే కావచ్చు. లౌకిక, అలౌకిక భావన కూడా ఉండవచ్చు. భగవంతుడి ముందు 'ఇదం న మమ' – ఇందు కోసం కాదు విశ్వకల్యాణం కోసం అనే ఆంతరిక దృక్పథంతో 'నమస్తే సదావత్సలే' అనే ప్రార్థనను ఆలపించే కోట్లాది గొంతుకల వేదనాదం అప్పుడే మొదలయ్యింది. అదే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్).

ఇప్పుడు నాగపూర్ సంత్రాలు మా దగ్గర అమ్ముడుపోవు అన్న నేలకూ సంఘ్ వెళ్లి తాకింది. మేం మార్క్స్ మానస పుత్రులం అన్న

వాళ్ల భూమి మీదకూ పరశురామ వారసత్వంగా వెళ్లి నిలబడి, తలబడింది. దీనికంతా రుషులే ప్రచారకులుగా పుట్టి అందించిన నిస్వార్థ సేవా తత్పరత. వాళ్ల త్యాగాల పునాదుల మీద ఇప్పుడు భారతదేశంవైపు ప్రపంచం చూసే పరిస్థితి వచ్చింది.

డాక్టర్‌జీ తర్వాత మరో రుషీశ్వరుడు జడధారి పరమ పూజనీయ మాధవ సదాశివ గోల్వాల్కర్ 'సంఘ్'కు తాత్త్వికంగా, సిద్ధాంతంపరంగా పూర్ణ స్వరూపం అందించారు. ఆయన తపస్సు దేశమాతోపాసన. గురూజీగా పేరొందిన గోల్వాల్కర్ భారతమాతను అర్చించారు. తనయుడిగా తల్లి భారతి వైవిధ్యాన్నీ, విశ్వరూపాన్నీ దర్శించారు. సంస్థను తీర్చిదిద్దుతున్న సమయంలో 'గాంధీజీ హత్య' విశ్వరూపాన్ని విస్తరించుకొంది. ఎవరు అవునన్నా కాదన్నా అయోధ్య రామ మందిర నిధిని వసూలు చేసే సమయం మొదలుకొని, అక్షతలు ప్రతి భారతీయ గృహానికి చేర్చే పని వరకు తమ భుజస్కంధాలపై వేసుకుని స్వయం సేవకులు చేశారు. సాధారణ పేద కుటుంబం నుండి వచ్చిన నరేంద్రమోదీ లాంటి వ్యక్తి ఈ దేశ ప్రధానిగా ఉంటూ, ప్రపంచ ఆశాజ్యోతిగా నిలబడ్డాడంటే ఆయన వెనుక ఉన్న కుటుంబం సంఘ్. దేశాన్ని కుటుంబంగా భావించే కార్యకర్తలు మోదీ వెనకున్న మాట వాస్తవం.

ఆర్ఎస్ఎస్‌లో వ్యక్తులకు ప్రాధాన్యం లేదు. వ్యవస్థ ఆ సంస్థకు ప్రాణం. సంఘ్ దృష్టిలో అనామికత కూడా వ్యక్తిత్వంలో భాగం. నలుగురిని ఓ చోట చేర్చే వ్యక్తి పెద్ద బ్యానర్




# ను నిరోధించలేవు

సంఘ్ మెడకు చుట్టుకొంది. జనవరి 30, 1948న గాంధీజీ హత్య జరిగిన సమయంలో మద్రాసులో ఉన్న గురూజీ నాగపూర్ వెళ్లిపోయారు. నిజానికి సంఘ్‌ను బలిచ్చే ప్రయత్నంలో నాటి ప్రభుత్వం ఉండగా 'సంఘం' మాత్రం తన సచ్చీలతను నిరూపించుకొంది. సంఘ్‌ను నిషేధించినా, సంఘ కార్యకర్తలను, కుటుంబాలను హత్య చేసినా మృత్యువు ముందు నిలబడి దేశం కోసం తపించింది. సంఘ్ తరపున ప్రభుత్వంతో ప్రముఖ న్యాయ కోవిదుడు టి.ఆర్ వెంకట్రామశాస్త్రి చర్చలు జరిపిన నేపథ్యంలో జులై 11,1949న నెహ్రూ ప్రభుత్వం సంఘ్‌పై నిషేధం ఎత్తేసింది. జైలునుండి విడుదలైన వెంటనే నేరుగా గురూజీ ఆయన దగ్గరకు వెళ్లారు. గురూజీ కాలంలో సంఘ్ ఎంత ఎదిగిందో అంతకన్నా ఎక్కువ కష్టనష్టాలకు గురయ్యింది. అయినా 'సంఘ్' తన పని తాను చేస్తూ పోయింది.

ఆర్ఎస్ఎస్ ప్రారంభం అయ్యాక తేది 25.05.1926 నుండి నిత్య కార్యక్రమాలు శాఖ రూపంలో మొదలయ్యాయి. రాంటెక్‌లో తొలిసారి శ్రీరామనవమి రోజు చేసిన సేవ, వారి కార్యసరళి నేటికీ నిరంతరంగా నడుస్తున్నాయి.

దేశవిభజన సమయం మొదలుకొని కరోనా కష్టకాలపు సేవల వరకు సంఘ్ తన వేసుకొంటున్న ఈ కాలంలో కూడా భూతలశయనం, శీతలస్నానం చేసే ఓ కార్యకర్త తన పేరు కూడా తెలియకుండా లక్షల మందిని శ్రీరామ శోభాయాత్ర పేరుతో భాగ్యనగర్ వీధుల్లోకి తేగలడు. తాను కనిపించాలని ఏకోశానా అనుకోడు. అదే ర్యాలీలో ఓ మూల నిలబడి పరిశీలన చేస్తాడు. నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఉన్న బీజేపీ సంఘ్ సిద్ధాంతాల వెలుగులో పని చేస్తుందంటే సాధారణ విషయం కాదు. అలాగే సామాన్యుల కోసం సంఘ్ అతి తక్కువ డబ్బుతో విలువల ప్రాధాన్యతలో పాఠశాలలు, తక్కువ ఖర్చు ఆరోగ్యసేవలు అందించడం చూశాక ప్రపంచంలో ఏ ఎన్జీవో ఇంత గొప్పగా పనిచేయలేదంటే ఆశ్చర్యం కాదు. దేశంలోని చాలా పార్టీల్లో సంఘ్ కార్యకర్తలు పనిచేస్తున్నారు. సంఘ్ వ్యక్తిత్వం మాత్రమే నిర్మిస్తుంది. వాళ్లను భుజాలపై మోయదు.

గదర్‌పార్టీలా ఇది విప్లవం కాదు. గాంధీలా సత్యాగ్రహం కాదు. ఇదం క్షాత్రం ఇదం బ్రాహ్మం... సంఘ్ వ్యవస్థలతో వ్యాపారం చేయదు. సేవ మాత్రమే చేస్తుందని దేశం నమ్మిన నిజం. డబ్బు ఆశించకుండా దేశం కోసం సమయమిచ్చే ఏకైక సంస్థగా ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబడిన ఆర్ఎస్ఎస్ అనేక నీలి నీడలు కమ్ముకొన్నా జ్ఞాన సూర్యుల ప్రసరణతో ఎప్పటికప్పుడు మబ్బులు తొలగిపోయాయి.



డా॥పి.భాస్కరయోగి
కాలమిస్ట్

సెక్యులరిజంతో దేశం సుమారు 65 ఏళ్లు అనుభవించిన సంతుష్టీకరణ వెనుక దాగిన ముసుగును సంఘ్ ఛేదించగలిగింది. ఉడుతా యత్నంగా ప్రతీ రంగంలోకి 'సంఘ్' ప్రవేశించగల్గిందంటే అనుశాసనం (క్రమశిక్షణ) త్యాగం, ఉద్దేశం అనుపమానం కాబట్టే. ఈ దేశ ఆత్మ హిందుత్వను మేల్కొల్పిన సంఘ్ మీద ప్రతిరోజు రాహుల్ గాంధీ, ఖర్గేలు ఆరోపణలు చేయడం సూర్యుడిపై దుమ్మెత్తిపోయడమే. సంఘ్ విరాడ్రూపం ముందు వేసే రాజకీయ క్రీడలు రాహుల్‌కు అర్థం కావాలంటే గాంధీ హత్యానంతరం, ఎమర్జెన్సీ అనంతరం సంఘ్ పాత్రను గురించి అధ్యయనం చేస్తే మంచిది. మోదీతో ఖర్గేకు రాజకీయ వైరం ఉండొచ్చు. దానిని రాజకీయంగా ఎదుర్కోవాలి. కానీ ఇందులోకి సంఘ్‌ను లాగితే కమ్యూనిస్టులకు పట్టిన గతే పడుతుంది. నిజానికి ఆర్ఎస్ఎస్ విషయంలో కాంగ్రెస్‌కు ఈ పాఠాలన్నీ కమ్యూనిస్టులు నేర్పించినవే. ఇపుడు మార్క్స్, నెహ్రూ మసకబారారు. వివేకానంద, శివాజీలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా యువత రూపంలో కొత్త అవతారంలో వస్తున్నారు. డెబ్బైఏళ్లు దాటుతున్న మోదీ యువకుడిగా ఆలోచిస్తుంటే, యువకుడైన రాహుల్ పాతబడిన ఆలోచనలు చేయడం రాజకీయ ఆత్మహత్యే. ★

సినిమాల్లో చూసే కొన్ని భయానక దృశ్యాలు నిజంగా జరుగుతాయా? మాఫియా ముఠా ఊరి మీద పడి అత్యాచారాలు, అరాచకాలు చేయడం.. పోలీసులు చేష్టలుడిగి చూడటం సాధ్యమేనా? ప్రభుత్వ వారి మానాన వారిని అలాగే దిలేసి చూస్తూ ఉంటుందా? అయితే పశ్చిమ బెంగాల్‌లో ఇలాంటివి సర్వ సాధారణం. దీనికి సందేశ్‌ఖాలీ చిన్న ఉదాహరణ. ముఖ్యమంత్రి ఒక మహిళ అయినా ఇంతటి ఘోరకలి జరగడమే విషాదం.



# బీభత్స

పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లా, బసీర్‌హట్ సబ్ డివిజన్ లోని ద్వీపగ్రామం సందేశ్‌ఖాలీ. బంగ్లాదేశ్ సరిహద్దులో సుందర్‌బన్ అడవుల దగ్గర కాళిందీ నది మధ్యలో ఉంటుందీ ఊరు. గిరిజనులు, ఎస్సీలు, మత్స్యకారులు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతం బంగ్లాదేశీ చొరబాటుదారుల కారణంగా జనాభా సమతౌల్యం దెబ్బతిన్నది. గతంలో 80 శాతం వరకూ ఉన్నవారు ప్రస్తుతం 8 శాతానికి చేరారు. ఇప్పుడు ఆ మారుమూల ప్రాంతం జాతీయ స్థాయిలో వార్తల్లోకి వచ్చింది. మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు గ్రామంలో వెలుగు చూడటం అక్కడి అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌ను ఇరకాటంలోకి పెట్టింది. బాధిత మహిళలు వినిపించిన ఘోషతో సామాజిక మాధ్యమాలు సంచలనం సృష్టించాయి. తనదైన మొరటు శైలిలో ఈ సమస్యను పక్కతోవ పట్టించాలని చూసిన మమత వైఖరిని దేశం చీదరించుకుంది. దాదాపు పదిరోజుల తీవ్ర ఉద్రిక్తత, ఆందోళనల నడుమ ఎట్టకేలకు పోలీసులు కొందరిని అరెస్టు చేయక తప్పలేదు. అక్కడ ఎవరి మీదా అత్యాచారాలు జరగలేదని సాక్షాత్తు శాసనసభలో బొంకిన మమత విస్తుపోయేటట్టు కొన్ని నేరాలను అరెస్టయిన షాజహాన్ అనుచరులు అంగీకరించారు.

సందేశఖాలీ ప్రాంత తృణమూల్ కాంగ్రెస్ నేత, జిల్లా పరిషత్ సభ్యుడు షేక్ షాజహాన్ తనకు నచ్చిన వారిని పార్టీ ఆఫీసుకు తీసుకెళ్తారని, రాత్రంతా అక్కడే ఉంచి, ఉదయం పంపిస్తారంటూ ఓ మహిళ విలపిస్తూ చెప్పే దృశ్యాలు ప్రకంపనలు సృష్టించాయి. షాజహాన్ అతని అనుచరులు అత్యాచారాలు, లైంగిక దాడులే కాకుండా తమ భూములను సైతం లాగేసుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు

'వారు (షాజహాన్ సహాయకులు) సమావేశాలకు, ర్యాలీలకు పిలుస్తారు. పగలు లేదా రాత్రి. ఎప్పుడు పిలిచినా వెళ్లాలి. వారు చెప్పినవి చేయకుంటే బెదిరించే వారు' అని ఒక బాధిత మహిళ చెప్పారు. వెళ్లినవారు ఎప్పుడు తిరిగి వస్తారో తెలియదు. తమ భర్తలను చిత్రహింసలకు గురిచేస్తున్నారని మరికొందరు మహిళలు తెలిపారు. 'మేము పార్టీ ఆఫీసుకు వెళ్లడానికి నిరాకరిస్తే మా భర్తలను ఎత్తుకెళ్లి కర్రలతో కొడతారు. కాబట్టి మేము బలవంతంగా వెళ్లాల్సి వస్తుంది' మరో మహిళ చెప్పారు. బాధిత మహిళలు చెబుతున్న వారిలో షాజహాన్‌తో పాటు అతని సహాయకులు శంకర్ ఆద్య, శిబు హజ్రా, ఉత్తమ్ సర్దార్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరిలో శంకర్, సర్దార్‌లను హజ్రాలను అరెస్టు చేశారని తృణమూల్ నాయకులు, పోలీసులు ధృవీకరిస్తున్నారు. ఈ అరెస్టులు జరిగిన మరురోజే, ఫిర్యాదు చేసిన మహిళలపై దాడులు మొదలయ్యాయి. పోలీసు యూనిఫాంలో వచ్చిన వ్యక్తులు మద్యం మత్తులో వారిపై దాడి చేస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు.

నిరసనల్లో పాల్గొన్న ఒక మహిళ మీడియాతో మాట్లాడుతూ,'మీరే విచారించండి. వారు చెప్పేది నిజమా? కాదా? అనేది తెలుస్తుంది.మేము భయంతో జీవిస్తున్నాం. అందుకే మా ఇళ్ల నుండి బయటకు రావడం లేదు' అని చేతులు జోడించారు. ఫిర్యాదు చేసినా పోలీసు యంత్రాంగం కూడా టీఎంసీ వారికే అనుకూలంగా వ్యవహరించినట్లు బాధితులు వాపోతున్నారు. స్థానిక పోలీసులు బాధితులను బెదిరించి విషయాలు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారు. అధికార పార్టీ ఒత్తిడి కారణంగా నేరగాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా బాధి తుల నోరు మూయించేందుకు సొంత వాళ్లను కూడా కేసుల్లో ఇరికిస్తున్నారని వారు ఆరోపించారు.

**సందేశ్‌ఖాలీ భయానక చరిత్ర**

'జ్యోతిబసు– బుద్ధదేవ్‌ల కాలంలో సీపీఎం గుండాలు సాగించిన ఆగడాల కన్నా ఎక్కువే మేం మమతా బెనర్జీ తృణమూల్ సర్కారులో చవిచూస్తున్నాం..' సందేశ్‌ఖాలీ ప్రజల గోడు ఇది. ఇక్కడ బంగ్లా చొరబాటుదారులు స్థానికులను తరిమేసి,భూములను ఆక్రమించడం మొదలుపెట్టారు. గతంలో వామపక్ష ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలతో నేరగాళ్లకు అండగా నిలిచింది. సీపీఎంకు చెందిన ఈసా లహకర్, ముజీద్ మాస్టర్‌ల గుండాగిరి చాలా బీభత్సంగా ఉండేది. ఇప్పుడు తృణమూల్ వారు చేస్తున్నదీ అదే. పార్టీ మీటింగుల పేరుతో మహిళలను



గాయపడ్డ ఈడీ అధికారి



ఈడీ వాహనంపై దాడి



బీజేపీ నిరసన

రప్పించి అత్యాచారాలు చేశారు. హత్యలు సరేసరి. ఓ కుటుంబంలోని 15మందిని ఈసా లహకర్ సజీవ దహనం చేశాడు. ఇతడి అత్యాచారాలు, అరాచకాలు భరించలేక ప్రజలే తిరగబడి హత్య చేశారు.

వామపక్ష సర్కారు గుండాగిరితో విసిగిపోయిన సందేశ్‌ఖాలీ ప్రజలు మమతా బెనర్జీని ఆదరించారు. ఆమె కమ్యూనిస్టు గుండాలను చేరదీసింది. జెండా మారినా అరాచకాలు తగ్గలేదు. చౌరబాటుదారుల సంతతికి చెందిన షాజహాన్ తృణమూల్ నాయకునిగా పట్టు సంపాదించాడు. 2019 ఎన్నికల్లో బీజేపీకి పని చేసిన ఐదుగురుని దారుణంగా హత్య చేయించిన చరిత్ర ఇతడిది.

**రేషన్ బియ్యం అవినీతిలో వేర్లు**

కొద్ది నెలలుగా పశ్చిమ బెంగాల్‌కు కుదిపేస్తున్న రేషన్ బియ్యం అవినీతి వ్యవహారం మూలాలు సందేశ్‌ఖాలీ వరకూ పాకాయి. కేంద్ర ప్రభుత్వం చౌక ధర బియ్యం

# బెంగాళం

కోసం ఇచ్చే నిధులను తృణమూల్ సర్కారు బొక్కేయడం మొదలు పెట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్‌బియ్యం అందడం లేదని ప్రశ్నించే ప్రజలపై టీఎంసీ కార్యకర్తలు దౌర్జన్యాలు చేసేవారు. ఈ మొత్తం వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ (ఈడీ) దృష్టి సారించింది.

పశ్చిమబెంగాల్ మొత్తానికి బకిబుర్ రహమాన్ అనే వ్యక్తి బియ్యం సరఫరా చేసేవాడు. గత ఏడాది (2023) అక్టోబర్‌లో ఇతన్ని ఈడీ అరెస్టు చేయగా ఈ వ్యవహారం మొత్తంతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి జ్యోతిప్రియ మాలిక్‌కు సంబంధం ఉన్నట్లు బయటపడింది. తీగ లాగితే డొంక కదిలినట్లు మంత్రికి సన్నిహితుడు షాజహాన్ పేరు కూడా బయటకు వచ్చింది. రేషన్ అక్రమాలలో షాజహాన్ ఏకంగా రూ. 9 వేల కోట్లు ఆర్జించాడని గుర్తించారు.

**ఈడీ అధికారులపై దాడి**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గత నెల జనవరి 5న ఏక కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 15చోట్ల దాడులు జరిపారు. అప్పుడే సందేశ్‌ఖాలీ లోని షాజహాన్ ఇంటికి కూడా వచ్చారు. విషయం తెలుసుకున్న అతని అనుచరులు దాదాపు వేయి మంది లాఠీలు, కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డారు. దీంతో అధికారులు ఆటోలు, బైకులు ఇలా ఏది దొరికితే ఆ వాహనం ఎక్కి ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లిపోయారు. తీవ్రగాయాలైన ముగ్గురు అధికారులను ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అధికారుల మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్‌లు, వారి పర్సులను సైతం అల్లరిమూక ఎత్తుకు పోయినట్టు ఈడీ వెల్లడించింది. ఆ తరువాతే షాజహాన్ అరెస్టు భయంతో పరారయ్యాడు.

**తిరగబడ్డ మహిళలు**

అసలు కథ ఇక్కడ మొదలైంది. తమ సమాచారం ఈడీ అధికారులకు ఎవరు ఇచ్చారో తెల్చుకునేందుకు శంకర్ ఆద్యతో పాటు షాజహాన్ అనుచరులు అక్కడి ప్రజలపై అమానుషమైన దాడులు మొదలుపెట్టారు. దీంతో గుండాలపై చీపుర్లు, కర్రలతో జనం తిరగబడ్డారు. ఫిబ్రవరి 8న ఈ తిరుగుబాటు మొదలైంది. 9న మహిళలు, గ్రామస్థులు షాజహాన్ సన్నిహితుడికి చెందిన కోళ్ల ఫారమ్‌కు నిప్పుపెట్టారు. షాజహాన్‌ను అరెస్టు చేయాలని మహిళలు ఆయన ఇంటి ముందు ఆందోళనలకు దిగారు.

**బీజేపీ ఆందోళనలు**

బాధిత మహిళలకు మద్దతుగా బెంగాల్ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. సందేశ్‌ఖాలీలో రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ నేతృత్వంలో బీజేపీ చేపట్టిన నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు, నిరసనకారుల మధ్య జరిగిన ఘర్షణలో మజుందార్‌కు గాయాలయ్యాయి. సందేశ్‌ఖాలీ సహా చుట్టుపక్కల గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 144ను అమలు చేసింది. బాధిత మహిళలను కలిసేందుకు సందేశ్‌ఖాలీ వెళుతున్న సుకాంత మజుందార్‌ను పోలీసులు అడ్డుకున్నారు. విలేకరులతో మాట్లాడేందుకు కారుపైకి ఎక్కిన సుకాంతను పోలీసులు చుట్టుముట్టిన క్రమంలో ఆయన కిందపడి గాయాలు కావడంతో, వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు.మరోవైపు బీజేపీ మహిళా మోర్చా సందేశ్‌ఖాలీ ఘటనలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించింది. మమత సర్కారు ను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ బీజేపీ మహిళామోర్చా నిరసన తెలిపింది

**గవర్నర్ బోస్ పరామర్శ**

ఫిబ్రవరి 12న ఆందోళనలు జరుగుతున్న సందేశ్‌ఖాలీ ప్రాంతాన్ని రాష్ట్ర గవర్నర్ సి.వి.ఆనంద బోస్ సందర్శించారు. బాధిత మహిళలతో మాట్లాడారు. 'రవీంద్రనాథ్ టాగూర్ పుట్టిన నేలపై ఇలాంటి ఘటనలను ఊహించలేదు. వేధింపులకు పాల్పడింది ఎవరో బాధిత మహిళలకు తెలుసు. చాలా దారుణమైన అంశాల గురించి నేను విన్నాను. అవి నాగరిక సమాజానికి సిగ్గుచేటు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వంతో పోరాడతా. నేరగాళ్లకు శిక్ష పడేలా చూసేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తా' అని గవర్నర్ ప్రకటించారు. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి మమత దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ వివరణ కోరుతానని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఆయన చేతికి రాఖీలు కట్టారు. బాధితులను కలిసే ముందు సీనియర్ పోలీసు అధికారులతో సమావేశమై గవర్నర్ పరిస్థితిని సమీక్షించారు. సందేశ్‌ఖాలీ ప్రాంతంలో చట్టాన్ని అమలు పరిచేవారు గూండాలతో చేతులు కలిపారని కేంద్ర హోంశాఖకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. సందేశ్‌ఖాలీ ఘటనలపై ఫిబ్రవరి 15న పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ అట్టుడికింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించాలంటూ బీజేపీ నిరసన చేపట్టింది. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. అధికార పక్షం ఈ అంశంపై చర్చకు అనుమతించ లేదు. ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని



చీపుర్లు, కర్రలతో తిరగబడ్డ జనం





గాయపడ్డ సుకాంత మజుందార్

ప్రతిపక్ష నేత సువేందు అధికారి డిమాండ్ చేశారు. సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు పోలీసు యంత్రాంగం, అధికార పార్టీ ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. సభలో ఆందోళనకు దిగిన సువేందు అధికారి సహా ఆరుగురు బీజేపీ ఎమ్మెల్యేలను ప్రస్తుత సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతర బీజేపీ ఎమ్మెల్యేలు సందేశ్‌ఖాలీని సందర్శించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

**ఎదురుదాడే మమత సమాధానం**

మమతా బెనర్జీ తాను ఒక మహిళను అనే విషయాన్ని మరచిపోయినట్లున్నారు. తన పాలనలో సాటి మహిళలకు అన్యాయం జరుగుతుంటే న్యాయం చేయడం వదిలేసి రాజకీయాలకే ప్రాధాన్యం ఇవ్వడం శోచనీయం. సందేశ్‌ఖాలీలో ప్రతిపక్షం ఆందోళనలను ప్రేరేపిస్తోందని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ మీద తన అక్కసును వెళ్లగక్కారు. 'సందేశ్‌ఖాలీలో అరెస్సెస్‌కు మూలాలున్నాయి. 7, 8 సంవత్సరాల క్రితం అక్కడ అల్లర్లు చెలరేగాయి. రాష్ట్ర మహిళా కమిషన్‌ను పంపాం. శాంతిని నెలకొల్పేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే 17మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక పోలీసు బృందం ఇంటింటికీ వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తున్నది. వాటిని పరిశీలిస్తాం' అని ప్రకటించారు. మరోవైపు బీజేపీని ఎదుర్కొనేందుకు వీధుల్లోకి రావాలని టీఎంసీ ప్రధాన కార్యదర్శి, మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**రాష్ట్రపతి పాలనకు సిఫార్సు**


సందేశ్‌ఖాలి దురాగతాలు వెలుగులోకి రావడంతో జాతీ షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ), జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) ఆ ప్రాంతాన్ని సందర్శించాయి. బాధిత మహిళలు, ఆందోళనాకారులతో మాట్లాడాయి. జాతీయ మహిళా కమిషన్ కలవరపరిచే సాక్ష్యాలను సేకరించింది. పోలీసులు, తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు కలిసి శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేశారని బాధితులు తమ వద్ద వాపోయినట్లు ఎన్‌సీడబ్ల్యూ ఓ ప్రకటనలో తెలిపింది. బాధిత మహిళల ఫిర్యాదులను నమోదు చేయకుండా, వారి బంధువులపైనే పోలీసులు కేసులు పెట్టారని



సందేశ్‌ఖాలీలో బాధితులను పరామర్శిస్తున్న గవర్నర్

జాతీయ మహిళా కమిషన్ గుర్తించింది. ఆ సమయంలో స్థానిక పోలీసు అధికారులు ప్రదర్శించిన వైఖరిపై ఎన్‌సీడబ్ల్యూ సభ్యురాలు డెలినా ఖోంగ్‌డుప్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. పోలీస్ డైరెక్టర్ జనరల్ సహకరించడానికి నిరాకరించారని, ఎస్కార్ట్ లేదా సహాయం అందించడంలో పోలీసు సూపరింటెండెంట్ విఫలమయ్యారని ఆరోపించింది.

సందేశ్‌ఖాలీ ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి వెళ్లిన జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ) ప్రతినిధి బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన నివేదికను అందచేసింది. షెడ్యూల్డ్ కులాల హక్కులను కాపాడేందుకు ఆర్టికల్ 338 ప్రకారం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని నివేదిక సిఫారసు చేసింది. అక్కడ దారుణమైన పరిస్థితులు ఉన్నాయిని ఎన్‌సిఎస్‌సి ఛైర్మన్ అరుణ్ హల్దర్ మీడియాకు తెలిపారు.

సందేశ్‌ఖాలీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఆ ఘటనపై దర్యాప్తు చేసేందుకు కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవి నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ప్రతిమా భౌమిక్, సునీతా దుగ్గల్, కవితా పటీదార్, సంగీత యాదవ్, బ్రిజ్‌లాల్ సభ్యులుగా గల బృందాన్ని రాంపూర్ గ్రామం దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. తాము నలుగురం మాత్రమే అక్కడికి వెళ్లి వస్తామని చెప్పినా పోలీసులు అంగీకరించలేదని అన్నపూర్ణాదేవి తెలిపారు. ఆ రాష్ట్రంలో మహిళలపై లైంగిక వేధింపులు, హింస హృదయవిదారకంగా ఉన్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆందోళన వ్యక్తంచేశారు.


మమతా బెనర్జీ


షాజహాన్ షేక్

**పోలీసుల విచిత్ర వాదన**

సందేశ్‌ఖాలీ ప్రాంతంలో విచారణలు జరిపించామని, లైంగిక వేధింపులు జరిగినట్లు ఒక్క మహిళ కూడా ఫిర్యాదు చేయలేదని రాష్ట్ర పోలీసులు వాదిస్తున్నారు. 'రాష్ట్ర మహిళా కమిషన్, పదిమంది నిజనిర్ధారణ బృందం, జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించిన విచారణలో మహిళలను టీఎంసీ నాయకులు లైంగికంగా వేధించినట్లు ఒక్క మహిళ కూడా ఫిర్యాదు చేయలేదు' అని రాష్ట్ర పోలీసులు ట్విటర్‌లో పోస్ట్ చేశారు. జాతీయ మహిళా కమిషన్ పర్యటన తర్వాత సందేశ్‌ఖాలీకి చెందిన వ్యక్తుల నుండి తమకు నాలుగు ఫిర్యాదులు మాత్రమే అందాయని ఆ రాష్ట్ర పోలీసులు తెలిపారు. ఈ ఫిర్యాదులలో ఏదీ అత్యాచారం లేదా లైంగిక వేధింపుల సంఘటనలను ప్రస్తావించలేదని చెప్పారు.

**సుప్రీంకోర్టులో పిల్**

సందేశ్‌ఖాలీ వ్యవహారంపై న్యాయవాది అలోక్ శ్రీవాస్తవ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. సిట్ లేదా సీబీఐతో దర్యాప్తు చేయించాలని, బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించి, బాధ్యులైన పోలీసులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. ఈ వ్యాజ్యం విచారణ అంశాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పేర్కొన్నారు. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని కలకత్తా హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. సందేశ్‌ఖాలీలో 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞల ఉత్తర్వులను పక్కన పెట్టింది. 'జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్' సైతం ఈ ఘటనలను సుమోటోగా స్వీకరించింది. ఈ నేపథ్యంలోనే టీఎంసీ స్థానిక నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, నటి మిమి చక్రవర్తి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మరోపక్క ఇలాంటి తరుణంలో టీఎంసీ ఎంపీ, నటి నుస్రత్ జహాన్ భర్త యశ్‌దాస్ గుప్తాతో కలిసి ప్రేమికుల రోజును పురస్కరించుకుని ఫొటోలు దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేవారు. దీన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# సేవాభారతి ఆధ్వర్యంలో సూర్యనమస్కార యజ్ఞం






**కొత్తగూడెం:** సేవాభారతి – వివేకానంద యవకేంద్రం ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా ప్రకాశం స్టేడియం మైదానంలో ఫిబ్రవరి 16వ తేదీన విద్యార్థులు సామూహిక సూర్యనమస్కార యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సేవాభారతి –కొత్తగూడెం అధ్యక్షులు సరంజన్ కుమార్ అగర్వాల్, ముఖ్యఅతిథిగా సింగరేణి జనరల్ మేనేజరు పర్సనల్ కె.బసవయ్య, విశిష్ట అతిథిగా డా॥ కృష్ణచైతన్య, ముఖ్య వక్త ఖమ్మం విభాగ్ కో ఆర్డినేటర్ రామచంద్రరావు పాల్గొన్నారు. ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవాలని, వ్యాయామం నిత్యకత్యంగా చేయాలని, సూర్యనమస్కారాలద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చుని, సూర్యుని ద్వారానే సమస్త జీవరాసులకు ఆహారం లభిస్తుందని, సూర్యుని ద్వార డి విటమిన్ లభిస్తుందని అందుకే సూర్యనమ స్కారాలు చేయాలని వక్తలు పేర్కొన్నారు. సేవాభారతి ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం





**భాగ్యనగర్ :** వసంతపంచమి సందర్భంగా విముక్త సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నెరెడ్‌మెట్‌లోని సంచార జాతుల సేవాభవనంలో సంచారా జాతులకు చెందిన ఎనిమిది కులాలకి చెందిన 250 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా అప్పాలప్రసాద్ (సామాజిక సమరసత వేదిక కన్వీనర్) విచ్చేసి విద్యార్థులకు దేశభక్తి గూర్చి సందేశాన్ని ఇచ్చారు.

ఈ కార్యక్రంలో శ్రీ సువీర్ జీ ప్రాంత సంచార తెగల ప్రముఖ్ పాల్గొన్నారు





**సంగారెడ్డి:** ఫిబ్రవరి 15వ తేదీన సదాశివపేట దళితవాడలో జరిగిన అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమం



# 'జ్ఞానవాపి' న

**శతాబ్దాల హిందూ ధర్మంలో దేవాలయాలకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. అవి దేశ ఔన్నత్యానికి, సాంస్కృతిక జీవనానికి ప్రతీకలుగా విరాజిల్లాయి. ఆర్థిక పరిపుష్టిగల కేంద్రాలుగా వినుతికెక్కాయి. భారతీయ సౌహార్ద్ర, స్నేహ వాతావరణానికి కీర్తికేతనాలుగా ప్రపంచం నలుమూలల తమదైన ముద్రను వేశాయనడం అతిశయోక్తి కాదు. కాలక్రమంలో కొన్ని సంచార జాతుల, తండారి పిండారి దళాల ముష్కరులు దేవాలయాలపై దాడులు చేశారు. అలాంటి చరిత్ర శకలాల మధ్య వెలుగుచూసిన సత్యమే-'జ్ఞానవాపి'!**

చరిత్రను పరిశీలిస్తే... నాలుగైదు శతాబ్దాల మధ్య కాలంలో కాశీ విశ్వనాథ ఆలయ నిర్మాణం జరిగినట్టు తెలుస్తోంది. విక్రమాదిత్యుడు ఈ ఆలయాన్ని నిర్మించాడు. అపారమైన భక్తిభావాలు, ధనరాశులతో విలసిల్లుతున్న ఈ కర్మభూమిపై దుష్టుల కన్నుపడింది. సుమారు నాలుగు వేల ఏళ్ల కిందట ప్రప్రథమంగా భారతదేశంపై పర్షియా దేశపు రాణి సెమిరా మిస్ దండెత్తి వచ్చింది. ఆ దాడులు, దోపిడీలు ఆంగ్లేయుల వరకు కొనసాగాయి. 1194లో మహ్మద్ ఘోరీ సైన్యాధిపతి కుతుబుద్దీన్ ఐబక్ కన్నౌజ్ రాజును ఓడించి, విశ్వనాథ ఆలయాన్ని కూల్చివేసినట్టు చరిత్ర చెబుతోంది. స్వదేశీ రాజులు 1211లో దానిని పునరుద్ధరించగా, సికందర్ లోధీ హయాంలో (1489-1517 సంవత్సరాల మధ్యకాలంలో ) మళ్లీ కూల్చివేశారు. కొన్నేళ్ల తర్వాత 1585లో పునర్నిర్మించారు. ఈ నిర్మాణ పర్యవేక్షణ బాధ్యతను రాజా తోడర్మల్ దక్షిణ భారత దేశానికి చెందిన నిపుణుడు నారాయణ భట్‌కు అప్పగించినట్లు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా తన రికార్డులో రాసింది. ఔరంగజేబు మొఘల్ సింహాసనాన్ని అధిష్ఠించిన తర్వాత 1669లో ఆలయాన్ని కూల్చేశాడని అప్పటి చరిత్రకారుల్లో ఒకరైన సకీ ముస్తయిద్ ఖాన్ తన 'మాసిర్-ఎ-ఆలమ్‌గిరి'లో రాశాడు. అప్పుడే విశ్వనాథుడి ఆలయంపై మసీదు నిర్మించారని చరిత్రకారుల కథనం. అదే ప్రస్తుత జ్ఞానవాపి మసీదు!

సాధారణంగా మసీదుల్లో హిందూ ఆలయాలకు సంబంధించిన శిల్పకళ కనిపించదు. కానీ, విశ్వనాథ ఆలయం దక్షిణపు గోడపై రాతి శిలాతోరణాలు స్పష్టంగా కనిపిస్తాయి. విశ్వనాథ ఆలయానికి పూర్వ వైభవం తేవాలని 1742 ప్రాంతంలో ప్రయత్నాలు జరిగినా, నాటి నవాబుల వల్ల అది సాధ్యం కాలేదు. చివరకు మరాఠా సుబేదార్ మల్హార్ రావు హోల్కర్ కోడలు అహల్యాబాయ్ హోల్కర్ హయాంలో ఆ ప్రయత్నాలు ఫలించాయి. అలా కట్టిందే నేటి ఆలయం.

**31 ఏళ్ల కిందటి వివాదం**

సుమారు 32 ఏళ్ల కిందట 'జ్ఞానవాపి' మందిరం వివాదం మొదలైంది. విశ్వనాథుని ఆలయం కూల్చిమసీదు కట్టారని ఆరోపిస్తూ హిందువులు ఆందోళనలు, నిరసనలు, న్యాయ పోరాటాలకు దిగారు. అక్టోబర్ 15, 1991న మందిరంలో పూజలకు అనుమతి కోరుతూ వారణాసి సివిల్ కోర్టులో స్థానిక పూజారులు పిటిషన్ దాఖలు చేశారు. ఔరంగజేబు ఆదేశాల మేరకు ఆయన అనుయాయులు, సిబ్బంది విశ్వనాథ దేవాలయంలో కొంత భాగాన్ని కూల్చి అధికారులు మసీదును నిర్మించారని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. 1997లో జూన్‌లో విచారణకు చేపట్టిన న్యాయస్థానం, ఈ కేసు 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి వ్యతిరేకంగా ఉందని పేర్కొంటూ, జులై 17న ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిపై హిందూముస్లిం వర్గాలు రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేయగా, వారి అభ్యంతరాలను పరిశీలించేందుకు జిల్లా జడ్జి1998 సెప్టెంబర్ 28న అంగీకరించారు. అయితే, కోర్టు పునఃపరిశీలన నిర్ణయం ప్రార్థనా స్థలాల చట్టానికి వ్యతిరేకంగా ఉందని, మసీదు ప్రాంగణంలో విగ్రహాల విషయమై విచారణే అవసరం లేదని, దీనిపై కొంతమంది చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆలయాన్ని కూల్చి మసీదు కట్టలేదని, మసీదుకు సంబంధించిన స్థలం సహ మిగిలిన ఆస్తులు పూర్తిగా వక్ఫ్ బోర్డుకు చెందుతాయని పేర్కొంది. ఈ దృష్ట్యా సిటీ కోర్టు ఈ కేసును విచారించకూడదని ఆ కమిటీ వాదించింది. దీంతో 1998 అక్టోబర్‌లో ఈ తతంగమంతా హైకోర్టు పరిధిలోకి వెళ్లింది.

**అయోధ్యపై తీర్పు**

అయోధ్యలోని వివాదాస్పద స్థలం హిందువులకే దక్కుతుందని 2019 నవంబరులో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి కేవలం అయోధ్య ఒక్కటే మినహాయింపు అని పేర్కొంది. అయోధ్యపై అంతిమ తీర్పు వచ్చిన సరిగ్గా నెల రోజులకు వారణాసి సివిల్ కోర్టులో విజయశంకర్ రస్తోగి అనే న్యాయవాది ఓ కొత్త పిటిషన్ వేశారు. విశ్వనాథుని ప్రతినిధిగా తాను ఈ పిటిషన్ వేస్తున్నట్టు, స్వామి వారి వాదననే తాను వినిపిస్తున్నానని పేర్కొన్నారు. అయోధ్యలో మాదిరిగా ఇక్కడ కూడా పురావస్తు శాఖ సర్వే చేయాలని కోర్టుకు విన్నవించారు. ఇది జరిగిన రెండు నెలలకు (2020 ఫిబ్రవరి) 1991లో కేసు దాఖలు చేసిన వారంతా వారణాసి సివిల్ కోర్టుకు వెళ్లి, 1998 అక్టోబరులో నిలిపివేసిన కేసును విచారించాలని కోరారు. కోర్టు ఇచ్చిన ఏ స్టే ఆర్డర్ అయినా ఆరు నెలలకు పునఃపరిశీలనకు అర్హమైందన్న 2018 సుప్రీం కోర్టు తీర్పుననుసరించి తమ కోరిక సరైందేనని వారు అందులో ప్రస్తావించారు. దీనిని మసీదు కమిటీ వ్యతిరేకించింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టు స్టే విధించి, తీర్పును 2020 మార్చి 14కు వాయిదా వేసింది.

**1991 ప్రార్థనా స్థలాల చట్టంపై సుప్రీం కోర్టులో పిటిషన్**

అసలు 1991 ప్రార్థనా స్థలాల చట్టం అన్యాయమంటూ 2021 మార్చిలో సుప్రీం కోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ఈ చట్టం, దేశంలోని హిందూ, జైన, బౌద్ధ ఆలయాలను కూల్చివేతలను సమర్థిస్తోందని, అసలు ఈ చట్టమే అన్యాయమని, దీనిని రద్దు చేయాలని బీజేపీ నేత, ప్రముఖ న్యాయవాది అశ్విన్ ఉపాధ్యాయ కొత్త వాదన తెరపైకి తెచ్చారు. ఈ చట్టాన్ని రద్దు చేస్తే ఆలయాలపై దాడులు, కూల్చివేతలతో దెబ్బతిన్న భక్తుల మనో భావాలు కుదుట పడతాయని, అదే సమయంలో కోల్పోయిన మందిరాలు తిరిగి వారికి దక్కుతాయని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనికి కొనసాగింపుగా... బీజేపీ మరో నేత సుబ్రహ్మణ్య స్వామి, 1991 ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగ విరుద్ధమైందంటూ ప్రత్యేక పిటిషన్ దాఖలు చేశారు. వీరిద్దరి పిటిషన్ల మేరకు సుప్రీం కోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బాబ్డే, ఏఎస్ బోపన్నల ద్విసభ్య ధర్మాసనం 2021

జి.కృష్ణమూర్తి, సీనియర్ జర్నలిస్ట్




# వోదయం..!

మార్చి 12న భారత హోం, న్యాయశాఖలకు నోటీసులు పంపుతూ వాటి అభిప్రాయాలను కోరింది. మరోవంక, జ్ఞానవాపి పరిసర ప్రాంతాల్లో అత్యాధునిక పరికరాల్లో సర్వే చేసేలా వారణాసి సివిల్ కోర్టు జడ్జి అషితోష్ తివారి ఆ మరుసటి నెల 8న భారత పురావస్తు శాఖకు ఆదేశాలు జారీ చేశారు. సర్వే బృందంలో పురావస్తు శాఖ ప్రతినిధితో పాటు హిందూ ముస్లింల నుండి ఇద్దరేసి సభ్యులుగా ఉండాలని సూచించారు. ఈ అయిదుగురిపై ఒక పరిశీలకుడిని కోర్టు నియమించింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తూ ఆ మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించడంతొ 2021 సెప్టెంబరు 9న సర్వే పై స్టే విధించింది. 2023 జూలై 25న ఈ వివాదంపై దాఖలపై అన్ని పిటిషన్‌ల వాదనలను పరిగణలోకి తీసుకున్న అలహాబాద్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పాడియా... దీనిపై అంతిమ తీర్పును 2023 అగస్టుకు వాయిదా వేశారు.

జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలోని శృంగారగౌరి మాత, గణపతి, హనుమాన్‌లకు పూజలు చేస్తామంటూ మహిళలు 2023 ఆగస్టులో వారణాసి వారణాసి డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. ఆలయాన్ని కూల్చి మసీదు నిర్మించారని హిందువుల తరపు న్యాయవాది మదన్ మోహన్ యాదవ్ వాదించారు. కాగా, మసీదు ప్రాంగణంలో విగ్రహాల విషయమై విచారణే అవసరం లేదని, దీనిపై కొంతమంది చేస్తున్న ఆరోపణలు సత్యదూరమని అంజుమన్ ఇంతెజామియా కమిటీ అఫిడవిట్ దాఖలు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక కమిటీ అక్కడ వీడియో సర్వేకు ఆదేశించింది. దీంతో మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దానిని కొట్టి వేసింది. సర్వే ప్రారంభించాలని భారత పురావస్తు శాఖను ఆదేశించింది. ఆ మేరకు పురవాస్తు శాఖ సర్వే నివేదికను డిసెంబర్ 2023 కోర్టుకు సమర్పించింది. ఆ నివేదికను బహిర్గతం చేయాలని 11 మంది కక్షిదారులు కోరడంతో కోర్టు ఆ సర్వే నివేదికను వారికి అందిస్తూ, దానిని దీనిని లీక్ చేయకూడదని అఫిడవిట్ తీసుకొంది.

**జ్ఞానవాపిలో పూజలకు అనుమతి**

మసీదు నేలమాళిగలోని శివాలయం ప్రాంతంలో పూజలు చేసే హక్కు హిందువులకు ఉందంటూ వారణాసి జిల్లా న్యాయమూర్తి డాక్టర్ అజయ్ కృష్ణ విశ్వేష్ తమ కీలక తీర్పులో వెల్లడించారు. ఈ పూజలు క్రమం తప్పకుండా జరుగుతాయని పూజ చేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. జనవరి 31, రాత్రి పూజలు పునఃప్రారంభ మయ్యాయి. ఇదిలావుండగా, తీర్పునకు వ్యతిరేకంగా అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో ఫిబ్రవరి 1, 2024న పిటిషన్ దాఖలు చేసింది.



జ్ఞానవాపి పూజలో యోగి ఆదిత్యనాథ్

జ్ఞానవాపి మసీదు సముదాయంలో గతంలో హిందూ పెద్ద దేవాలయం ఉండేదని ఆర్కియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండి హయా(ఏఎస్ఐ) నివేదిక వెల్లడించిన నేపథ్యంలో.. ఆ స్థలాన్ని హిందువులకు అప్పగించాలని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, హిందూ మహాసభ అధ్యక్షుడు స్వామి చక్రపాణి మహారాజ్ ముస్లింలను డిమాండ్ చేశారు. 'జ్ఞానవాపిలో ఆలయం ఉన్నట్టు అన్ని ఆధారాలూ బయటపడ్డాయి... ఆ స్థలాన్ని హిందువులకు అప్పగించాలని ముస్లిం సోదరులను కోరుతున్నా' అని గిరిరాజ్ సింగ్ అన్నారు.

అయోధ్యలానే హిందువులకు అత్యంత పవిత్ర స్థలాలైన మధుర, జ్ఞానవాపిలను ముస్లింలు గౌరవంగా అప్పగించాలని ప్రముఖ పురావస్తువేత్త కేకే మహమ్మద్ అభిప్రాయపడ్డారు. రాముడు, శివుడు, శ్రీ కృష్ణుడి దేవాలయాలు ఉన్న ప్రాంతాలతో హిందువులకు భావోద్వేగాలు ఉంటాయని, ఆయా ప్రాంతాలతో ముస్లింలకు పెద్దగా సెంటిమెంట్ ఉండదని అంటూ, అందుకే వాటిని పవిత్ర ప్రాంతాలుగా చూసుకునే హిందువులకు ఇచ్చేయడమే ఈ సమస్యకు పరిష్కారమని పేర్కొన్నారు. అయోధ్యలోని రాముడి గుడి నిర్మాణం, బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు పూర్తయిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా, అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత తరువాత నిజనిర్ధారణకు ఆ ప్రాంతాన్ని అధ్యయనం చేసిన భారత పురావస్తు శాఖ బృందంలో కేకే ముహమ్మద్ కూడా సభ్యుడిగా ఉన్నారు (అయితే బాబ్రీ మసీదు కూల్చివేయడం ఒక పురావస్తు శాస్త్రవేత్తగా తనను ఎంతగానో దిగ్భ్రాంతి కలిగించిందని పేర్కొన్నారు)..

**జ్ఞానవాపిలో యోగి పూజలు**

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ నెల 12న కాశీలోని జ్ఞానవాపి ప్రాంగణాన్ని సందర్శించారు. 'వ్యాస్ కా టెహకానా'కు ప్రత్యేక పూజలు జరిపారు. సీల్ చేసిన మసీదు బేస్‌మెంట్ ప్రాంతంలోని హిందూ దేవతల విగ్రహాలకు పూజలు నిర్వహించుకోవచ్చన్న న్యాయస్థానం తీర్పుతో వారణాసి సందర్శించి విశ్వేశ్వరుడిని కూడా దర్శించుకున్నారు. ★



# రైతుల

**రెండేళ్ల తర్వాత రైతులు మళ్లీ ఉద్యమబాట పట్టారు. కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)కు చట్టబద్ధత కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో పాటు ఇతర అంశాలపైనా ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన రైతులు దాదాపు 200 యూనియన్లతో దేశ రాజధాని ఢిల్లీపైన దండయాత్రకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం చండీగఢ్‌లో రైతు నాయకులతో చర్చలకు వచ్చింది. నాలుగు దఫాలుగా సాగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. ఎంఎస్పీపై రాజీ ప్రసక్తిలేదని ప్రభుత్వం నుంచి తమకు స్పష్టమైన హామీ లభించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని రైతు నేతలు హెచ్చరిస్తున్నారు. అయితే రైతు ఉద్యమం మళ్లీ గతంలోని ఆరోపణలనే ఎదుర్కొంటున్నది. అది ఖలిస్తానీవాదుల అల్లరనే చాలామంది అభిప్రాయపడుతున్నారు.**

కనీస మద్దతు ధర అనేది ప్రభుత్వాల వ్యవసాయ ధరల నిర్ణయ విధానంలో భాగం. ప్రొఫెసర్ స్వామినాథన్ నేతృత్వంలో ఇద్దరు పూర్తికాల సభ్యులు, నలుగురు తాత్కాలిక సభ్యులతో కూడిన నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ (ఎన్సీఎఫ్) బృందం పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని సిఫారు చేసింది. రైతుల పట్ల తీవ్రమైన సానుభూతిని ప్రదర్శిస్తూ అనేక ప్రతిపాదనలు చేసింది. డిసెంబరు 2004 నుంచి అక్టోబరు 2006 మధ్య మొత్తం 1946 పేజీలతో ఐదు నివేదికలు సమర్పించింది. స్వామినాథన్ కమిషన్ ఎక్కడా కూడా రైతు నేతలు చెబుతున్నట్టు ఎంఎస్పీకి చట్టబద్ధత, లేదా దాని లెక్కింపునకు ఫార్ములా అన్న అంశాన్ని ప్రతిపాదించ లేదు. ఎంఎస్పీ అనేది వెయిడ్ ఏవరేజ్ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ కంటే 50 శాతం అధికంగా ఉండాలని మాత్రమే సూచించింది.

**అమలు చేయటం కష్టమే**

రైతులు కోరుతున్న విధంగా కనీస మద్దతు ధర (ఎంఎస్ పి)కు చట్టబద్ధత, అమలు కష్టమని నిపుణుల అభిప్రాయం. కారణం- ఆర్థికరంగంపైన అది చూపించే ప్రభావం. ఇంకా అన్ని పంటలకు ఒకే విధానం అమలు చేయటం అసంబద్ధం కూడా. ఎంఎస్పీ గ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలంటే, ప్రభుత్వం ఏటా రూ. 17లక్షల కోట్ల అదనపు వ్యయాన్ని భరించవలసి వస్తుందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది సాధ్యం కాదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వం గనక ఎంఎస్పీ ప్రకటించిన 23 పంటలను మొత్తం కొనేసినట్టయితే అనేక అంశాల పైన దాని ప్రభావం ఉంటుందని క్రిసిల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ అండ్ ఎనలటిక్స్ డైరక్టర్-రీసెర్చి పుషాన్ శర్మ పేర్కొన్నారు. 'కనీస మద్దతు ధర కంటే తక్కువగా మండీలలో ట్రేడ్ అయ్యే పంటలను మాత్రమే ప్రభుత్వం ప్రొక్యూర్ చేసినా, మా లెక్కల ప్రకారం, ప్రభుత్వం ఈ వ్యవసాయ సంవత్సరంలో (2023)లో 6లక్షల కోట్ల వర్కింగ్ కేపిటల్ అవసరం అవుతుంది. మొత్తం 23 పంటల్లో 16 పంటల్ని, మొత్తం ఉత్పత్తి అయ్యే పంటల్లో 90 శాతం ఉత్పత్తిని ఏజెన్సీ పరిగణనలోకి తీసుకుంది' అని ఆయన వివరించారు. కనీస మద్దతు ధరకు, మండీ ధరలకు మధ్య వ్యత్యాసం రూ 21వేల కోట్లుగా అంచనా వేసినట్టు చెప్పారు. కనీస మద్దతు ధర కంటే ధరలు తక్కువ స్థాయికి చేరినప్పుడు రైతులకు ఆర్థిక సాయం అందించటం, తమకు నచ్చిన పంటలను సాగు చేసే అవకాశాన్ని ఇవ్వటం అనేది రైతుల డిమాండ్.

'ఎంఎస్పీ ఆదర్శవంతమైన మద్దతు ధర గానీ అది మొదటి ఎంపిక కాదు. అది చివరికి ఎంచుకోవలసిన అంశం. కానీ ఏటా అది పెరుగుతూ రావటం వల్ల కాలగమనంలో అది మొదటి అంశమై పోయింది' అన్నారు బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఎకనమిస్ట్ మదన్ సబ్నావిస్. ధాన్యం, గోధుమలను ఏటా ప్రొక్యూర్ చేయటం సాధ్యం అవుతుంది గానీ ఇతర పంటలకు సాధ్యం కాదు. 'ఎంఎస్పీని ఒక చట్టంగా చేస్తే, ప్రభుత్వం తన ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా దాన్ని అమలు చేయటానికి ఏటా కొంత మొత్తాన్ని పక్కన ఉంచుకోవలసి వస్తుంది. వేతనాలు, పెన్షన్ల మాదిరిగా" అన్నారు ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చి సీనియర్ డైరక్టర్, ప్రిన్సిపల్ ఎకనమిస్ట్ సునీల్ సిన్హా. వ్యవసాయం అనేది తగినంత ప్రతిఫలాన్ని అందించకపోవటంతో, ఎంఎస్పీని చర్చల ద్వారా నిర్ధారించవలసిన పరిస్థితి అన్నారు.

కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ (సీఏసీపీ) సంస్థల ప్రతిపాదనల ఆధారంగా ప్రభుత్వం కనీసమద్దతు ధరను ప్రకటిస్తుంది. 2018-19 సంవత్సరం కేంద్ర బడ్జెట్లో సగటు ఉత్పత్తి ధర కంటే 50 శాతం అధికంగా కనీస మద్దతు ధరగా నిర్ణయిస్తున్నట్టు పేర్కొన్నారు. 'ప్రస్తుతం ఆహార ధాన్యాల సేకరణ 2014-15లో 761.40 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2022-23 నాటికి 1062.69 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. 16 మిలియన్ల కంటే ఎక్కువ మంది రైతులు దీని వల్ల లబ్ధి పొందుతున్నారు. ఆహారధాన్యాల సేకరణకు అయ్యే ఖర్చు రూ. 1.06 లక్షల కోట్ల నుంచి రూ. 2.28 లక్షల కోట్లకు పెరిగింది' అని లోక్‌సభలో వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ప్రకటించారు. ప్రస్తుతం 22 పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించారు.

**ఆందోళనలలో తేడా ఏమిటి?**

1. 2020 లో రైతుల ఆందోళన మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా సాగింది. దానిని కేంద్ర ప్రభుత్వం ఏడాది తర్వాత 2021లో తొలగించింది. అవి ఫార్మర్స్ ప్రొడ్యూస్ ట్రేడ్ అండ్ కామర్స్ (ప్రమోషన్ అండ్ ఫెసిలిటేషన్) యాక్ట్, ది ఫార్మర్స్ (ఎంపవర్‌మెంట్ అండ్ ప్రొటెక్షన్) అగ్రిమెంట్ ఆఫ్ ప్రైస్ ఎస్యూరెన్స్ అండ్ ఫార్మ్ సర్వీసెస్ యాక్ట్, మూడోది.. ది ఎస్సెన్షియల్ కమోడిటీస్ (ఎమెండ్‌మెంట్) యాక్ట్. ఇప్పుడు ఢిల్లీ చలో ఆందోళన.. అన్ని పంటలకు కనీసమద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, రైతులకు రుణహామీ, పెన్షన్ సదుపాయాలు కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ ఫార్ములాను అమలు చేయాలని, 2020లో ఆందోళనల సందర్భంగా రైతులపై పెట్టిన కేసులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే



**డాక్టర్ పార్థసారథి చిరువోలు**
సీనియర్ జర్నలిస్ట్



# పేరిట మరో రగడ

లఖింపూర్ హింసలో బాధితులకు న్యాయం చేయాలని, 2013 భూస్వాధీన చట్టాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని, 2020-21 ఆందోళనల్లో మృత్యువాత పడిన రైతులకు పరిహారం అందించాలని కూడా కోరుతున్నారు.

2.2020 ఆందోళనలకు భారతీయకిసాన్ యూనియన్, సంయుక్త కిసాన్ మోర్చాలు నాయకత్వం వహించాయి. ఢిల్లీ చలో ఆందోళన వివిధ యూనియన్ల ఆధ్వర్యంలో సాగుతోంది. యూనియన్ల స్వరూపంలో చాలా మార్పులు వచ్చాయి. ప్రస్తుతం సంయుక్త్ కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చాలు ఇప్పటి ఆందోళనను ముందుండి నడిపిస్తున్నాయి.

3.రాకేష్ తికాయిత్, గుర్నామ్ సింగ్ చారుని, 2020 రైతుల ఆందోళనల్లో ప్రముఖ పాత్ర పోషించారు.ఇప్పుడు సంయుక్త్ కిసాన్ మోర్చా (రాజకీయేతర) కు చెందిన జగ్జీత్ సింగ్ దల్లేవాల్, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ జనరల్ సెక్రటరీ శర్వాన్ సింగ్ పాంథర్ నాయకత్వ బాధ్యతలు చూస్తున్నారు.

4. అప్పట్లో ఆందోళన చేసిన రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయటానికి ప్రభుత్వం అంగీకరించింది. కానీ కనీస మద్దతు ధరకు చట్టబద్ధతకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వలేదు. కానీ ఈ ధఫా ఢిల్లీ చలో ఆందోళనకు ముందే ఈ అంశం మీద చర్చించటానికి కేంద్రం సిద్ధమైంది.

5. 2020లో రైతులను ఢిల్లీ చేరటానికి అనుమతించారు. ఈ సారి అధికార యంత్రాంగం కఠినమైన నియంత్రణ చర్యలు చేపట్టింది.రోడ్లమీద బార్బ్ డ్ వైర్లు, సిమ్మెంట్ బారికేడ్లు, మేకులు ఉంచి ఢిల్లీలోకి అడుగుపెట్టటాన్ని అడ్డుకుంది. ఢిల్లీ ప్రభుత్వం 144వ సెక్షన్ విధించింది. హర్యానా ప్రభుత్వం పంజాబ్‌తో ఉన్న సరిహద్దును మూసి వేసింది. 2021 ఆందోళనలు పునరావృతం కాకుండా సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎమ్ఎస్ సర్వీసులపై నిషేధాన్ని విధించింది.

**సరిహద్దుల్లో ఉద్రిక్తత**

సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర), కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీచలో' ఆందోళనకు పిలుపు మేరకు ఢిల్లీ బయలుదేరిన పంజాబ్ రైతులను పంజాబ్ హరియాణా సరిహద్దుల్లోని శంభు, ఖానౌరి వద్ద భద్రతా సిబ్బంది నిలిపివేశారు. దాంతో బోర్డర్ పాయింట్ల దగ్గర ఆందోళన చేసే రైతులు క్యాంపులు నిర్వహిస్తున్నారు. కేంద్ర మంత్రులతో చర్చలు ముగిసేదాకా, ఢిల్లీలో అడుగు పెట్టటానికి తాము ఎలాంటి ప్రయత్నాలుచేయమని చెప్పారు.ఇంకా పంజాబ్‌లో రైలు ట్రాక్‌లపై బైఠాయించి రైళ్ల రాకపోకలను అడ్డుకున్నారు. రైతులు ఇచ్చిన భారత్ బంద్ పిలుపు నేపథ్యంలో పంజాబ్, హర్యానాల్లో పలు చోట్ల ప్రదర్శనలు నిర్వహించారు. రైతుల ఆందోళన నాలుగో రోజున, 63 ఏళ్ల జియాన్ సింగ్ మరణించారు. రైతుల ఆందోళన సాగుతున్నతీరు, దాని ఖర్చవుతున్న తీరు, ట్రాక్టర్ల స్థానంలో కోట్లాది రూపాయల విలువైన వాహనాలు అక్కడకు రావటం వంటివి చూస్తుంటే, ఈ ఆందోళనకు ఎవరు నాయకత్వం వహిస్తున్నారో సులువుగా అర్థం చేసుకోవచ్చు అని రాజస్థాన్ మంత్రి జబర్ సింగ్ ఖర్రా వ్యాఖ్యానించారు. వివాదాస్పదమైన సట్లజ్-యమున నీటి అంశాన్ని ఆయన ముందుకు తెచ్చి భారత్ జలాలు పాక్‌కి మళ్లటం గురించి ఆలోచించాలని కోరారు.

ఈ ఆందోళన నేపథ్యంలో హర్యానా పోలీసులు అనేక వీడియో క్లిప్ లను విడుదల చేశారు. శంభు సరిహద్దు ప్రాంతాల్లో రైతులు ఉద్దేశపూర్వకంగా రాళ్లు విసురుతూ, భద్రతా సిబ్బందిని రెచ్చగొడుతున్న దృశ్యాలు ఇందులో కనిపించాయి. 25 మంది భద్రతా సిబ్బంది, 18 మంది హర్యానా పోలీసులు, ఏడుగురు పారామిలటరీ ఫోర్స్ జవాన్లు ఈ ఘర్షణల్లో గాయపడినట్టు 'ఎక్స్' వేదిక ద్వారా ప్రకటించారు. హరియాణా పోలీసులు ఆందోళనకారులపైన టియర్ గ్యాస్ షెల్స్, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించి 'బలవంతపు చర్యలకు' పాల్పటంతో అనేక మంది గాయపడ్డారని రైతు నేతలు ఆరోపించారు.

**చర్చలపర్యవసానం**

పంజాబ్- హర్యానా సరిహద్దుల్లో రైతులకు, భద్రతా సిబ్బందికి మధ్య ప్రతిష్టంభన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు దఫాలుగా చర్చలు నిర్వహించింది. రైతు నేతలు కేంద్రమంత్రుల మధ్య మొదటి సమావేశం ఫిబ్రవరి 8న, రెండో సమావేశం ఫిబ్రవరి 12న, మూడో సమావేశం15న, నాలుగో సమావేశం 18న సాగాయి. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ కేంద్రప్రభుత్వ ప్రతినిధులుగా పాల్గొన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగ్వంత్ మాన్, వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. ఆందోళనను మరింత తీవ్రతరం చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చినా కూడా తమ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వంతో ఈ దఫా గానీ చర్చలు విఫలమైతే హరియాణా రైతుసంఘాలన్నీ ఆందోళనలో పాల్గొంటాయని భారత కిసాన్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు గుర్నామ్ సింగ్ చారునీ పేర్కొన్నారు.

రైతు కమ్యూనిటీ నుంచి లభించే మద్దతు దృష్ట్యా పంటలకు కనీస మద్దతు ధర అన్న అంశం నుంచి ఏ ప్రభుత్వం వైదొలగదు. ప్రతిపక్షాలు కూడా దీని నుంచి లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో తాము అధికారం లోకి వస్తే స్వామినాథన్ సిఫార్సుల మేరకు ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే హామీ ఇచ్చింది. రాజకీయ అంశాలను పక్కనపెడిత, సన్న,మధ్య తరమా రైతులకు వ్యవసాయం అంతగా లాభసాటి కాకపోవటం, పెట్టుబడి ఖర్చు నానాటికి పెరిగి పోవటం, మార్కెట్ శక్తులు, ప్రయివేటు ఆపరేటర్ల చేతిలో రైతులు బందీలు కావటం అనేది వాస్తవం. ప్రభుత్వం ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొని రైతు బతుకుల ముఖచిత్రాన్ని మార్చాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారు. ★



మార్చి 1న పౌరరక్షణ ఉత్సవం ప్రపంచ వ్యాప్తంగా. 3 న రక్షణ దినోత్సవం. జాతీయంగా. ఆ తర్వాత మరికొన్నాళ్లకే అంతర్జాతీయంగా మహోత్సవం. ఈ మూడు సందర్భాల్లోనూ వినిపించే పేరు... మరీ ప్రధానంగా 'రక్షణ" (8వ తేదీన ఉత్సవం వనితలకు ప్రత్యేకం. అందరి చర్చా వారి రక్షణ కోసమే). అందుకే మనం ఇప్పుడు అనుకోవాల్సిందీ, అనాల్సిందీ రెండ పదాల గురించే.

ఈ జాతీయ, అంతర్జాతీయ ఉత్సవాల వేళ ఏటా ప్రచార అంశాలు మారుతుంటాయి. మూడు ఉత్సవాల సందర్భాలూ వేర్వేరు అయినా, అంతర్లీనంగా వినిపించేదే మనో నేత్రానికి 'కనిపించేది రక్షణాంశమే!" రక్షణ అంటే – అభయమివ్వడం, కాపుదల ఉండటం. ప్రాపుగా నిలవడం, శరణాగతి కల్పించడం. సమాశ్రయం, నిర్ణయ పరికల్పనం. ఇక్కడైనా అక్కడైనా ఎక్కడైనా ఎప్పుడైనా సరే – ఆడపిల్లలు / బాలికలు, యువతులు, మధ్యవయస్కులు, వృద్ధమహిళలు వీరిలో ఎంతమందికి ఉంది పరిరక్షణ? ఇక...

ఈ సంవత్సర ప్రచారాంశం 'పురోగమనాన్ని వేగవంతం చేయడం?' అంటే– రక్షణకీ పురోగతికీ అవినాభావ సంబంధముంది. నిర్భయ వాతావరణం విస్తరిస్తేనే, వనితాలోకం పురోగామిత్వం పొందుతుంది. ఇంతకీ ఇప్పుడున్నది ఎటువంటి వాతావరణం? ఇంతటి 'రణ' సివిల్ ఇంకెక్కడి పురోగమన వేగం?



# నారీమణుల

మనసును గుర్తించి గౌరవించని చోట వర్తమానం, భవితవ్యం –రెండూ భయానకమే. కుటుంబంలో, సమాజంలో బాధ్యత వహించే ఆమెను వంకర చూపుతో చూస్తే.... ఫలితం తెలిసిందే.

ఆడశిశువుగా పుట్టినప్పటి నుంచీ బాధలు ఇప్పటికీ ఇంకా కొన్ని దేశాల్లో ఉన్నాయి. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచీ తన జీవనయానం ముగిసేవరకు నానారకాల కష్టనష్టాలు.

ఆడశిశు హత్యలు ఇంకానా? లోపల ఉండగానే చిదిమేయడమా!


చదువుకునే దశలోని అమ్మాయితో ఇంటా బయటా నానా చాకిరీ చేయించడమా?

ఉద్యోగినులకు పని ప్రదేశాలలో వేధింపులా?

పెళ్లి సమయంలో కట్నకానుకల గురించిన డిమాండ్లా?

మెట్టినింట హింస, సాధింపు. ఆఖరికి ప్రాణహరణం. వృద్ధులైన మహిళలకూ పలువిధాల బాధలు. మానసికంగా, శారీరకంగానో కూడా. ఎక్కడినుంచే కాదు – 'అయినవాళ్ల' నుంచే.

బాల్యం, యౌవనం, కౌమారం, వార్ధక్యం. ఈ



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

నాలుగు దశల్లోనూ స్త్రీకి ఎంతమేర ఉంది సంరక్షణ?

ఇదంటూ ఉంటేనే కదా– అడుగైనా, నడకైనా, పరుగైనా!

మొదట్లో మహిళా శ్రామిక దినోత్సవం. భావనా పరంపరతో సదస్సులు చికాగో, న్యూయార్క్, మరికొన్ని ప్రాంతాల్లో ఏర్పాటయ్యాయి. అమెరికాతో పాటు జర్మనీ ముందుకొచ్చింది. విస్తరణ కృషిలో అప్పట్లోనే 17 దేశాలు పాల్గొన్నాయి. ఆస్ట్రియా, డెన్మార్క్, స్విట్జర్లాండ్... ఇంకా కొన్నిచోట్ల శతాధిక సంవత్సరాల కిందటే వనితల దినోత్సవాలను నిర్వహించుకున్నారు.

అదంతా మార్చి నెలలోనే. అన్ని దేశాల్లోనూ 8 నే మహిళా దినోత్సవం అనేది పలు శాబ్దాల కిందటే నిర్ణయమైంది. అదీ శతాధికమే మరి. ఐక్యరాజ్యసమితికి చెందిన సర్వప్రతినిధి సభా ఆనాడే ప్రకటించింది.

ఇదంతా నేపథ్యం.

మనదేశానికి సంబంధించి, "శ్రామిక మహిళా సంఘ కృషికి వేదిక గుజరాత్. వర్తమానంలో రెండు తెలుగు రాష్ట్రాలూ ఈ రోజును ప్రత్యేకంగా పరిగణించి గౌరవిస్తున్నాయి. గత పాతికేళ్లను అవలోకిస్తే...యూఎన్‌కు ప్రచారాంశం అనేకమార్లు అహింసమీదనే కేంద్రీకృతమైంది. అవకాశాలు, అభివృద్ధి, సమత్వం, నిర్ణయశక్తి, వనితా సాధికారత పైనే అంతా కేంద్రీకృతమవుతోంది.

పత్రికారంగ ప్రోత్సాహం ఉండనే ఉంటుంది. అమెరికాలో ఉమెన్స్ డే పేరిట ఒక పత్రికే ఉండేది. పలు స్త్రీ అంశాల గురించి రాస్తుండటం ఇప్పటికీ ఉంది. ఆహారం తయారీ, ఇంటి అలంకరణలు, పిల్లల పెంపకం, కళలు – వంటివి మాత్రమే కాదు. వనితల స్వరక్షణ, వారి పరిరక్షణ గురించిన ఆలోచనలూ ఆచరణలు విస్తరించాలన్నది ఇప్పటికీ అందటా వ్యాప్తి చెందింది. స్త్రీ సంక్షేమ బాధ్యత ఏ ఒక్కరిదో కాదు. అది అందరిదీ.

ఆ మాట కోస్తే – వెన్నెల కురిపించినా, అగ్నిని రగిలించినా ఆమే! అలకల నీలవేణి, అరుణారుణ పాణి, ఇటొక్క మాట ఓ చిలుకల కొల్కి! నీ ప్రణయ సీమలలో వసియింపనిమ్ము– మంజుల మధురార్ద్ర మూర్తి ! మనసుల్ కుసుమింప ప్రసూనమాలతో గళము నలంకరింతు కడకన్నుల కాంక్షలు పల్లవింపగన్' అంటే ఆ అనురాగ భావనను మనసారా స్వీకరిస్తుంది. అంతేకాదు.. సందర్భానుసారంగా 'సురుచిర సురభిళ సుమమాలలో/ ప్రళయ మహోజ్వల జ్వాలలలో / మధుర గాథగా, విధుర బాధగా/ విధి నిర్వహణమే విజయపతాకగా' కొనసాగుతుంది కూడా.

ఆగ్రహాగ్ని రగిలిందా– అపరకాళికే అవుతుంది వనిత. 'ఇది మహాశక్తి విజయ మియ్యది దురంత/ దుర్మద దురాక్రమణదురుద్యోగములకు/ దుర్భర పరాజయమ్మ! ఘాతుక కిరాత/ జాతి పెను భూతములకు శాశ్వతసమాధి! అనేలా




# పరిరక్షణోత్సవం!

దురాగతాలన్ని మీద యుద్ధ ప్రకటన చేస్తుంది. అనుగ్రహం, ఆగ్రహం ఉంటాయి తనలో. అందువల్లనే తనదైన ఆత్మవిశ్వాసాన్ని సంభావించాలి ఎవరైనా. వీరనారీమణులు ఎందరు లేరు? త్యాగచరితలు ఎందరెందరో కదా!

ఒక్కసారి తలచుకుంటేనే ధీరత్వం నిండుతుంది మనలో. రెండు చేతులూ జోడించి నమస్కరించాలని అనిపిస్తుంది ఎన్నోమార్లు. వారి నిశ్చయత అంతగొప్పది. స్వతంత్రస్ఫూర్తి ఎంతో విస్తృతమైనది. ఎదురైన సవాళ్లను ఎదుర్కోవాలన్నా, కొత్తవి రాకుండా జాగ్రత్త వహించాలన్నా వనితే.


జిజియా మాతతో శివాజీ

*'ప్రణయినీ, ప్రళయ రూపిణీ తానే/ కిన్నెర మీటుతుంది, శంఖాన్నీ ఊదుతుంది/ ఆమెను ఆమెగా గౌరవిస్తే అదే దినోత్సవం!'*... తనకు రక్షణ సమస్యగా మారిందంటే, అదొక ఉత్పాతమే. చిన్నపుడు ఆమె ఒడే బిడ్డలకు బడి. ఆ బిడ్డలే పెరిగి పెద్దవాళ్లయ్యాక తల్లిని ఏ అనాథ ఆశ్రమానికో చేరిస్తే ఆరోగ్యం సహా ఎటువంటి రక్షణ కల్పించకపోతే..తన కన్నీరు సాగరఘోషలే అవుతాయి. ఎప్పుడైనా, ఎక్కడైనా గౌరవంలో మొదటి వరుసలోనే ఉంచాలి ఆమెను. ఇంటా బయటా కృతజ్ఞత కనబరచాలి.

ప్రపంచంలో ఒక దేశానికి తొలి అధ్యక్షురాలు ఎవరు? అనౌషి. అంతరిక్ష యాత్రికురాలు ప్రథమంగా ఎవరు? ఎవరెస్టును తొలుత అధిరోహించిన లలన? జంకోతవి.

ఇంకా మన దేశాన... ఒక రాష్ట్రానికి మొదటి మహిళా గవర్నర్ సరోజినీనాయుడు, ప్రథమ వనితా ముఖ్యమంత్రి సుచేతా కృపలానీ.

మొట్టమొదటి మహిళా ఐపీఎస్ ఉన్నతాధికారిణి కిరణ్‌బేడి. ప్రథమంగా ఈ లెఫ్టినెంట్ జనరల్ పునీత.

రక్షణ / భద్రతాదళాల నిర్వహణ పరంహా హరిత – కంచన్ పోలీస్ విభాగ లేడి డీజీ వైమాన దళ తొలినారీ పైలట్. మొదటి మహిళ ఎయిర్ వైస్ మార్షల్ కూడా ఉన్నారు. ఒలంపిక్ మెడల్ మహిళా విజేత కరణం మల్లేశ్వరకదా!

వీరందరు చైతన్య జ్యోతులు. సబల అనే పదానికి నిండైన రూపాలు.

భారత చరిత్రను చూడండి. ఒరలో తుపాకులు, నడుముకు కత్తులతో సంగ్రామ రంగంలో వీరఝాన్సీ.

ప్రళయకాల మహోగ్ర భానుకిరణంగా మెరిసింది వీరాంగన రుద్రమ. భృకుటిలో భీకరతరంగం, కంఠంలో కరాళ హూంకారమున్న ఏకవీరాదేవి. అయినవారిలో రక్షణని ప్రబోధించింది స్త్రీ హృదయం. కన్నబిడ్డలకు తక్షణ కర్తవ్య నిర్దేశం చేసింది.

**జయభవానీ! జయజయ భవానీ !**

***"వీరమాత జిజియ ఆరాధిస్తున్నది/ జగజ్జనని దుర్గను / అప్పుడే అరుదెంచిన బాలశివాజీకి/ విజయతిలకం దిద్దింది నుదుటను / కళకళ వెలిగే కర్పూరహారతిని / కన్నబిడ్డ కనులకద్దింది సుతారంగ / ఆ జననీ ఆనంద బాష్పాలు / జగజ్జనని ఆశీః పుష్పాలు / వీరకుమార శివునిపైన జల జల రాలాయి"***....

అంటూ ప్రబోధ గీతిక అందించింది కవి కలం.

"శివా! నీ భవానీ ఖడ్గంపైన ఒట్టు అరాచకాన్ని పోగొట్టు, గమ్యం గుర్తించు, కర్తవ్యం నిర్వర్తించు. విజయీభవ" అని పలికింది జిజియామాత. జై శివాజీ అన్నట్లుంది గుడిలో జగన్మాత.

ఇదీ సహజశక్తి సంపన్నత అంటే. స్త్రీ మూర్తి పటుత్వం అజేయం. సంవత్సరంలో ఒకరోజు అని కాదు, ప్రతిరోజు ఉత్సవాలు జరుగుతాయన్నంత స్ఫూర్తిమత్వం అంతటా విస్తరించాలి. అంతర్జాతీయ వనితా దినోత్సవం అనడంతోనే, వారిమీద నేరాల గణాంకాలను వెల్లడించి అటువంటి పరిస్థితి అంతరించాలని కోరుకోవటంతోనే సరిపోదు. అసల ఆ విధమైన ఆక్రోశానికి భిన్నంగా ఉండే ప్రశాంతయుత సామాజిక వాతావరణం కావాలి, రావాలి, నిలవాలి, గెలవాలి.

సమాజ జీవనంలోని జాగృత వైఖరే స్త్రీ జాతికి సదా సర్వదా ఆశాజ్యోతి. వనితమీద నేరానికి పాల్పడితే పుట్టగతులుండవన్న గుండెలదిరే బెదురు నేరగాళ్ళకు కల్పించి తీరాలి. చట్టం చర్యలు ఉక్కులా పదును తేలితే, పాలకపక్షాలు ఉక్కు పిడికిలి బిగిస్తే, మిగిలిన పౌర సమాజమంతా ఉక్కు సంకల్పానికి ప్రతీకగా నిలిస్తే... అదీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ నిర్వహణ అంటే.

జయభేరి మ్రోగించాలన్నా, అంతకుముందే ఉద్యమ శక్తిగా రాణించాలన్నా నారీమణులే! మన దేశంలోనైనా విదేశాలలోనైనా. ★

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో బీజేపీ/ఎన్డీఏ ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు మొదలు అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపింది. అసాధ్యాలను సుసాధ్యం చేయడం మోదీ ప్రభుత్వ 'హాల్ మార్క్'గా, ఒక మకుటంగా మారిందని అనడం అతిశయోక్తి కాదు. మోదీని అనుక్షణం ఆడి పోసుకునే రాజకీయ ప్రత్యర్థులు కూడా దీనిని కాదనలేరు. అందుకే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి, మోదీజీ యూపీఐ చొరవను నాడు పార్లమెంట్ వేదికగా అవహేళన చేసిన చిదంబరం సైతం, 'మోదీకి ఏదీ అసాధ్యం కాదు. ఆయన అనుకున్నది సాధ్యమై తీరుతుంద'నే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంకిత భావంతో అనుకున్నది సాధిస్తారని అభినందించారు. ఒక్క చిదంబరంలో మాత్రమేకాదు, 140 కోట్ల మంది భారతీయుల్లోనూ అదే విశ్వాసం ఉంది. విదేశాల్లో ఉన్న భారతీయులు, అంతకంటే ఎక్కువగా విదేశీయులు, విదేశీ ప్రభుత్వాలు, 'మోదీ అంటే విశ్వాసం, మోదీ అంటే భరోసా' అంటున్నారు. అందుకే మోదీ, ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ గల నాయకుడిగా గుర్తింపు పొందారు.




ఖతార్ అమీర్

# మోదీ కీర్తి కిరీట మరో దౌత్య

ఇటీవల ఖతార్ ప్రభుత్వం గూఢచర్యం ఆరోపణలపై మరణ శిక్ష పడిన ఎనిమిది మంది భారతీయ నావికాదళ మాజీ అధికారులను విడుదల కావడానికి మోదీ విశ్వసనీయతకు ఒక ఉదాహరణగా పేర్కొంటున్నారు. మరణశిక్ష విధించిన తర్వాత భారత దౌత్యం కారణంగా దానిని కారాగార శిక్షగా తగ్గించారు. ఆ తర్వాత, ఇంతవరకు ఎక్కడ, ఎప్పుడు జరగని విధంగా ఖతార్ అమీర్, అల్ దానీ, భారతీయ మాజీ నౌకాదళ అధికారులను విడుదల చేసి, సగౌరవంగా స్వదేశానికి పంపారు.

మన దేశం సాధించిన ఈ దౌత్య విజయం వెనక ఎంతో కథ వుంది.. మోదీ హీరోగా సాగిన ఈ కథలోకి వెళితే.. ఖతార్ స్థానిక న్యాయస్థానం మరణ శిక్ష విధించిన ఎనిమిది మంది భారత నౌకాదళ మాజీ అధికారులు, సజీవంగా స్వదేశానికి తిరిగి వచ్చారు. పరాయి దేశంలో గూఢచర్యం ఆరోపణలపై మరణదండన దాకా వెళ్లిన మనవాళ్లు విముక్తి పొంది



జైశంకర్

స్వదేశానికి తిరిగి వస్తారని ఎవరూ అనుకుని ఉండరు. మన విదేశీ వ్యవహారాలశాఖ అధికారులు అన్నట్లు, ప్రపంచ అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే, గూఢచర్యం కేసులో ఉరికంబం దాకా వెళ్లినవారు తిరిగి వస్తారని, అనుకునే, ఆశించే, ఆలోచించే ఆస్కారమే లేదు. అది సుసాధ్యమైంది. డిసెంబర్ 12 ఆ ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారాలలో ఏడుగురు చిరునవ్వులు చిందిస్తూ స్వదేశానికి తిరిగి వచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలో విమానం దిగారు. భారత్ మాతాకీ జై .. అంటూ హుందాగా నడుచుకుంటూ ముందుకు సాగారు. మిగిలిన ఒక్కరు కొంచెం ఆలస్యంగా స్వదేశం చేరుకున్నారు. మోదీజీ చొరవ వల్లనే తాము సజీంగా తిరిగి వచ్చామని అంటున్నారు.

పద్దెనిమిది నెలలుగా అక్కడి జైళ్లలో అనుక్షణం భయం భయంగా బతికిన తాము ప్రధాని మోదీ చొరవతోనే సజీవంగా స్వదేశానికి తిరిగొచ్చామని అంటున్న వారి మాటల్లో ఆయన పట్ల గల విశ్వాసం స్పష్టంగా కనిపించింది. ఇదొక అనూహ్య పరిణామ మనే దౌత్య వ్యవహారాలలో అనుభవం ఉన్న వారు అంటున్నారు.

ఆ ఎనిమిది మంది అరెస్ట్‌కు విడుదలకు మధ్య చాలా కథే నడిచింది. అది... అల్ దహ్రా సంస్థలో పని చేస్తున్న మన దేశానికి చెందిన ఎనిమిదిమంది నౌకాదళ మాజీ అధికారులను, గూఢచర్యం ఆరోపణలపై ఖతర్ అధికారులు 2022 ఆగస్టులో బంధించారు. స్థానిక న్యాయస్థానం విధించిన మరణ శిక్షను అప్పీల్స్ కోర్టు యావజ్జీవ శిక్షగా మార్చింది. వారిలో ఏ ఒక్కరినీ నిర్దోషిగా నిర్ధారించలేదు. విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వాన్ని ఆదేశించ లేదు. వారిని ఎలాగైనా సజీవంగా స్వదేశానికి రప్పించేందుకు, దౌత్యపరంగా చేయగల అన్ని ప్రయత్నాలు చేసింది. మన విదేశాంగ శాఖ, ఇంచుమించుగా సంవత్సర కాలానికి పైగా అనేక నిర్ణయాలు తీసుకుంది.

భారతీయ నౌకాదళ మాజీ అధికారులు ఖతార్‌లో అరెస్టయిన వెంటనే, ప్రధాని మోదీ ఆదేశాలతో, విదేశాంగ శాఖమంత్రి జైశంకర్ ఆ దేశంతో చర్చలు ప్రారంభించారు. వారిని ఎలాంటి షరతులు లేకుండా స్వదేశానికి తిరిగి రప్పించడమే లక్ష్యంగా...మధ్య ప్రాచ్య, పశ్చిమ ఆసియా పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగిన ఆరుగురు అధికారులతో జైశంకర్ ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో పదవీ విరమణ చేసిన అధికారులు కూడా ఉన్నారు. మరో వంక, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తమ పని తాము కానిచ్చారు.

కాగా, గత డిసెంబరులో కాప్ సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఖతార్ అమీర్‌తో భేటీ అయిన సందర్భంలో, ఏమి మాట్లాడారో ఏమో కానీ, అక్కడే శుభం కార్డుకు రంగం సిద్ధమైంది మనవాళ్లు విడదలయ్యారు. దౌత్య సంబంధాలు ఏ మాత్రం దెబ్బతినకుండా, ఎక్కడా, ఎలాంటి వ్యతిరేక ప్రకటన లేకుండా, ప్రభుత్వం ఎంతో సమన్వయంతో వ్యవహరించింది. సున్నిత మైన సమస్యను అతి సున్నితంగా పరిష్కరించారు. అందుకే ఇటు దౌత్యవేత్తలు, అటు రక్షణరంగ నిపుణులు, న్యాయపండితులు ఈ మొత్తం వ్యవహారాన్ని మోదీ ప్రభుత్వ దౌత్య విజయంగా అభివర్ణిస్తున్నారు.

**చాణక్య నీతి**

ఈ పరిణామం అనూహ్యం మాత్రమే కాదు, అద్భుత దౌత్య విజయంగా నిపుణులు పేర్కొంటు


మోదీ

# ంలో విజయం!


**రాజనాల బాలకృష్ణ**
సీనియర్ జర్నలిస్ట్

న్నారు. భారత ప్రభుత్వ దక్షతకు నిదర్శనం అంటున్నారు. ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ త్రయం నిబద్ధతతో, నిజాయతీగా సాగించిన ప్రయత్నాలకు నిదర్శనంగా పేర్కొంటున్నారు. మోదీ సారథ్యంలో మన దేశపు ఖాతాలో చేరిన మరో చారిత్రక దౌత్య విజయంగా అభివర్ణిస్తున్నారు. అమృతకాల దర్శనంలో మరో వెలుగురేఖ, విశ్వగురు ప్రస్థానంలో మరో ముందడుగు అంటున్నారు.

ఒక్క ఖతారనే కాదు, ప్రపంచంలో ఏ దేశం కూడా, గూఢచర్యం వంటి తీవ్రాతితీవ్రమైన కేసులో ఆయా దేశాల న్యాయస్థానాలు మరణ శిక్ష విధించిన విదేశీయులను వదిలిపెట్టవు. వదిలి పెడతారనే ఆలోచన కూడా రానీయవు. . కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందు నుంచి ఖతార్‌తో సాగిస్తూ వచ్చిన దౌత్య, స్నేహ సంబంధాల కారణంగా, ఖతార్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. క్షమాభిక్షకు సంబంధించి కేసు ఇంకా విచారణలో ఉండగానే, భారత నౌకాదళం మాజీ అధికారులను ఖతార్ ప్రభుత్వం విడుదల చేసింది, సగౌరవంగా స్వదేశానికి పంపింది. ఫిబ్రవరి 12వ తేదీ, 'భానుడు' ఉదయిస్తున్న వేళ, భారత విదేశాంగ శాఖ చల్లని వార్తను మోసుకొచ్చింది.

"ఖతార్‌లో బందీలుగా మారిన ఎనిమిదిమంది భారతీయ పౌరులను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నాం. అందులో ఏడుగురు ఇప్పటికే స్వదేశానికి చేరుకు న్నారు. ఖతార్ ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. కమాండర్ అమిత్ నాగ్‌పాల్, కెప్టెన్ సౌరభ్ వశిష్ఠ, కెప్టెన్ నవ్‌తేజ్ సింగ్ గిల్, కెప్టెన్ బీరేంద్ర కుమార్ వర్మ, కమాండర్ పూర్ణేందు తివారీ, కమాండర్ సుగునాకర్ పాకాల, కమాండర్ సంజీవ్ గుప్తాలు భారత్‌కు తిరిగొచ్చిన వారిలో ఉన్నారని విదేశాంగ శాఖ ప్రకటన పేర్కొంది. ఇంతకు మించి ప్రకటనలో మరే ఇతర వివరాలు లేవు. కానీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తూ వచ్చిన విభిన్న విదేశాంగ విధానం, ప్రపంచ దేశాలలో పెరుగుతున్న భారత ప్రతిష్ట కారణంగానే, భారతీయుల విడుదల సాధ్యమైందని వేరే చెప్పనక్కర్లేదు. నిజానికి, ఇది ఎనిమిదిమంది విడుదలకు పరిమితం అయిన విషయం మాత్రమే కాదు. అంతర్జాతీయంగా భారత దేశం పట్ల పెరుగుతున్న విశ్వాసానికి ఇదొక సంకేతం.

**మరో కలికి తురాయి**

గూఢచర్యం కేసులో అరెస్ట్ అయిన వ్యక్తులు, అది కూడా శిక్ష ఖారారై... క్షమాభిక్ష కేసు విచారణ సైతం ఇంచుమించుగా ముగింపు దశకు చేరుకున్న సమయంలో, ఉచ్చు నుంచి బయట పడి రాజ మార్గంలో స్వదేశానికి తిరిగి రావడం కల్పిత కథల్లో సాధ్యం ఏమో కానీ, వాస్తవంలో జరిగే పని కాదు. కానీ, అసాధ్యాలను సుసాధ్యం చేయడంలో ఆరితేరిన, జాతీయంగా, అంతర్జాతీయంగా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ కార్యాన్ని సైతం సుసాధ్యం చేశారు. అందుకే, విపక్షాలు సైతం ఈ దౌత్య విజయాన్ని మోదీ కీర్తి కిరీటంలో చేరిన మరో తురాయిగా పేర్కొంటున్నారు. అభినందిస్తున్నారు. ఈ వ్యవహారంలో మన విదేశాంగశాఖ కృషి, ప్రధానమంత్రి నరేంద్ర మోడ్ మోదీ వ్యక్తిగతంగా చేసిన ప్రయత్నాలు విశేషమైన వని, మీడియా సైతం మెచ్చుకుంటోంది. 'భారత్–ఖతార్ ద్వైపాక్షిక సంబంధాల్లో మైలురాయిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. అంతర్జాతీయంగా, ముఖ్యంగా పశ్చిమా సియాలో భారత్‌కు పెరుగుతున్న పలుకుబడికి ఈ ఉదంతమ అద్దం పడుతున్న'దని, మోదీ వ్యతిరేక ముద్రలు వేసుకున్న మీడియా సంస్థలు కూడా పేర్కొంటున్నాయి అంటే, మోదీ ఎంతటి క్లిష్టమైన సమస్యను అవలీలగా పరిష్కరించారో వేరే చెప్పనక్కరలేదు. ..

**నభూతో..న భవిష్యతి..**

నిజమే, గతంలోనూ అప్పుడప్పుడు, అక్కడక్కడ, తమ తమ దేశాల్లో నేరాలకు పాల్పడిన విదేశీయుల శిక్షలను తగ్గించిన సందర్భాలు, క్ష.మించి వదిలేసిన సందర్భాలు కొన్ని ఉంటే ఉండవచ్చును, కానీ, కేసు న్యాయస్థానాల విచారణలో ఉండగానే విడుదల చేయడం మాత్రం, 'నభూతో.. న భవిష్యతి..' అంటున్నారు, విదేశాంగ శాఖలో ఉన్నత పదవుల్లో ఉన్న అధికారులు. "గతంలోనూ ఖతార్ అమీర్, క్షమాభిక్ష ప్రసాదించి, ఖైదీలను విడుదల చేశారు. అలాగే, అనేక ఇతర దేశాలు కూడా ఖైదీలను క్షమించి వదిలేసిన సందర్భాలున్నాయి. కానీ ఇలా, క్షమాభిక్ష కేసు విచారణలో ఉండగానే విడుదల చేసిన సందర్భాలు మాత్రం లేనేలేవు. అలాగే, ఖతార్ సహా చాలావరకు దేశాలు గూఢచర్యం కేసులో శిక్ష పడిన ఖైదీలను విడుదల చేసిన సందర్భాలు లేనే లేవు' విదేశాంగ శాఖ అధికారులు అంటున్నారు. అందుకే ఇది, అనితర సాధ్యం.. అద్భుత దౌత్య విజయం, మోదీ విజయం అంటున్నారు . ★


గూఢచర్యం ఆరోపణలపై మరణ శిక్ష పడినప్పటికి విడుదలైన నౌకాదళ మాజీ అధికారులు

## కథ

గత సంచిక తరువాయి

హిరోషిమా నాగసాకి నగరాల మీద అణు బాంబులు జరిగినప్పుడు వారం రోజుల్లోనే పునః నిర్మాణచర్యలు చేపట్టారు ప్రస్తుతం అవి అభివృద్ధి చెందిన నగరాలు!

ఢిల్లీ, ఇతర నగరాల మీద అణు బాంబుల దాడి జరిగినప్పుడు తిరుగుబాటు చేద్దామనుకున్నా విరమించుకుని, బంకర్లలో దాక్కుని ప్రభుత్వాన్ని చేతుల్లోకి తెచ్చుకోగలిగాడు జనరల్ సమర్ సింగ్. త్రివిధ దళాల్లోని ముఖ్య అధికారులు ఆయనతో ఉన్నారు. అత్యంత ధనవంతులైన వ్యాపారవేత్తలు సాయం చేయడం మొదలుపెట్టారు. వారంతా అండర్ గ్రౌండ్ బంకర్ లలో నివాసం ఉంటున్నారు. "ఒక పెద్ద కొత్త నగరం మళ్లీ నిర్మిస్తాను. అంతవరకు బంకర్ల నుంచే మనం కార్యకలాపాలు నిర్వహించాలి." ఈ రకంగా తన అనుచరులకి కొత్త ప్రభుత్వానికి సూచనలు ఇచ్చాడు సమర్ సింగ్. అనుకున్నట్లుగానే ఆరు నెలల్లో కొత్త నగరం నిర్మితమైంది. సైనికులు రోజు ఊరిలోని స్లమ్ ఏరియాలోకి పోయి అక్కడ బీదవారిని ట్రక్కులలో ఎక్కించుకొని కొత్త నగరం నిర్మాణానికి బలవంతంగా తీసుకొని వచ్చి పని చేయించేవారు. కూలీలు చాలీ చాలని కూలి డబ్బులతో భయంకరమైన బాధలు అనుభవిస్తున్నారు. తిండికీ నీటికి మందులకు, ఆఖరికి పసిపిల్లల పాలడబ్బాలకి కూడా రేషన్! ఎదురు తిరిగిన వాళ్లని చంపేయమని ఆర్డర్స్ ఉన్నాయి.

ఇది ఇలా ఉండగా దేశ ఇతర ప్రాంతాల్లో గూండాల గుంపులు మాఫియా ముఠాలు విచ్చల విడిగా తిరుగుతున్నాయి. మానవ హక్కులు ప్రజాస్వామ్యం ఆశించే వారు కొంతమంది విప్లవ



# శిథిల నగరం

డాక్టర్ చిత్తర్వు మధు

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతికి ఎంపికైనది

సమూహాలుగా రెసిస్టెన్స్ గ్రూప్స్ కింద ఏర్పడి పేదవారికి ఇంకా సహాయం చేయడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు.

ఆరోజు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల ప్రతినిధులు జనరల్ సమ్మర్ సింగ్‌తో సమావేశం అయ్యారు.

''అసలు ఈ దాడి ఇండియా నుంచి ప్రారంభమైందని మా అనుమానం. ఆ తర్వాత పాకిస్తాన్, రష్యా, అమెరికా మొదలైన దేశాల నుంచి గొలుసుకట్టు దాడులు జరిగాయి. ఇప్పటికైనా ఈ దాడి గురించి తెలిసిందా? అన్ని దేశాలు కృత్రిమమేధ రక్షణ వ్యవస్థలో ఆటోమేటిక్ ఎదురుదాడికి ఏర్పరచుకున్నాయి. పొరపాటున అణుబాంబుల దాడి మీ దేశం నుంచి జరిగి ఉండటానికి అవకాశం ఉందా?" ఇలా ప్రశ్నించారు విదేశీ అధికారులు.

"ఒకవేళ పొరపాటున మీ దేశంలో పంట పొలాల్లో గడ్డి మొక్కలని తగలబెట్టిన మంటలను చూసి మిస్సైల్స్ అణుబాంబులు తీసుకొచ్చి దాడి చేసి ఉండొచ్చా?"

"ఎవరైనా మిలటరీలోని వారే, కావాలని ఇండియా పాకిస్తాన్‌ల మధ్య వైరం సృష్టించాలని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఇది చేశారా? లేక టెక్నాలజీలోనే ఏదైనా పొరపాటు ఉన్నదా"

ఇలాంటి ప్రశ్నలు ఎన్నో అడగసాగారు. దేశాలకి అణుయుద్ధ టెక్నాలజీ వద్దని ఎప్పటినుంచో చెప్తున్నాం. ఇప్పుడు ప్రపంచమంతా నాశనమైంది. మీ వల్ల మా దేశాలు మా నాగరికత కూడా అంధకారంలోకి వెళ్లాయి. దీనికి మీరు జవాబుదారీ వహించాల్సి ఉంటుంది."అన్నారు అమెరికన్ రక్షణ శాఖ సెక్రెటరీ. ఇదే భావాలు మిగతా మిగిలిన దేశాలు కూడా తెలియజేశాయి.

ఇది ఎవరి పొరపాటు కాదు కానీ భారతదేశం అణు యుద్ధం చేయకూడదనే సిద్ధాంతంతోనే ఉన్నది. అత్యవసర పరిస్థితుల్లో పాకిస్తాన్, చైనాల నుంచి మిస్సైల్స్ పొరపాటున సరిహద్దు దాటి వస్తే కృత్రిమ మేధతో ఆటోమెటిగ్గా శత్రుదేశ స్థావరాల మీద లాంచ్ చేసే ప్రక్రియ ఉన్నది. దీనిని ప్రధానమంత్రి, రక్షణ మంత్రి, టెక్నాలజీ మంత్రిత్వ శాఖలోని అత్యున్న స్థాయి అధికారులు ఇద్దరు పర్యవేక్షిస్తారు. వారికి పాస్వర్డు అయా మెసేజ్ లాంచింగ్ సైట్స్, వాటి వివరాలూ అన్నీ తెలుసు. దీనికి కారణం పారిపోయిన ప్రధానమంత్రి విక్రమ్ రావే నేను అనుకుంటున్నాను. ఆయనని పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాం. ఇప్పుడు మేమే అధికారంలో ఉన్నాం. కొత్త నగరాన్ని నిర్మించాం. ఉక్కుపాదంతో రెసిస్టెన్స్‌ని అదుపు చేసి దేశాన్ని అంతా నా అధీనంలోకి తెచ్చుకుంటాను. మీరు మాకు సాయం చేస్తే చాలు."

"మా దేశాలే అధోగతిలో ఉన్నాయి. మేము మా పునర్నిర్మాణ ప్రక్రియలో ఉన్నాం. సాయం చేసేదే లేదు. ఇది ఒక "ఎపో కాలిప్స్." ఎవరి దేశాన్ని వారే నిర్మించుకోవాలి మళ్లీ. మీరు త్వరగా విక్రమ్ రావుని బంధించి ఏం జరిగిందో తెలుసుకోండి. మళ్లీ ఇలాంటి ఉత్పాతాలు జరగకూడదు.

విదేశీ అధికారులంతా వెళ్లిపోయారు.వారిలో వారు అనుకుంటూ... "అర్ధరాత్రి అవకముందే ఈ దేశం బయటపడాలి, రోడ్లమీద ఆయుధాలతో రౌడీ మూకలు వార్ లార్డ్స్ వాళ్ల మధ్య వారు ఆహారం కోసం నీళ్ల కోసం చేసుకునే యుద్ధాలతో నిండి పోయింది."

సమావేశం ముగిసింది.

ఏమైనా సరే...! విక్రమ్ రావునీ, అతని కూతురు ప్రియారావునీ పట్టుకోవాలి. వారి దగ్గరే ఇంకా మన ఆయుధ సామాగ్రి, బంగారం, ఫారన్ కరెన్సీ వివరాలు బిలియన్స్ డాలర్ల విలువగల వివరాలు ఉంటాయి. కొత్తనగరంలో అంత సంపద, వనరులు, సైన్యాలు మళ్లీ సమకూర్చుకుని, రెసిస్టెన్స్ ఫోర్సుల్ని గెలుచుకుంటూ విక్రమ్ రావు దాగి ఉన్న దక్షిణాది లోని ఏదో ఒక నగరంలో అతన్ని పట్టుకోవాలి" అన్నాడు సమర్ సింగ్. ప్రభుత్వం అతని చేతిలోకి వచ్చినా చాలా అణ్వాయుధాల వివరాలు కొన్ని కొన్ని బ్యాంకులు, ఇంకా రిజర్వు బ్యాంకు లాకర్లలో దాచిన ధనం, బంగారు నాణేలు లాంటి వాటి వివరాలు తెలియటం లేదు. కొత్త దేశం నిర్మించడానికి ఇవన్నీ చాలా అవసరం. ఏమైనా సరే ఒక వారంలో ప్రియారావును పట్టుకోవాలి. ఆమె బాయ్ ఫ్రెండ్‌తో జిమ్ కార్బెట్ పార్కులో విహారానికి వెళ్లి అప్పటినుంచి రాలేదు. ఆ పరిసరాల్లోనే రహస్యంగా తిరుగుతుందని సమాచారం.

ఆమె చాలా ముఖ్యమైన వ్యక్తి. ఎందుకంటే విక్రమ్ రావు ప్రభుత్వంలో ఆమె రహస్యంగా పనిచేస్తున్న టెక్నాలజీ మంత్రి. ఆమెకు అన్ని వివరాలు తెలుస్తాయి.ఆమెను బంధించి ఆ విషయం బయటకు ప్రకటిస్తే, పరారీలో ఉన్న పారిపోయిన ప్రధానమంత్రి, కూతురు కోసం తప్పనిసరిగా వస్తాడు. ప్రస్తుత పరిస్థితుల్లో అది ఒక్కటే మార్గం.

"ఓకే... ఇక మన పార్టీ చేసుకుందాం సమర్ సింగ్" ఇతర ఆఫీసర్‌లు అన్నారు.

* * *

అడవిలో నడచుకుంటూ దట్టమైన చెట్ల మధ్యగా వెళ్తున్నారు రాజ్, ప్రియ. బాగా చీకటి పడింది. ఈ ఆరేడు నెలల నుంచి కొన్ని రాత్రులు ఖాళీగా ఉన్నఇళ్లల్లోనూ, కొన్ని రాత్రులు చెట్ల కింద గడిపేవారు. అప్పుడప్పుడు పార్కులోని గెస్ట్‌హౌస్‌కు తిరిగి వచ్చేవారు. "ఈరోజు గెస్ట్ హౌస్‌లో తల దాచుకుందాం" అనుకున్నారు.

వెనకాల గుర్రుమని చప్పుడయింది.

"జాగ్రత్త! రాజ్! ఏదో జంతువు!" అని ప్రియ హెచ్చరిస్తుండగానే ఒక జంతువు చీకట్లో నుంచి

అతని మీద దూకింది.తోడేలు. దాని కళ్లు చీకట్లో నిప్పుల్లా మెరుస్తున్నాయి.కనుపాపలు వెండిలా తళుక్కుమని మెరిశాయి. అది రాజ్ మెడను పట్టుకుని కొరకడానికి ప్రయత్నిస్తోంది. ప్రియా సంచిలోని గన్ తీసుకుని క్షణాల్లో దానిమీద పేల్చింది. అది పెద్దగా ఊళ పెడుతూ పారిపోయింది.

“మై గాడ్! ఇది ఒక పీడ కలలా ఉంది.” చేతులు తలపై పెట్టుకున్నాడు రాజ్.

“సిగరెట్ లైటర్ ఉంటే ఎండు గడ్డితో నిప్పు రాజేద్దాం, మంట ఉంటే క్రూర జంతువులు మన వెంట పడవు.”

కాసేపటికి ఎర్రటి మంట చుట్టూ కూర్చున్నారు రాజ్, ప్రియ.

రాజ్ అన్నాడు. “ఏది, నీ పరికరం తీసి చూపించు.”

ప్రియ మారు మాట్లాడకుండా సంచిలో వెతికి ఒక వృత్తాకారంగా ఉన్న డివైస్ తీసి ఇచ్చింది.

‘‘ఇప్పుడే వస్తాను’’ అని కాల కృత్యాలు తీర్చుకోవటానికి చెట్ల చాటుకు వెళ్లింది. రాజ్ ఆ పరికరాన్ని రకాలుగా పరిశీలించ సాగాడు. హఠాత్తుగా అతని కళ్ల ఎదుట ఒక హోలోగ్రామ్ ప్రత్యక్షమై మాట్లాడ సాగింది.

అది ప్రధాని విక్రమ్ రావు బొమ్మ.

“...ప్రియా! నా సందేశం నీకు అందేసరికి నువ్వు ఎలా ఉంటావో నాకు తెలియదు. ఎన్నో రోజులుగా నీకు చెప్పాలనుకున్నా చెప్పలేక ఆగాను. నామీద మిలటరీ జనరల్ సమర్ విప్లవానికి ప్రయత్నిస్తు న్నాడు. ఏ క్షణమైనా విప్లవం జరగొచ్చు. ఆ వెంటనే చేపట్టవలసిన పథకం వేసుకున్నాను. కృత్రిమమైన అణుదాడిని సృష్టించి భయపెట్టి అతన్ని పారిపోయే టట్లు చేద్దామని నా పథకం. ఆ సమయంలో నేను అధికారాన్ని దక్కించుకుంటాను. లేదా ఎక్కడికైనా అజ్ఞాతవాసానికి వెళ్లిపోతాను. నువ్వు విడిది చేస్తున్న అతిథిగృహం కిందనే అండర్ గ్రౌండ్ బంకర్ ఉంది. దాని పాస్వర్డ్ నీకు చెప్పాను. అక్కడ కనీసం 6 నెలలకి సరిపడ ఆహార పదార్థాలు, నీరు ఉన్నాయి. నువ్వు, నీ బాయ్ ఫ్రెండ్ అక్కడ తలదాచుకోవచ్చు. ఆ తరువాత బయటకు వచ్చి నన్ను కలుసుకోవడానికి ప్రయత్నించవచ్చు. లేదా సమర్ సింగ్ మీద తిరుగుబాటు చేయబోయే శక్తులతో కలిసి పోరాడవచ్చు.

ఎంతో దూరం ఆలోచించి ఈ సందేశం పెడుతున్నాను. ఇలా జరగకూడదు అని ఆశిస్తున్నాను. కానీ జరిగితే నువ్వే నా వారసురాలివై ఈ దేశాన్ని రక్షించాలి. బీద ప్రజలకి అభ్యుదయ మార్గంలో కొత్త ప్రభుత్వం ఏర్పరచాలి.” కళ్ల ముందు మెరిసిన హోలోగ్రామ్‌లో కో ఆర్డినేట్స్ కనిపిస్తున్నాయి. అదే సమయంలో పొదల చాటు నుంచి ప్రియ వచ్చింది.

**ఎంతో దూరం ఆలోచించి ఈ సందేశం పెడుతున్నాను. ఇలా జరగకూడదు అని ఆశిస్తున్నాను. కానీ జరిగితే నువ్వే నా వారసురాలివై ఈ దేశాన్ని రక్షించాలి. బీద ప్రజలకి అభ్యుదయ మార్గంలో కొత్త ప్రభుత్వం ఏర్పరచాలి.” కళ్ల ముందు మెరిసిన హోలోగ్రామ్‌లో కో ఆర్డినేట్స్ కనిపిస్తున్నాయి. అదే సమయంలో పొదల చాటు నుంచి ప్రియ వచ్చింది. ఆఖరిగా సురక్షణ టు జీరో ఫోర్ వన్ అనే మాటలు చూపించి ఆ దృశ్యం అదృశ్యం అయి పోయింది.**

ఆఖరిగా సురక్షణ టు జీరో ఫోర్ వన్ అనే మాటలు చూపించి ఆ దృశ్యం అదృశ్యం అయి పోయింది.

అట్లాగే నిలబడిపోయింది ప్రియా. ఇన్ని రోజులు చేతిలో ఆధారం పెట్టుకుని కూడా ఎన్నో కష్టాలు పడ్డాం. రాజ్ నువ్వు ఉండబట్టి ఈ విషయం తెలిసింది.

రాజ్ లేచి నిలబడ్డాడు “పద ప్రియా. తొందరగా ఇదేంటో చూద్దాం.” ఇంతవరకు నివసించిన అతిథి గృహంలోకి వెళ్లారు. అన్ని గదులు వెతికారు. భూగర్భం గురించి ఆలోచించాడు రాజ్. ఒకచోట నేల మీద డొల్లగా ఉన్నది. చేత్తో కొట్టిన శబ్దం బట్టి కనిపెట్టగలిగాడు. రెండు చెక్క ముక్కలు పైకి తీస్తే ఒక వృత్తాకారపు ఎలక్ట్రానిక్ ఫలకం కనిపించింది. దాని మధ్య పాస్వర్డ్ పాస్వర్డ్ అని అక్షరాలు మెరుస్తున్నాయి.

వెంటనే సురక్షణా టు జీరో ఫోర్ వన్ అని కీబోర్డ్ మీద రాశారు. కొన్ని మరలు కదిలిన శబ్దమై తలుపు తెరుచుకుంది. కిందికి మెట్లు కనిపించాయి. మెట్ల మీదుగా దిగి ఆనందంతో కూడిన ఆశ్చర్యంతో చుట్టూ చూశారు.

పెద్ద హాలు, కారిడార్, పక్కన రెండు గదులు, గోడలు అల్మయిరాలు కబోర్డ్‌లు వాటిలో ఆహార పదార్థాల డబ్బాలు, దుస్తులు, అణు ధార్మికశక్తి నుంచి రక్షణనిచ్చే సూట్లు, అత్యవసర మందులు కనిపించాయి.

చాలా రోజుల తర్వాత కడుపునిండా భోజనం చేశారు. నిద్ర ముంచుకు వచ్చింది.

“ప్రియా ఒక రూమ్‌లో, రాజ్ మరొక రూంలో మెత్తటి పరుపుల మీద పడుకున్నారు. ఎన్ని గంటలు నిద్రపోయారో వాళ్లకే తెలియదు.

* * *

మత్తుగా కళ్లు తెరిచింది ప్రియా. “గుడ్ మార్నింగ్! ప్రియా!”

“ఎవరు?” అన్నది ప్రియా. “నేను ఎక్కడ ఉన్నాను?”

తర్వాత క్రమంగా గుర్తు వచ్చింది జరిగినదంతా.

అస్పష్టతలోంచి స్పష్టతలోకి వచ్చి ఎదురుగా ఒక పొడవైన యువతి బంగారు జుట్టు నీలి కళ్లు ఎర్రటి ట షర్ట్ లో చాలా అందంగా ఉంది. ఆమె కళ్లు వెండి వెలుగుతో మెరుస్తున్నాయి.

“ఎవరు మీరు?” అన్నది ప్రియా ఆశ్చర్యంతో.

“నా పేరు ఆశ. మీకు సహాయం చేయడం కోసం మీ తండ్రి విక్రమ్ రావు నన్ను ఇక్కడ ఏర్పాటు చేశారు!”

అప్పుడే గదిలోకి వస్తున్న రాజ్ ఆశ్చర్యంతో అరిచాడు. హ్యూమనోయిడ్ రోబోట్... కృత్రిమ మేధతో తయారయింది. ఇప్పుడు ఆక్టివేట్ అయింది.

ఆశ వెనక్కి తిరిగి “హలో! రాజ్ !ఎలా ఉన్నారు? బాగా నిద్ర పట్టిందా?” అంది. “మీకు బ్రేక్ ఫాస్ట్ ఇక్కడికి కావాలా? లేక డైనింగ్ టేబుల్ మీద తింటారా? ఏమైనా మందులు కావాలా?”

ఈ రకమైన కుశల ప్రశ్నలు వేసింది

చాలా నెలల తర్వాత ప్రియా రాజ్ ఒక్కసారి ఉద్వేగానికి సంతోషానికి లోనయ్యారు.

“మేము బ్రేక్ ఫాస్ట్ తింటాము. ఆ తర్వాత ముగ్గురం కూర్చుని మాట్లాడుకుందాం” అన్నది ప్రియా.

ఆశ నడిచి వెళుతున్నప్పుడు ఆమె వంక చూస్తూనే అన్నాడు రాజ్. “ఈమె ఒక కంప్యూటర్ మాత్రమే కాక చాలా తెలివికల మనిషి కంటే ఎక్కువ సహాయం చేస్తుంది మనకి.”

ఇద్దరూ డైనింగ్ హాల్లోకి నడిచారు బ్రేక్ ఫాస్ట్ టేబుల్ దగ్గర బ్రెడ్ రోల్స్ వేడి కాఫీ ఫ్రూట్ జ్యూస్ అమర్చి ఉన్నాయి.

“ఇదంతా ఎలా?”ఆశ్చర్యంగా అన్నది ప్రియా.

ఇది అన్ని విధాల సదుపాయాలు ఉన్న అండర్ గ్రౌండ్ బంకర్. ఇక్కడ జనరేటర్‌తో విద్యుత్ వస్తుంది. ఆక్సిజన్ ప్లాంట్ ఉన్నది. పరిశుభ్రమైన నీరు ఆరు నెలలకు సరిపడా ఉంది. ఆ తర్వాత రీసైక్లింగ్ చేసుకోవాల్సిందే.

ఈ లోపల మీరు రాజధాని చేరుకోవడానికి పథకాలు వేసుకోవాలి.”

కడుపునిండా బ్రేక్ ఫాస్ట్ చేసిన తర్వాత ప్రియా రాజ్ హాల్లో కూర్చున్నారు.

“ఆశా... మాకు ఇప్పుడు పరిస్థితి గురించిన సమాచారం కావాలి ఎలా?”

“మీకు ఇచ్చిన పాస్ వర్డ్ ఎలక్ట్రానిక్ పరికరంతో నా తల వెనక భాగంలో పెట్టండి. సమాచారం అంతా వస్తుంది” అన్నది ఆశ.

వెంటనే ఎలక్ట్రానిక్ డివైస్ ఆమె తల వెనుక

భాగంలోని స్లాట్‌లో అమర్చారు.

ఒక క్షణం రీబూట్ అయినాక ఆశా చెప్పడం మొదలు పెట్టింది.

"నా తలలోని సమాచారం అంతా ఎదురుగుండా స్క్రీన్‌లో వస్తుంది చూడండి. ఈ ఆరు నెలల్లో చాలా మార్పులు జరిగినాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లోపం, పొరపాటు వల్ల అణుదాడులు జరిగినాయి. ప్రపంచమంతా నాశనమైంది. అరాచకం రాజ్యమేలుతోంది. ఢిల్లీలో బాంబు దాడి వల్ల రేడియేషన్ వల్ల లక్షల మంది మరణించారు. జనరల్ సమర్ సింగ్ అధికారంలోకి వచ్చాడు. క్రూరమైన నియంతృత్వ ప్రభుత్వం ఏర్పరిచాడు. కొత్త నగరాన్ని నిర్మిస్తున్నాడు. అరాచకంతో దేశం మధ్యయుగంలోకి వెళ్లిపోయింది. బీదవారిని, వెనుకబడిన కులాల వారిని నిర్బంధించి సరైన జీతాలు, ఆహారం ఇవ్వకుండా నగరాన్ని నిర్మింప చేస్తున్నాడు సమర్ సింగ్.

అతని దగ్గర ఇంకా ఆయుధాలు, అణ్వాయుధాల సామాగ్రి పరికరాలు అంతులేని సంపద ఉన్నాయి. కానీ ఇవన్నీ ఉపయోగించుకోవడానికి తగిన కంప్యూటర్ సమాచారం ఆయన దగ్గర లేదు. ఆ సమాచారం అంతా నా దగ్గర ఉన్నది. నా దగ్గర ఉన్నది నీకు ఇవ్వమని మీ తండ్రి ఆజ్ఞ. అయితే దానికి సరైన పాస్ వర్డ్, నీ ఫింగర్ ప్రింట్ కావాలి. ఆ తరువాత మనం రెసిస్టెన్స్ ఫోర్సులతో కలిసి ఢిల్లీ మీద దాడి గాని లేక రహస్యంగా సమర్ సింగ్ ఆయుధ సామాగ్రిని, సంపదని దోచుకోవటం గాని చేసి అతని ఓడించాలి. నిర్మూలించాలి ఇవే నా ఆర్డర్స్, ప్రోగ్రాం అలా చేశారు.

ఎదురుగా తెరమీద వివిధ రకాల వార్తల దృశ్యాలు కనపడసాగాయి. మండిపోతున్న భవనాలు, నల్లగా ఆకాశం అప్పుడప్పుడు కురిసే యాసిడ్ రైన్, శవాల గుట్టలు నగరం బయట సమాధి చేస్తున్న దృశ్యాలు. సమర్ సింగ్ టెలివిజన్లో ఉపన్యాసం చేయటం. రోడ్లపక్కగా దూర ప్రాంతాలకు వలస వెళ్లిపోతున్న బీదాబిక్కీ జనం.

రేడియేషన్ వల్ల వచ్చిన జ్వరంతో శరీరమంతా నల్లబడి బొబ్బలు ఎక్కి హాస్పిటల్లో వైద్యం చేసుకుంటూ చనిపోతున్న ప్రజలు. ఇవన్నీచూశారు. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్‌లోని అతిథిగృహం నుంచి ప్రియా రాజ్ ఆశ హ్యూమనాయిడ్ రోబోట్ బయటపడ్డారు.

"మేమిద్దరం మనుషులం. మాకు ఆహారం ఉంటే సరిపోతుంది. మరి నీకెలా?" అని అడిగింది ప్రియా.

"నేను ఒకసారి చార్జ్‌చేసుకుంటే 48 గంటలు శక్తి వస్తుంది. ఆ తర్వాత దగ్గర్లో ఉన్న పవర్ కేబుల్స్ కానీ డీసెల్ జనరేటర్లకు గాని నా స్లాట్‌లో బిగిస్తే నాకు శక్తి వస్తుంది. దానికి ఆరు గంటలు పడుతుంది."

విజ్ఞాన శాస్త్రం ఎన్ని ఆవిష్కరణలు చేసినా కొన్ని సమస్యలు మాత్రం మిగిలే ఉంటాయి. రోబోట్ ప్రాణమంతా దాని ఛార్జింగ్‌లో ఉంటుంది. ఈ రెండు రోజుల లోపల ఢిల్లీకి చేరుకుని సమర్ సింగ్ ప్రభుత్వాన్ని కూల్చి వేయడం ఎలా?. "ఆగండి" అని ఆశ తన మేధస్సుతో చుట్టుపక్కల పరికిస్తున్నట్లు చూసింది. "ఇక్కడికి రెండు కిలోమీటర్ల దూరంలో, హైవే పక్కన ఒక జీప్ ఉంది. దానిలో ప్రయాణికులు దూరం నుంచి వస్తూ హఠాత్తుగా యాసిడ్ రైన్ వల్ల మరణించారు. ఆ శవాలు జీప్‌లోనే ఉన్నాయి. దానిని మనం వాడుకుని ఢిల్లీ దాకా వెళ్లిపోవచ్చు."

నిజంగానే రెండు కిలోమీటర్ల దూరంలో ఒక పెద్ద ల్యాండ్ రోవర్ దొరికింది. ఇప్పుడు ప్రతిదానికి భయపడే అలవాటు పోయింది ప్రియాకు రాజుకు. ఎలాంటి భయంకరమైన దృశ్యాల్ని కూడా చూడగలిగే శక్తి వచ్చింది. ఇద్దరూ రేడియేషన్ నుంచి రక్షించే సూట్లు వేసుకున్నారు. భుజానికి తగిలించిన బ్యాగుల్లో నాలుగు రోజులకు సరిపడా ఆహార పదార్థాలు, నీటి బాటిల్స్ దాచుకున్నారు. జీపులోని శవాలని పక్కకు తోసివేసి దానిని స్టార్ట్ చేశారు. ట్యాంకులో ఇంకా సగం ఇంధనం ఉంది, ఆశ రోబట్ వెనక సీట్లో కూర్చుంది. రాజ్ రెండు వైర్లు కలిపి ఎలాగో ఇంజిన్ స్టార్ట్ చేశాడు.

ల్యాండ్ రోవర్ వేగంగా కదిలింది.రెండుమూడు గంటలలో ఢిల్లీకి చేరుకోవాలి. రోబోట్ ఛార్జ్ అయిపోయేలోగా సమర్ సింగ్ ఆయుధ వ్యవస్థని బ్యాంకు వ్యవస్థని హ్యాకింగ్ చేసి ప్రభుత్వాన్ని పడగొట్టాలి.

* * *

నగరంలోకి ప్రవేశిస్తూనే ఒక పీడకలలోకి ప్రవేశిస్తున్నట్లు అనిపించింది వారిద్దరికీ. జీప్ డీసెల్ అయిపోయేలోగా ఢిల్లీ చేరుకున్నారు.

నగరమంతా ఒక రకమైన దుర్గంధం వ్యాపించి ఉంది. అక్కడక్కడ రోడ్డు పక్క శవాలు కూడా పడి ఉన్నాయి. నల్లగా మాడిపోయిన భవనాలు ఇంకా మిగిలే ఉన్నాయి.

పూర్వం ప్రభుత్వ కార్యాలయం ఉన్న ప్రాంతం సెంట్రల్ విస్టా కింద కొత్త నగరం నిర్మితమవుతోంది.

**నగరంలోకి ప్రవేశిస్తూనే ఒక పీడకలలోకి ప్రవేశిస్తున్నట్లు అనిపించింది వారిద్దరికీ. జీప్ డీసెల్ అయిపోయేలోగా ఢిల్లీ చేరుకున్నారు. నగరమంతా ఒక రకమైన దుర్గంధం వ్యాపించి ఉంది. అక్కడక్కడ రోడ్డు పక్క శవాలు కూడా పడి ఉన్నాయి. నల్లగా మాడిపోయిన భవనాలు ఇంకా మిగిలే ఉన్నాయి.**



అక్కడి నుంచే సెక్యూరిటీ గార్డులు రేడియేషన్ సూట్లు ధరించి మిషన్ గన్స్ ధరించి ప్రతి ఆరు కిలోమీటర్లకి నిలబడి ఉన్నారు.

వారిని దాటుకుని ఎలా వెళ్లాలి?

"నా ఛార్జింగ్ మరొక 24 గంటల పది నిమిషాల్లో అయిపోతుంది" ప్రకటించింది ఆశ.

ఊర్లో ఎలక్ట్రిసిటీ లేదు. రోజుకి మూడు గంటలే ఒకే ఒక్క థర్మల్ ప్లాంట్ నుంచి కరెంటు ఇస్తున్నారు.

మనం పాడుపడిన వీధుల్లోని ఒక రెస్టారెంట్ కి వెళదాం. అక్కడ కరెంటు దొరకవచ్చు.

నేను ఇచ్చిన ఆధారాల ప్రకారం సమర్ సింగ్ రక్షణ వ్యవస్థలోకి హ్యాకింగ్ చేయొచ్చు.

లాండ్ రోవర్ పాతపట్నం సందుల్లోకి గల్లీలోకి తిరిగి ఒక రెస్టారెంట్ ముందు ఆగింది. ముగ్గురు దిగి లోపలికి వెళ్లారు. అంతా నిర్మానుష్యంగా ఉంది.

సంచిలోని ఆహార పదార్థాలతో కడుపు నింపుకుని నీళ్లు తాగారు.

"ఇక మొదలు పెట్టండి" అన్నది ఆశ.

ప్రియా కంప్యూటర్లో డిఫెన్స్ సిస్టమ్స్ అన్న వెబ్సైట్ తెరిచి పని చేయసాగాడు.

రక్షణ వ్యవస్థ దాటి సైనికులను దాటి సమర్ సింగ్‌ను ఎదిరించటం అసాధ్యం కానీ అతని రక్షణ వ్యవస్థని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో "హ్యాక్" చేయడం కుదురుతుంది. దీనికి రహస్యమైన సీక్రెట్ కోడ్ వివరాలు ఉన్న ఆశా రోబోట్ సహాయపడింది.

మర్నాడు తెల్లవారే టైమ్‌కు రాజ్ ప్రియా సమర్ సింగ్ న్యూక్లియర్ రక్షణ వ్యవస్థని హ్యాకింగ్ చేయగలిగారు.

"ఈ సిస్టంలో ఈ కోడ్ ముద్రించండి. దానితో సమర్ సింగ్ వద్ద ఉన్న అణ్వాయుధాలన్నీ సెల్ఫ్ డిస్ట్రక్ట్ (తనను తానే నిర్మూలించేందుకు ఆజ్ఞ ఇవ్వడం) అనే పద్ధతిలోకి వెళ్తాయి. ఆ తరువాత పెద్ద విస్ఫోటనం జరుగుతుంది. సమర్ సింగ్ కార్యాలయం, అధికారులు, సైన్యం నాశనం అవుతాయి. ఆ తరువాత కోడ్‌తో ట్రెజరీలని తెరవచ్చు. సమర్ సింగ్ సింగ్ సైన్యాలు నాశనం అయిపోయినాక... రెసిస్టెన్స్ దళాలకి దక్షిణాపథంలో

నా నగరంలో దాక్కున్న ప్రధానమంత్రి విక్రం రావుకి సందేశం వెళుతుంది. వారంతా తిరిగి ఢిల్లీకి వచ్చి ప్రభుత్వం స్థాపిస్తారు” చెప్పింది ఆశ.

“మళ్లీ అణువిస్ఫోటనమా... మనకు రక్షణ ఎలా? ఇదే కాకుండా ఇంకా ఎంతో మంది అమాయక సైనికులు ప్రజలు అధికారులు ప్రాణాలు కోల్పోతారు కదా!” అన్నది ప్రియా.

“ఇది డు ఆర్ డై సిట్యుయేషన్. చావు లేదా చంపు! మనమన్నా పోవాలి, నియంత అన్నా పోవాలి. ఇదే సూత్రంతో మీ తండ్రి నన్ను ప్రోగ్రాం చేశారు. ఇలా చేయవలసిందే. వేరే మార్గం లేదు.”

కంప్యూటర్లో ఒక గంట, ఆశకు 16 గంటల ఛార్జి ఉంది. ఆలోచించే సమయం లేదు. ఎట్టకేలకు సెల్ఫ్ డిస్టర్బ్ సీక్వెన్స్ స్టార్టెడ్ (ఆత్మ వినాశన పద్ధతి) అని ఎర్రటి అక్షరాలతో సందేశం రాసాగింది. దాని పక్కనే రెండు గంటల 36 నిమిషాల 30 సెకండ్స్ అని టైమర్ కూడా మొదలైంది

“హుర్రే !హుర్రే!”అన్నారు ముగ్గురూ.

నియంత సమర్ సింగ్ ప్రభుత్వానికి అంతం మొదలైంది. మనం అర్జెంట్‌గా దగ్గర్లో ఉన్న అండర్ గ్రౌండ్ బంకర్‌కు వెళ్లాలి. ఆశా రోబోట్ కళ్ల ఎదురుగా ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోని అండర్ గ్రౌండ్ స్థావరాలు ఉన్న స్థలాలన్నీ కనిపించసాగాయి. చాందిని చౌక్ 33 పనివాళ్ల చోటు. అది మనకు అనుకూలం. అక్కడ ఒక పాస్వర్డ్, ప్రియా చేతితో బంకరులోకి ప్రవేశించవచ్చు.” అని చెప్పింది. ఆశ అలా చెప్తూ ఉండగానే ఆమె గొంతు బలహీనమైంది.

‘‘ఇది అనుకోని అవాంతరం. నా పవర్ అయిపోతోంది. ఒక గంటలో. అర్జెంటుగా మీరు బంకర్ చేరుకోండి. ఆ బంకర్‌లోని జనరేటర్ సాయంతో నన్ను ఛార్జ్ చేయవచ్చు నేను ఇప్పుడు స్లీప్ మోడ్ లోకి వెళ్లిపోతున్నాను..” ఆశా నిశ్శబ్దంగా అయిపోయింది. ప్రియా, రాజ్‌లకు టెన్షన్ పెరిగిపోయింది. చివరి క్షణం దాకా ఏదో ఒక అవాంతరం వస్తూనే ఉంది. పవర్ ఆఫ్ అయిన ఆశా రోబోట్ ను మోసుకుంటూ కంప్యూటర్ లోని మ్యాప్ సాయంతో వీధుల్లో తిరిగి ఒక గంటలో చాందినీ చౌక్ 33 అండర్ గ్రౌండ్ బంకర్ చేరుకోగలి గారు. అదృష్టవశాత్తు ఇక్కడ సైనికులు లేరు. గోడపైన ఒక అరచేతి బొమ్మ ఉంది. దాని పక్కన పాస్వర్డ్ అని ఉంది. ఒక కీ బోర్డు ఉంది. అరచేతి బొమ్మ అప్పుడప్పుడు మెరుస్తుంది. దూరంగా ఒక మిలిటరీ జీప్ రాసాగింది. మెగా ఫోన్‌లో “హాల్ట్! హాల్ట్!” అని హెచ్చరికలు రాసాగాయి. మిషన్ గన్స్‌తో ఉన్న సైనికులు పరిగెత్తి రాసాగారు. ప్రియా గబగబా పాస్వర్డ్ టైప్ చేసింది. 5 సెకండ్లలో ఉరుమురినట్లు చప్పుడుతో తలుపు తెరుచుకుంది. “పద. త్వరగా లోపలికి వేగంగా మరి.” అరిచింది ప్రియా.

సైనికులు నాలుగు గజాల దూరంలో ఉండగానే ప్రియా రాజ్ ఆశా రోబోట్‌తో అండర్ గ్రౌండ్ బంకర్‌లోకి వెళ్లిపోయారు

ఉరుములాంటి చప్పుడుతో బంకర్ మూసుకుంది. మెట్లు దిగి లోపలికి వెళ్లగానే విశాలమైన హాల్లో డజన్ల కొద్ది నీరసించిన, చిక్కిపోయిన మురికి పేటల వాసులు నేల మీద పడి అచేతనంగా ఉండటం కనిపించింది. వారిలో ఎందరు ప్రాణాలతో ఉన్నారో తెలియదు. శక్తి లేక నిర్జీవంగా ఉన్న ఆశా రోబోట్‌ని పక్కనే పడుకోబెట్టు కుని అచేతనంగా వాళ్ల మధ్య నిర్జీవంగా ఉన్నట్లుగా పడుకున్నారు రాజ్, ప్రియా. ఏ క్షణమైనా సైనికులు లోపలికి వస్తారు. తాము చనిపోయినట్లు భావించి వెళ్లిపోతే చాలు. అయితే బయట నుండి సైనికులు లోపలికి రావడానికి అరగంట పైనే పట్టింది నలుగురు సైనికులు లోపలికి వచ్చి ఫ్లాష్ లైట్‌లతో అందరిని పరీక్షిస్తున్నారు.

ఉరుములాంటి చప్పుడుతో బంకర్ మూసుకుంది. మెట్లు దిగి లోపలికి వెళ్లగానే విశాలమైన హాల్లో డజన్ల కొద్ది నీరసించిన, చిక్కిపోయిన మురికి పేటల వాసులు నేల మీద పడి అచేతనంగా ఉండటం కనిపించింది. వారిలో ఎందరు ప్రాణాలతో ఉన్నారో తెలియదు. శక్తి లేక నిర్జీవంగా ఉన్న ఆశా రోబోట్‌ని పక్కనే పడుకోబెట్టుకుని అచేతనంగా వాళ్ల మధ్య నిర్జీవంగా ఉన్నట్లుగా పడుకున్నారు రాజ్, ప్రియా. ఏ క్షణమైనా సైనికులు లోపలికి వస్తారు. తాము చనిపోయినట్లు భావించి వెళ్లిపోతే చాలు.

అయితే బయట నుండి సైనికులు లోపలికి రావడానికి అరగంట పైనే పట్టింది నలుగురు సైనికులు లోపలికి వచ్చి ఫ్లాష్ లైట్‌లతో అందరిని పరీక్షిస్తున్నారు.

“ఆగు!ఆ చివర ఉన్న ఆమె ప్రియారావ్ ముఖ కవళికలతో ఉన్నది. ఆమే మనకు కావలసిన వ్యక్తి. ఒక సైనికుడు అరిచాడు, తన దగ్గర ఉన్న ఫొటోతో కంపేర్ చేస్తూ.

వాళ్లు దగ్గరికి రాసాగారు.

ప్రియా గట్టిగా కళ్లు మూసుకుంది ఇవి తమ ఆఖరి క్షణాలు కావచ్చు.

అంతలో తెరిచి ఉన్న బంకర్ తలుపుల నుంచి వినపడసాగాయి సైరన్ మోతలు. నక్కలు ఊళపెట్టినట్లు గుడ్లగూబ అరిచినట్లు.

“వార్నింగ్! వార్నింగ్! అణుదాడి! 10 నిమిషాల్లో అందరూ హెడ్ క్వార్టర్స్‌కి చేరుకోవాలి!’’ ‘అణుబాంబుల దాడి మళ్లీ జరిగిపోతోంది. ఎక్కడి నుంచో తెలియదు” అని ఒకడు బయట నుంచి నుంచి అరిచాడు.

సైనికులు ఒక క్షణం ఆలోచించి వెనక్కి తిరిగి మెట్ల మీదుగా పారిపోసాగారు.

సైరన్లు మోగుతున్నాయి.

సమర్ సింగ్ ఆయుధాగారంలోని అణుబాంబు లన్నీ ఒక్కసారి “సెల్ఫ్ డిస్ట్రక్ట్ సీక్వెన్స్” (ఆత్మ వినాశన పద్ధతి)లో పేలిపోయాయి. చెవులు చిల్లులు పడే పడే శబ్దం నగరమంతటా వినిపించింది.

బయటికి వెళ్లి సైనికులు ఆ శబ్దానికి భయపడి నేల మీద పడిపోయారు. దట్టమైన నల్లటి పొగ నగరం అంతా వ్యాపించింది.

ప్రియ పరిగెత్తుకొని వెళ్లి బంకర్ తలుపు పక్కనున్న స్విచ్ నొక్కింది. అరచేతితో ముద్ర వేసింది స్లాట్‌లో.

కీచుమనే చప్పుడుతో న్యూక్లియర్ బంకర్ తలుపులు మూసుకున్నాయి.

అప్పటినుంచి మూడు రోజులు ఆ బంకర్లోనే తల దాచుకున్నారు.

తమ సంచిలోని నీళ్లూ, ఆహారమే ఆధారం.

అయితే లోపల ఉన్న ఒక జనరేటర్ దగ్గర కేబుల్ కనెక్ట్ చేసి రోబోట్‌ని ఛార్జి చేయగలిగారు.

ప్రతి ఆరు గంటలకి వివరాలు చెప్పింది ఆశ. 72 గంటల తర్వాత ఇక మనం బయటకు పోవచ్చు. బంకర్‌లో ఉన్న కొద్దిమంది ప్రాణాలతో ఉన్నారు. సహకారం చేస్తున్నారు.

“ఇక భయం లేదు. బయటికి పోదాం పదండి!” అన్నది ప్రియా.

ఎప్పుడో తన తండ్రి తనకోసం ముందుచూపుతో ఏర్పరిచిన ఏర్పాటు వల్ల అరచేతి ముద్రవేసి ప్రియా బంకర్ తలుపు తెరిచి రాజుతో పాటు ఇతర బీదాబిక్కీ జనంతో పాటు వెలుతురులోకి నడిచింది.

“నువ్వు ఎవరో దేవతలాగా వచ్చావ్! అమ్మా! మమ్మల్ని రక్షించావు.” అన్నారు ప్రజలు.

దూరంగా ఇంకా పొగలు వస్తూనే ఉన్నాయి. సమర్ సింగ్ ఆఖరినగరం పూర్తిగా విధ్వంసం అయింది.

ఇప్పుడు కరెంటు వచ్చి ఛార్జిలోకి వచ్చిన ఆశ అంది.

“ప్రధానమంత్రి విక్రమ్ రావు ఫ్రీక్వెన్సీకి తెలియజేస్తున్నాను. విజయం మనదే!

ఇంకా ఇతర రెసిస్టెన్స్ ఫోర్స్‌లు అందరికీ కూడా సందేశం పంపించాను. విజయం మనదే!

అతి త్వరలో మళ్లీ ప్రజా ప్రభుత్వం వస్తుంది.”

“జైహింద్!” అన్నది ఆశ.

“జైహింద్!” అన్నాడు రాజ్.

“జైహింద్!” అన్నారు ముక్తకంఠంతో వారి వెనుక ఉన్న ప్రజలు.

**వచ్చేవారం కథ..**

**జంగిడి జీవితం - రంజిత్ గన్నోజు**

భాగ్యనగర చరిత్రలో ఒక అపూర్వమైన ఘటన శివాజీ భాగ్యనగర సందర్శన. జూన్ 6,1674న రాయఘఢ్‌లో హిందూ రాజ్య నిర్మాతగా పట్టాభిషిక్తుడైన ఛత్రపతి తన రాజ్య సుస్థిరతకు ఔరంగజేబును నిలువరించి దక్షిణ భారతంలో మొగలుల ఆధిపత్యాన్ని నిలువరించడానికి తన ప్రథమ పథకాన్ని రచించాడు. ఆ బృహత్ ప్రణాళికలో భాగమే శివాజీ గోల్కొండ రాక. నాటి గోల్కొండ రాజ్య సుల్తాన్ అబుల్ హసన్ తానీషా. ఆయన మత,ధన ప్రలోభాలకు అహంకారానికి తలవంచనివాడు. నీతి నిజాయితీలకు మారుపేరు, సమర్థుడైన మాదన్న ఆయనకు వజీర్. మాదన్నకు కుడిభుజం అతని సోదరుడు అక్కన్న. వారి పాలనా పద్ధతుల వల్ల గోల్కొండ సామ్రాజ్యం సిరిసంపదలతో తులతూగడం మొగలులకు కంటగింపైంది. అయితే భాగ్యవంతమైన గోల్కొండ సైనిక పరగా బలహీనమే. భాగ్యనగరం మొగలుల దండయాత్రల ఉధృతిని తట్టుకోలేని స్థితిలో తానీషా మొగలులతో ఒడంబడిక చేసుకొని రాజ్యాన్ని కాపాడు కొంటున్నాడు. దానిని అలుసుగా తీసుకొన్న ఔరంగజేబ్ గోల్కొండపై అనేక ఆంక్షలు విధించి తానీషాను చెప్పుచేతలలో ఉంచుకున్నాడు. పరిస్థితిని అవగతం చేసుకున్న శివాజీ… ఔరంగజేబ్‌లానే తానీషా కూడా తన శత్రువైనప్పటికీ శత్రువుకు శత్రువు తానీషాతో మైత్రి అత్యావశ్యకమని భావించాడు. తన మంత్రి హన్మంతేను తానీషా వద్దకు రాయబారిగా పంపాడు. హన్మంతే తన కుశాగ్రబుద్ధితో తానీషాను, మహామంత్రి మాదన్నను గెలుచుకున్నాడు. తానీషా మొగలులను కాదని మహారాష్ట్రులతో చేయి కలిపాడు. ఛత్రపతి, తానీషాల మధ్య మైత్రి వికసించింది.



# భాగ్యనగరానికి బాసటగా నిలచిన ఛత్రపతి శివాజీ

శివాజీ తన జీవితంలోనే అతి పెద్ద దండ యాత్రను ఫిబ్రవరి 22,1677న ప్రారంభించాడు. 70 వేల మంది సైనిక బలగంతో రాయగఢ్ నుంచి మార్చి నెల 7న భాగ్యనగరం చేరాడు. తానీషా స్వయంగా నగర సరిహద్దుల వరకు వెళ్లి శివాజీని స్వాగతించాలని కోరిక వెలిబుచ్చగా, శివాజీ అభ్యర్థన మేరకు విరమించాడు. మహామంత్రి మాదన్న, పేష్కార్ అక్కన్న అనేకమంది అమీర్లు, ఉమ్రాలు ఛత్రపతికి ఎదురేగి నగరంలోకి ఆహ్వానించారు. నగరంలో ప్రజలు వీధులను పసుపు, కుంకుమ, రంగవల్లులతో మనోహరంగా తీర్చిదిద్దారు. ఎర్రని చాందినీలు కన్నుల విందు చేస్తుంటే తెలుగు పడతులు ఆ హిందూరాజ్య నిర్మాతకు నీరాజనాలతో స్వాగతం పలికారు. బాటకు ఇరుప్రక్కలా బారులు తీరి. ఛత్రపతి పురజనులకు గుప్పిళ్ళ నిండుగ బంగారు నాణెములను, రత్నములను వెదజల్లి విస్మయ పరిచాడు.

శివాజీని, ఆయన అయిదుగురు సహచరులను మహామంత్రి మాదన్న దాద్ మహల్‌లోకి తీసుకువెళ్లాడు. తానీషా రత్న సింహాసనం నుండి దిగివచ్చి శివాజీను కౌగిలించుకుని ఆప్యాయంగా తీసుకువెళ్లాడు. ప్రత్యేకంగా అలంకరించిన తలగడలతో కూడిన మెత్తని తివాచీపై తన ప్రక్కనే ఆశీనుడిని చేశాడు. వజీర్ మాదన్న సుల్తాన్ కుడివైపు కూర్చున్నాడు. ఇరువురి ప్రభువుల అధికార అనధికార ప్రముఖులు ఉచిత ఆసనాలు స్వీకరించగా, మహల్ గవాక్షాల నుండి జనం ఆ సమ్రాట్టుల కలయికను ఉత్కంఠతతో వీక్షించారు. వెండి చెంచాతో తానీషా శివాజీ మణి బంధములకు గులాబి అత్తరును సుతారంగా అద్దాడు. తానే స్వయంగా చుట్టిన తాంబూలం ఇచ్చాడు.

శివాజీ, తానీషాల మధ్య చర్చ మూడు గంటల కాలం సాగింది. సహృద్భావ పరిమళాలు వెదజల్లుతూ కొనసాగిన ఆ చర్చ అంతిమ నిర్ణయాలు ప్రభువులిద్దరికీ అయోగ్యమయ్యాయి. మహామంత్రి మాదన్న ప్రతిపాదించిన షరతులు ఛత్రపతి ఆమోదించాడు. మొగలుల నుండి గోల్కొండను రక్షించేందుకు అవసరమైన సైనిక సహకారాలను అందించేందుకు శివాజీ అంగీకరించాడు. గోల్కొండ సామ్రాజ్య స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనేందుకు తానీషా శివాజీతో చేసుకున్న ఈ సంధి చారిత్రాత్మకముగా నిలిచిపోయింది.

మార్చి 9 తేదీన శివాజీ మహారాజ్‌కు మంత్రి మాదన్న గృహంలో విందు ఏర్పాటు చేసాడు. ఆనందభరితుడై శివాజీ మహామాత్యుని ఆహ్వానాన్ని అంగీకరించాడు. మాదన్నపేటలోని మాదన్న విశాల భవంతిలో ఆ అపూర్వ కలయిక జరిగింది. మాదన్న తండ్రి భానోజీ పండితుడు శివాజీని తన పుత్రుని వలె స్వాగతించాడు. మాదన్న మాతృమూర్తి భాగమ్మ శివాజీకు స్వయంగా పదార్థాలను స్వయంగా వడ్డించి మహారాష్ట్ర యోధునకు తెలుగువారి ప్రేమాస్పదలను చవిచూపించింది. శివాజీ భోజనం చేస్తున్నంతసేపు భానోజీ, కుమారులు విశ్వనాథరుడు, మృత్యుంజయుడు గౌరవముగా నిలబడే ఉన్నారు.

* * *

శివాజీకి తానీషా విడిది భవనంగా ఘోషా మహల్ కేటాయించారు. ఆయనకు, సహచరులకు రత్నహారాలు, నూతన వస్త్రాలు, మేలుజాతి గుర్రాలు, యుద్ధ గజాలను బహూకరించాడు. శివాజీ మార్చి నెల ఆఖరి రోజులలో హైదరాబాద్ నుండి వీడ్కోలు తీసుకున్నాడు. తన సేనానులను దక్షిణ దేశానికి పురోగమించాలని ఆజ్ఞ ఇచ్చి తాను శ్రీశైల క్షేత్రాన్ని దర్శించాడు. ఏప్రిల్ 7న (పింగళ నామ చైత్ర పౌర్ణమి) శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జునులను సేవించాడు. పది దినముల పాటు ఉపవాసం చేస్తూ, ధ్యానంలో ఉండిపోయాడు. తనను తాను మాతకు అర్పించుకోవాలని భావించాడు. కాని మహామాత్యుడు హన్మంతే ఆయనను వారించి, 'హిందూ సామ్రాజ్య నిర్మాణ కర్తవ్యం'ను గుర్తు చేశాడు.

శివాజీ శ్రీశైల ఘాట్లో ఒక విశాల గృహం, ధర్మశాలను నిర్మించాడు. ఘాట్‌కు, శ్రీ గణేశ్ అని నామకరణం చేశాడు. ఆలయ పండితులను, పూజారులను గౌరవించాడు. ఆపైన కడప, తిరుపతి, శ్రీకాళహస్తి, పెద్దపోలము మీదుగా చెన్నపట్నం వైపు తన జైత్రయాత్రను కొనసాగించాడు.

ఛత్రపతి తానీషాతో చేసుకున్న ఒప్పందం చారిత్రాత్మకం. అది ఆర్య చాణక్యుని మించిన మహామంత్రి మాదన్న రాజనీతి చతురతకు మచ్చుతునక. ఆ తరువాత శివాజీ జీవితకాలంలో ఔరంగజేబ్ తెలుగుగడ్డపై కన్నెత్తి చూడ సాహసించలేదు.

– యర్రమిల్లి ప్రభాకరరావు

**13.2.2024న కర్నూలులో జరిగిన స్వయంసేవకుల సాంఘిక్‌లో పూజనీయ సర్‌సంఘచాలక్ మోహన్‌జీ భాగవత్ సందేశం.**



# ఉజ్జ్వల భారత్‌ను ఈ కళ్ల

హిందూ సమాజాన్ని, హిందూధర్మాన్ని, దేశాన్ని మనవిగా స్వయంసేవకులందరం భావిస్తాం. అందుకని వీటి సంరక్షణ కోసం మనం పని చేస్తాం. అంతేగాని స్వలాభం కోసం, ఆర్‌ఎస్‌ఎస్ గొప్పతనం కోసం పని చేయడం లేదు. మనం జీవించేది స్వల్ప కాలమే. అయినప్పటికీ, తల్లీ! నీ వైభవం ఎల్లప్పటికీ వెలుగొందుతూ ఉండాలని కోరుతూ దేశక్షేమాన్ని కాంక్షిస్తూ పనిచేస్తాం. ఈ దేశ, ధర్మ సంస్కృతుల ఉన్నతి కోసం తన శక్తినంతటినీ ఉపయోగించి పని చేయాలని స్వయంసేవక్ కోరుకుంటాడు. మన దగ్గర సాధనాలు లేవు కాబట్టి పని మానివేయం. కఠిన పరిస్థితులెదురైనప్పటికీ వాటిని ఎదుర్కొని పనిచేస్తాం. ధర్మాన్నీ, సంస్కృతినీ కాపాడటానికి అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధపడాలనే భావన స్వయం సేవకులలో నిర్మాణమై ఉంటుంది. ఈ భావన ఆధారంగానే సంఘ పని జరుగుతున్నది.

డాక్టర్‌జీ ఆర్‌ఎస్‌ఎస్ (సంఘం)ను స్థాపించి నపుడు వారి దగ్గర ధనం లేదు. చాల పేదవారు. వైద్య విద్య చదివినా ప్రాక్టీసు చేయలేదు. హిందూ రాష్ట్రాన్ని సంఘటితం చేయడం కోసం జీవితాన్ని సమర్పించారు. హిందూ అని పేరుతో పిలవడం సంకుచితమని, మతమౌఢ్యమని ఆనాడు అందరూ భావించేవారు. డాక్టర్‌జీ తలపెట్టిన పనికి ఆనాడు వారి దగ్గర ధనమే కాదు కదా, అందుకు ప్రచారం లేదు, ప్రభుత్వ సమర్థన లేదు, కార్యకర్తలు కూడా లేరు. తను సంకల్పించిన పనిని సాకారం చేసుకోవ డానికి వారొక్కరే స్వీయ శక్తిపై ఆధారపడ్డారు. దానికోసం జీవితాంతం శ్రమించారు. ఈ దేశవాసు లందరూ నావారే.. వారి జీవితాలు బాగుపడితే నా జీవితం కూడా సార్థకమవుతుంది కనుక వారి ఉన్నతే నా ఉన్నతి. వారంతా అభివృద్ధి సాధించలేకపోతే నా ఉన్నతికి అర్థం లేదు అనే గొప్ప భావనను డాక్టర్‌జీ మనసులో నిలుపుకొని సంఘాన్ని ప్రారంభించడానికి సాహసించారు.

డాక్టర్‌జీ ఈ పనిని సఫలం చేసి చూపించారు. నేడు సంఘం చాలా ప్రసిద్ధి చెందింది. బాగా విస్తరిం చింది కూడా. అనేక రంగాల్లో ప్రవేశించింది. రాజకీయ క్షేత్రంలో ప్రవేశించి ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. విశ్వహిందూ పరిషత్ రామజన్మభూమి ఉద్యమాన్ని నడిపి విజయాన్ని సాధించిన విషయం జనవరి 22, 2024 కార్యక్రమం ద్వారా మనందరం గమనించాం. ఈ విధంగా ప్రవేశించిన అన్ని క్షేత్రాలలోను స్వయంసేవకులు విజయం సాధిస్తు న్నారు. దీనివలన సంఘం చుట్టూ ఆరా (గ్లామర్) ఏర్పడింది. దీనితో చాలామంది సంఘపని మంచిదని భావించి ఆకర్షితులవుతున్నారు. సంఘ పనిలో విజయం లభిస్తుందని, నేను కూడా నా జీవితంలో ఏదైనా సాధించగలిగానని తృప్తి పొందాలని సంఘంలో చేరుతున్నారు. కానీ ఈ భావనతో సంఘంలో చేరినంత మాత్రానే సఫలత లభించదు. శుద్ధ భావన ఉండాలి. ఈ సమాజాన్ని, సంస్కృతిని, ధర్మాన్ని, దేశాన్ని నాదిగా భావిస్తాను... సంపూర్ణ భూమండలాన్ని నా కుటుంబంగా తలుస్తాననేది మన ధర్మం మనకు నేర్పిన విషయం. దీని కోసం తపించాలి. సంఘం పని మంచిదనే భావనను మనసులో ఏర్పరుచుకున్నంత మాత్రాన సరిపోదు. శరీరం, మనసు, బుద్ధిని తదనుగుణంగా మలచుకొని సమర్పించు కోవాలి. ఆ విధంగా భావ జాగృతితో పాటు ఈ మూడిండిని సమర్పించి తపస్సు గావించి నపుడు దాని ఫలితం లభిస్తుంది.

డాక్టర్‌జీకి హిందూ సమాజంపట్ల అపార విశ్వాసం ఉండేది. అయితే సమాజంలోని మిగతా వారు ఇది మృతప్రాయమైన సమాజం, దీనిని సరి చేయలేం అని భావించసాగారు. కాని డాక్టర్‌జీ దీనిని అంగీకరించకుండా, హిందువులలో అపారమైన శక్తి దాగి ఉందని నమ్మారు. దీనిని జాగృతి చేయడానికి వారికి బోధన అవసరం. అలాగే శరీరం, మనసు, బుద్ధి తయారీకి వ్యాయామం అవసరం అని డాక్టర్‌జీ భావించారు. అనేక సమస్యలున్నాయి. వాటికి ఉపాయాలు వెదకాలి. అయితే ఉపాయాలను ఉపయోగించి ఆయా సమస్యలను పరిష్కరించ గలిగిన కుశల కార్యకర్తలు అవసరం.

ఇలాంటి యోగ్యమైన కార్యకర్తలు ప్రామాణి కతతో శరీరం, మనసు, బుద్ధి అనే ఈ మూడింటిని తగిన విధంగా తయారుచేసుకొంటూ ముందుకు సాగుతున్నపుడు – మార్గంలో మొదట ఉపేక్ష, తర్వాత విరోధం, చివరగా అనుకూలత లభిస్తాయి. 'మన పనిలో అనుకూలత లభించిన తర్వాత స్వయం సేవకులజీవితాల్లో వ్యామోహాలు వస్తాయి. కాని వాట న్నిటినీ దాటుకుంటూ నిరంతరం ముందుకు సాగాలి.

**'నిందస్తు నీతి నిపుణా యదివా స్తువస్తు**
**లక్ష్మీ స్సమావిశతు గచ్ఛతు నా యథేష్టమ్**
**అద్యైవ వా మరణమస్తు యుగాన్తరే వా**
**న్యాయాత్పథః ప్రవిచలన్తి పదం న ధీరాః॥'**

నీతిశాస్త్ర నిపుణులు ఏదేని విషయాన్ని విమర్శించవచ్చు లేదా మెచ్చుకొన వచ్చుగాక, అట్లే సంపద వచ్చుగాక, పోవుగాక. మరణం కూడా ఇప్పుడే సంభవించ వచ్చుగాక. లేదా యుగాంతంలో వచ్చుగాక. ధీరులు మాత్రం న్యాయమార్గం నుండి ఒక్క అడుగు కూడా పక్కకు వేయరు.

ఇలాంటి ధైర్యవంతులైన కార్యకర్తలు కావాలి.

శరీరాన్ని ఉదాహరణగా తీసుకొంటే ప్రతి అవయవం ముఖ్యమైనదే. కాని అన్నిటికన్నా ప్రధానమైనది ప్రాణం. ఒక అవయవం లేకపోయినా బ్రతకచ్చుగాని ప్రాణం అనేది లేకపోతే అన్ని అవయవాలు చైతన్యం కోల్పోతాయి. శరీరం చచ్చిపోతుంది. అంటే అన్ని అవయవాలకన్నా ప్రాణం శ్రేష్ఠమైనది.

సమాజాన్ని కూడా శరీరంతో పోల్చుకొన్నప్పుడు సమాజం అన్నిటికన్నా గొప్పది. కనుక సమాజంపై విశ్వాసం ఉంచి పూర్ణ ప్రేమతో –తమ ఆచరణ, శీలం ద్వారా మార్పుకు ప్రయత్నం చేస్తూ – నిస్వార్థ బుద్ధితో, ప్రామాణికంగా, తన, మన, ధన పూర్వ కంగా పనిచేసే కార్యకర్తలు ప్రతి బస్తీలో, ప్రతి గ్రామంలో ఉండాలి. సంఘం ఉత్తమ కార్యకర్తలను శాఖ ద్వారా తయారుచేస్తుంది. ఇలా తయారైన స్వయంసేవకులు సమాజంలోని వివిధ రంగాల్లో పనిచేస్తుంటారు.

సంఘ ప్రార్థనలో చెప్పుకొంటున్నట్లు మనం సమర్థత పొందేందుకు నిత్యం శాఖకు రావాలి.



కర్నూలులోని ఇండస్ స్కూల్లో జరిగిన విశేష నగరసాంఘిక్‌లో నగరంలోని 50 బస్తీల నుండి 1287 మంది (15-75) మధ్య వయస్సు గల స్వయంసేవకులు, పూర్ణ గణవేషతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక మీద క్షేత్ర సంఘచాలక్ నాగరాజు, ప్రాంత సంఘచాలక్ హరికుమార్‌రెడ్డి, నగర సంఘచాలక్ చల్లా వాసు రెడ్డి పాల్గొన్నారు.

# తోనే చూడాలి!

సమాజం విజయశీలి కావడానికి ధర్మ సంరక్షణ చేస్తూ దేశాన్ని పరమవైభవ స్థితివైపు తీసుకెళ్లడం ప్రతి స్వయంసేవక్ చేయాల్సిన పని.

శాఖకు వచ్చే స్వయంసేవకులలో, శాఖ నడిపే కార్యకర్తలలో పూర్ణ శ్రద్ధ ఉంటుంది. శాఖకు రావడం వలన శూన్యం నుండి సృష్టిని నిర్మాణం చేయవచ్చనే విశ్వాసం ఏర్పడుతుంది. అన్నీ ఉన్నా శాఖ లేకపోతే ఏమీ లేనట్లే. ఈ శ్రద్ధను అంధ విశ్వాసం అనలేం. డాక్టర్‌జీ దీనిని అనుభూతి చెంది సాధించాక కార్యకర్తలు నిరంతరం ఈ పనిని చేస్తున్నారు. రాబోయే సంవత్సరంతో సంఘానికి 100 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. ఈ వంద సంవత్స రాలలో మన అనుభవానికి బలం లభించింది. నన్ను గాడిద అని పిలిచినా పరవాలేదు, హిందువు అని పిలవవద్దు అన్న ఈ దేశంలో ఇపుడు చైతన్యం మొదలయింది. ఇలాంటి ఆమూలాగ్ర పరివర్తన ఎక్కడి నుండి వచ్చింది? నాగపూర్‌లో ప్రారంభమైన ఒక శాఖ – దేశమంతా ఎలా వ్యాపించింది? సత్యాన్ని స్థాపించే కార్యకర్తలు దేశం నలుమూలలకెళ్లారు. కనుకనే ఈ మార్పు కనబడుతున్నది. ఈ మార్పు వేగం ఇంకా పెరగాలి. ఈ పని ఇంకా జరగాలి. స్వయంసేవకులు ఇంకా అనేక రంగాలలో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలి. దీనికోసం స్వయంసేవకులు సమాజంతో మమేకం కావాలి. ఇవన్నీ చేస్తున్నప్పుడు శాఖను పక్కన పెడితే ఏమీ సాధించలేమనేది స్వయంసేవకుల మనసులో దృఢంగా ఏర్పడాలి కనుక అలాంటి శాఖకు రోజూ వచ్చి మనస్సు లగ్నంచేసి అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలి. దీని ద్వారా కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతుంది. అలాంటి కార్యక్రమాల ద్వారా మన శరీరం, మనసు, బుద్ధిలో పరివర్తన కలిగించే సంస్కారం లభిస్తుంది. ఇది ప్రపంచం అంగీకరిస్తున్న గొప్ప వైజ్ఞానిక తంత్రం. శాఖ వెనుక ఉన్న మర్మాన్ని నిదానంగా ప్రజలు గ్రహిస్తున్నారు. దీనిని గురించి అధ్యయనాలు కూడా జరుగుతున్నాయి.

1925 నుండి డాక్టర్‌జీ పొందిన అనుభూతిపై విశ్వాసం ఉంచి, ఆదర్శంగా గ్రహించి స్వయంగా మనం కూడ అనుభూతి చెంది – చాల శ్రద్ధతో శాఖ పని చేస్తున్నాం. స్వయంసేవకులలో తన కుటుంబ పరిధిని దాటి శాఖ స్వయంసేవకులందరూ నా వాళ్లు అనే భావన ఏర్పడుతున్నది. ఇంకా ముందు కెళ్లి దేశంలోని ఇతర శాఖలలోని స్వయంసేవకులను కూడా నా వాళ్లు, మనవాళ్లని భావిస్తున్నాం. ఈ పరిధిని కూడా దాటి భారతదేశంలోని వారంతా నా వాళ్లు / మనవాళ్లు అనే భావన ఏర్పడుతున్నది. తద్వారా భారతీయులందరిలో సంపూర్ణ విశ్వం మనది అనే గొప్ప భావన నిండుకొంటున్నది. ఈ విధంగా మనం, మనది అనే ఆలోచన నిరంతరం వృద్ధి చెందుతున్నది. శాఖలో మనం చేస్తున్న సాధన – చిన్న కార్యక్రమాల ద్వారానే కావచ్చు – కాని మనం మనసు లగ్నం చేసి పాల్గొనడంవల్ల ఇదంతా సాధ్యం అవుతున్నది. ఆత్మ సంయమనం, అనుశాసనం మొదలైన గుణసంపద మనలో వృద్ధి చెందుతుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అన్ని రకాల భేదభావాలను దాటి సమదృష్టి అలవాటవుతుంది. ఇది పేరుకేగాదు, ఇతరుల సుఖదుఃఖాల్లో భాగం పంచుకొంటాం. ఇదంతా భక్తితో ఆచరించడం వలన శక్తి ఉత్పన్నం అవుతుంది. ప్రాణం పోయినా సత్యాన్ని వదలిపెట్టం. దీన్నే శ్రద్ధ అంటాం. ఇటువంటి శ్రద్ధతో శాఖ పనిని చేయాలి. ఈ శ్రద్ధతోనే స్వయంసేవకులు అందరినీ ఆత్మీయతతో కలుస్తూ వారి సుఖదుఃఖాలు, గుణవృద్ధి గురించి ఆలోచిస్తూ, వారికి ప్రబోధం చేస్తుండాలి. ఇప్పటిదాకా శ్రద్ధతోనే ఈ కార్యాన్ని చేస్తూ వస్తున్నాం. యాంత్రికంగా చేయడం లేదు. దాని ఫలితాన్ని నేడు చూస్తున్నాం. భారత్ ఉజ్జ్వల భవిష్యత్‌ను ఈ శరీరంతో, ఈ కళ్లతో చూద్దాం. దేశహితం కోసం నేడు స్వయంసేవకులు అనేక రంగాల్లో పనిచేస్తున్నారు.



అక్కడక్కడ జైజై కారాలు వినిపిస్తుండవచ్చు. అహంకారం కలుగవచ్చు. ప్రసిద్ధి లభిస్తుండవచ్చు. సౌకర్యాలు పెరిగి సుఖాసీనత అలవాటు కావచ్చు. ఈ విధంగా అనుకూలతలో కొన్ని ఆటంకాలు రావచ్చు, అనుకూలతల ద్వారా వచ్చే దోషాలన్నింటికి దూరంగా ఉండాలి. శాఖలో పొందిన అనుశాసనాన్ని, తన జీవితంలో పాటిస్తూ కుటుంబసభ్యులు ప్రభావితం అయ్యేట్లు చూడాలి. బయటివారు కూడా మనలను చూసి ఈయన మనలాంటివాడే కాని స్వయంసేవకులు అయినందువల్ల గుణవంతుడయ్యాడని భావించి తను కూడా అలా కావాలని కోరుకొనే విధంగా మన ఆచరణ ఉండాలి. కొత్తగా వస్తున్న స్వయంసేవకులు వీటిని నేర్చుకోవాలి. జ్యేష్ఠ స్వయంసేవకులు తాము పొందిన అనుభవాల ద్వారా ఈ గుణాలను కొత్తవారికి నేర్పించాలి.

మన కార్యపద్ధతిపై అత్యంత విశ్వాసం ఉంచి ధ్యేయపథంలో సంఘం అనే రథాన్ని ముందుకు నడిపించాలి. ఎంత అనుకూలత ఉన్నా సంపూర్ణ సమాజ సంఘటిత కార్యశక్తితో ధర్మ సంరక్షణ చేస్తూ భారత్ పరమవైభవాన్ని సాధిస్తూ ప్రపంచంలో 'స్వ'జాగృతవైభవ సంపన్నం చేస్తు, సుఖశాంతులతో కూడి, మానవులందరూ సృష్టిలో కలసిమెలసి నడుస్తూ ప్రపంచం ముందుకు పురోగమించే స్థితిని మనకళ్లతో చూడవచ్చు. దీని కొరకు సంఘం అనేక యోజనలు ప్లాన్) తయారుచేసింది. ఆ యోజన ప్రకారంగా మనమందరం కలసి పనిచేద్దాం. ★

# బాల జాగృతి



## కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం

తెలుసుకుందాం

శ్రీనివాస మంగాపురం




ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీనివాస మంగాపురంలో ఈ ఆలయం కొలువుదీరింది. విష్ణు స్వరూపుడైన కల్యాణ వేంకటేశ్వరునికి భక్తులు అంకితమిచ్చిన ఆలయమిది. వేంకటేశ్వరుడు తన సతీమణి పద్మావతిని ఈ ప్రదేశంలోనే వివాహం చేసుకొని అనంతరం తిరుమలకు వెళ్లారని స్థానికుల విశ్వాసం. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలోనే ఈ ఆలయంలో ధూప, దీప, నైవేద్యాలు నిర్వహిస్తున్నారు.

## కథ | వారసులకు ఆస్తి పంపకాలు!



కేశవపట్నం గ్రామంలో రామయ్య అనే ఆసామికి నలుగురు కొడుకులు.

వ్యవసాయంతో పాటు పలు వ్యాపారాలు కూడా చేసే రామయ్యకి ఆస్తులన్నీ తన నలుగురు కొడుకులకు పంచడం పెద్ద సమస్యగా మారింది.

హఠాత్తుగా ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ రామయ్య తన నలుగురు కొడుకులను పిలిపించాడు.

'నాయనలారా! ఎన్నాళ్లు బ్రతుకుతానో నాకే తెలియదు. నేనుండగానే ఆస్తిపాస్తులను ఎవరికేం ఇవ్వాలో ఇచ్చేద్దామని నిర్ణయించుకున్నాను. మీ ఆలోచనలు కూడా చెప్పండి. నా తర్వాత మీరు ఆస్తుల కోసం కుమ్ములాడుకోవడం నాకిష్టం లేదు' అన్నాడు.

'నేను వ్యవసాయం చూసుకుంటాను నాన్నా!' ఠక్కున అన్నాడు పెద్దవాడు.

'నేను ఊళ్లో వ్యాపారాలు చూసుకుంటాను నాన్నా..!' అన్నాడు రెండోవాడు.

'మిగతా ఊళ్లలో ఉన్న వ్యాపారాలు నేను చూసుకుంటాను' అని అన్నాడు మూడోవాడు.

ఇక మిగిలింది పాలు, పాల సంబంధ వ్యాపారాలు.

ఆఖరివాడి వైపు తల తిప్పాడు రామయ్య.

వాడు కాసేపు మౌనంగా ఉండి 'నేను

## పద్యము

**సద్గోష్ఠి సరియు నొసగును**
**సద్గోష్ఠియె కీర్తి బెంచు సంతుష్టిని నా**
**సద్గోష్ఠియె యొనగూర్చును**
**సద్గోష్ఠియె పాపములను జంపు కుమారా!**

**భావం :** ఓ కుమారా! సజ్జనులతో సహవాసము, మాట్లాడుట సంపదలను కలిగించును. కీర్తిని వృద్ధికి తెచ్చును, తృప్తిని కలిగించును, పాపములను పోగొట్టును. కాబట్టి సజ్జనులతో స్నేహము అవశ్యము చేయతగినది.

## శ్లోకము

జ్ఞానస్యాభరణం క్షమా

**'నరస్యాభరణంరూపం**
**రూపస్యాభరణం గుణః**
**గుణస్యాభరణం జ్ఞానం**
**జ్ఞానస్యాభరణం క్షమా'**

**భావం :** మనిషికి అందాన్ని ఇచ్చేది రూపం. రూపానికి అలంకారం గుణం. గుణాన్ని ఇనుమడింప చేసేది జ్ఞానం కాగా అది వెల్లి విరియడానికి క్షమ అవసరం

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| స్పైస్ సిటీ | కాన్పూర్ |
| సిటీఆఫ్ ఫ్యాక్టరీస్ | అలపూజ |
| ఆరెంజ్ సిటీ | కొచ్చి |
| వెనిస్ ఆఫ్ ది ఈస్ట్ | నాగ్‌పూర్ |
| అరేబియన్ సముద్రపు రాణి | బెంగళూరు |

**సమాధానాలు :** స్పైస్ సిటీ–బెంగళూరు; సిటీ ఆఫ్ ఫ్యాక్టరీస్–కాన్పూర్; ఆరెంజ్ సిటీ–నాగ్‌పూర్; వెనిస్ ఆఫ్ ది ఈస్ట్ అలపూజ; అరేబియన్ సముద్రపు రాణి–కొచ్చి.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### చౌర పరమేశ్వరన్




కేరళ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు, సంఘసంస్కర్త కూడా. ఈయనను చౌరా గాంధీ అని కూడా పిలిచేవారు. జూన్ 15, 1884 కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో జన్మించారు. 1930లో ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడు. జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడాడు. ఉద్యమంలో భాగంగా తన రచనలతో ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించారు. డిసెంబర్ 20, 1968న తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. 'మై కంట్రీ, మై లైఫ్' ఏ రాజకీయ ప్రముఖుడి ఆత్మకథ?
2. భారతదేశంలోనే అతిపెద్ద ఆడిటోరియం ఏది, అది ఎక్కడ ఉంది?
3. బిహార్‌లో ప్రస్తుతం ఏ కూటమి అధికారంలో ఉంది?

జవాబులు : 1. ఎల్.కె. అద్వానీ 2. రామోజీ ఫిల్మ్ సిటీ (హైదరాబాద్) 3. ఎన్‌డీఏ కూటమి.



నిన్ను చూసుకుంటాను నాన్నా' అన్నాడు.

రామయ్యకు ఏడుపొచ్చింది. ఆఖరువాడు కూడా ఏడుస్తూ.. 'నిన్ను కంటికి రెప్పలా కడదాకా చూసుకుంటాను నాన్నా. నువ్వు నాకేం ఇవ్వనక్కరలేదు. జన్మనిచ్చావు చాలదూ. ఇంతటి వాణ్ణి చేశావు చాలదూ..!' అన్నాడు.

చిన్నవాడి మాటలకి మిగతావాళ్లు సిగ్గుపడ్డారు.

'నన్ను క్షమించు నాన్నా. ఆస్తి పంపకాల గొడవ లేమీ వద్దు. ఉన్నదేదో అందరం కలిసే చేసుకుంటాం. కలిసే ఉంటాం. అంతా కలిసే నిన్ను చూసుకుంటాం.. అన్నారు ముగ్గురూ ఒకేసారి.

రామయ్య సంతోషంతో నలుగురినీ దగ్గరికి తీసుకున్నాడు. ★

## మెదడుకు మేత

ఒక సభ, ఆ సభలో ముప్పై రెండు మంది సభ్యులు, అందులో ఒక నాట్యగత్తె నాట్యం వేస్తూ కనిపిస్తుంది.. ఏమిటది?

జవాబు : 'నోరు' ముప్పై రెండు పళ్ళు, 'నాలుక'.

## మంచిమాట

**నీ గమ్యం ఎంత ఎత్తులో ఉన్నప్పటికీ దానిని చేరుకునే మార్గం మాత్రం నీ కాళ్ల కింద నుండే మొదలవుతుంది!**




# వారఫలాలు

## 26 ఫిబ్రవరి - 03 మార్చి 2024

### మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

రాబడి పెరిగి అవసరాలు తీరతాయి. కొత్త కార్యక్రమాలు చేపడతారు. విద్యార్థులు కోరుకున్న విద్యావకాశాలు పొందుతారు. బంధువులతో దేవాలయాలు సందర్శిస్తారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. కళాకారులకు కొత్త అవకాశాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, రచయితల ఆశలు నెరవేరతాయి. 27,28తేదీల్లో శారీరక రుగ్మతలు. స్నేహితులతో విభేదాలు. గణేశాష్టకం పఠించండి.

### వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

కార్యక్రమాలు అనుకున్న విధంగా కొనసాగుతాయి. సమాజంలో మీకంటూ గౌరవం పెరుగుతుంది. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. రాబడి మరింత మెరుగ్గా ఉంటుంది. రుణదాతల ఒత్తిడులు తొలగుతాయి. భాగస్వాముల సలహాలతో వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు రాగలవు. యితలు, క్రీడాకారుల కృషి ఫలిస్తుంది. 26,27తేదీల్లో మానసిక అశాంతి. దూర ప్రయాణాలు. దేవీస్తోత్రాలు పఠించండి.

### మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

పరిచయాలు విస్తృతమవుతాయి. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. దైవకార్యాలలో పాల్గొంటారు. వ్యాపారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగు లకు కొత్త బాధ్యతలు దక్కుతాయి. పారిశ్రామిక వేత్తలకు కొత్త సంస్థల ఏర్పాటులో విజయం. కళాకారులు, పరిశోధకులకు ఆశయాలు ఫలిస్తాయి. 28,29తేదీల్లో బంధువులతో తగాదాలు. వృథా ఖర్చులు. శ్రీరామరక్షాస్తోత్రాలు పఠించండి.

### కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

రాబడి తగ్గినా అవసరాలకు లోటురాదు. ఆకస్మిక ప్రయాణాలు. శారీరక రుగ్మతలు ఇబ్బంది కలిగిస్తాయి. విద్యార్థులకు అవకాశాలు కొన్ని చేజారవచ్చు. వ్యాపారులకు నిరాశాజనకంగా ఉంటుంది. ఉద్యోగులకు మార్పులు అనివార్యం. కళాకారులకు కొంతమేర ఒత్తిడులు తప్పవు. క్రీడాకారులు, నాయకులకు ఒడుదొడుకుల. . 27,28తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక వస్తులాభాలు. ఆహ్వానాలు అందుతాయి. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి..

### సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొన్ని కార్యాలు సజావుగా పూర్తి. ఆదాయం సమకూరుతుంది. భూ వివాదాలు తీరతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనాలు, భూములు కొంటారు. సమాజంలో విశేష గౌరవం. ఇంతకాలం పడిన కష్టం ఫలిస్తుంది. వ్యాపారులకు విస్తరణలో అవాంతరాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు. రాజకీయవేత్తలకు కొత్త పదవులు లభిస్తాయి. 2,3 తేదీల్లో ఖర్చులు. కుటుంబబాధ్యతలతో సతమతమవుతారు. ఆంజనేయ దండకం పఠించండి..

### కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

సమాజంలో గౌరవం పెరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగలాభ సూచనలు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. గృహం, వాహనాలు కొంటారు. కొన్ని వివాదాల నుంచి గట్టెక్కుతారు. వ్యాపారులకు, పారిశ్రామికవేత్తలకు సంతోషకరమైన సమాచారం. రచయితలు, క్రీడాకారులకు అనుకూల సమయం. 26,27తేదీల్లో శారీరక రుగ్మతలు... హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

### తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు


రాబడి మొత్తంమీద మెరుగ్గా ఉండి అవసరాలు తీరతాయి. పలుకుబడి పెరుగుతుంది. దూర ప్రాంతాల నుంచి శుభవార్తలు అందుతాయి. ఇంటి నిర్మాణాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారులకు పెట్టుబడులు దక్కుతాయి. ఉద్యోగులు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. కళాకారులకు అవకాశాలు పెరుగుతాయి. 29,1తేదీల్లో మానసిక అశాంతి. కనకధారా స్తోత్రాలు పఠించండి.

### వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

దూరప్రాంతాల నుంచి ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం కలిగే అవకాశాలు. భూములు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. నూతన విద్యావకాశాలు లభిస్తాయి. ధార్మిక, సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు ఒత్తిడుల నుంచి బయటపడతారు. 28,29తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. శివపంచాక్షరి పఠించండి.

### ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ప్రముఖులతో పరిచయాలు. రాబడి మరింత




సింహంభట్ల సుబ్బారావు

6300674054


మెరుగుపడి ఉత్సాహంగా గడుపుతారు. ఆస్తి వివాదాల నుంచి కొంత బయటపడతారు. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. రాజకీయవేత్తలకు ఊహించని ఆహ్వానాలు అందుతాయి. కళాకారులు, పరిశోధకులకు పట్టింది బంగారమే. 26,27తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. దత్తస్తోత్రాలు పఠించండి.

### మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

నూతన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పలుకుబడి మరింత పెరుగుతుంది. మొండిబాకీలు వసూలై ఆదాయం మెరుగుపడుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు పెట్టుబడులు సమకూరతాయి. రాజకీయవేత్తలకు నూతన పదవులు. క్రీడాకారులు, రచయితలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 28,29 తేదీల్లో మానసిక అశాంతి. ఆదిత్య హృదయం పఠించండి.

### కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది. రావలసిన డబ్బు అంది అవసరాలు తీరతాయి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఇంటి నిర్మాణాలకు ప్రణాళిక. రచయితలు, క్రీడాకారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 29,1తేదీల్లో కుటుంబంలో సమస్యలు. అనారోగ్య సూచనలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

### మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయానికి ఇబ్బందిలేకుండా గడిచిపోతుంది. అప్పులు తీరి ఒడ్డునపడతారు. కొత్త కార్యక్రమాలు చేపడతారు. భూవివాదాలు పరిష్కారమవుతాయి. బంధువులతో కొన్ని విషయాలపై చర్చిస్తారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. కాంట్రాక్టులు అనూహ్యంగా దక్కుతాయి. వ్యాపారులకు సకాలంలో విస్తరిస్తారు. క్రీడాకారులు, పరిశోధకులకు అన్నింటా విజయమే. 2,3తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. విష్ణునామ ధ్యానం చేయండి.

# పదరసం-453

## ఆధారాలు

**అడ్డం**

1) అర్థంపర్థంలేకుండా వాదిస్తుంటే దానిని ఇలా అంటారు (5)
5) పెదవి (2)
7) మరో పుట్టుక (4)
8) ప్రేమ, ఇష్టం తిరగబడింది (3)
9) అంతులేని పల్లవం (2)
10) దిగబడితే బయటకు రాలేని బురద (2)
11) ఇది పెట్టడమంటే చంపడం (2)
12) మొయిలు (2)
13) తిరగబడ్డ స్నేహం (2)
16) ఆజ్ఞ (2)
18) రామకృష్ణ పరమహంస అసలు పేరు (5)
19) ఇంద్రునిచే సింహాసనం కానుకగా పొందిన రాజు (5)
22) తిరగబడ్డ తిలకం (2)
23) నువ్వో, నేనో(తేల్చుకోవాలి) అనేది వాడుక భాషలో (4)
24) కాకతీయులు నిర్మించిన చారిత్రక దేవాలయం (3)
26) ముందు సరిగా లేదు (3)
27) ఎండలోనూ, వానలోనూ రక్షణ ఇచ్చేది (3)

**నిలువు**

1) అన్నిటికంటే భిన్నం,మామూలుగా కాదు (4)
2) యోజనం పైకొచ్చింది (3)
3) ఆరోగ్యంకోసం దీనిని వండుకుంటున్నారు(5)
4) సింగపు అరుపు (3)
6) నిర్వేదం, చికాకు (3)
9) తవుడు (పశువులకుపెట్టే) కలిపిన ఊక (2)
11) ఐరోపా, ఆఫ్రికా, ఆసియాల మధ్య నున్న సముద్రం (4)
12) విన్నపం (3)
14) వర్థిల్లు, చలికాలంలో పొలాల్లో వేసే మంట (3)
15) అంతా తీసుకోగా చివరకు మిగిలినది (6)
17) దీటైన అధికులు (5)
20) సరైన సమయం సరిగాలేదు (3)
21) కుట్టి చంపేది (2)
24) లిఖితం (2)
25) ఘనం తలక్రిందులైంది (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | | 5 | 6 |
| | | | | 7 | | | | | |
| 8 | | | | | | | | 9 | |
| | | | 10 | | | | 11 | | |
| | 12 | | | 13 | 14 | | | | 15 |
| 16 | | | 17 | | 18 | | | | |
| | 19 | | | | | | | | |
| 20 | | | | | | 21 | | 22 | |
| 23 | | | | | 24 | | 25 | | |
| | | | 26 | | | | 27 | | |

## పదరసం - 452 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ప (1) | శ్చా | త్తా | పం (2) | | మే (3) | | ప్ర (4) | తి | భ (5) |
| ది | | | తా (6) | నొ | క | టి | | | వి |
| లం (7) | ప | టం (8) | | | వ | | సా (9) | ధ | న |
| | | రం | | గ (10) | న్నె | | మం | | జ |
| ఇం (11) | టి | పే | రు (12) | | పు (13) | రా | త | నం | |
| గు | | | మా (14) | త | లి | | రా | | కా (15) |
| వ (16) | లు | వ (17) | లు | | | మూ (18) | జు | వా | ణి |
| | | డ | తా (19) | టా | కు | | | | పా |
| యా (20) | | గ (21) | ర | ళం | | మ్మ | | పై (22) | కం |
| స (23) | వా | ళ్ళు | | | మి (24) | డి | మి | డి | |

సి ని మా

అరుణ

గత కొంతకాలంగా వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుని సినిమాలు చేస్తున్నాడు సందీప్ కిషన్. అయినా విజయం మాత్రం అందని ద్రాక్షే అవుతోంది. గత యేడాది ఫిబ్రవరిలో వచ్చిన 'మైఖేల్' మూవీ తీవ్ర నిరాశ పరిచింది. ఆ ముందు సంవత్సరం వచ్చిన 'గల్లీ రౌడీ'ది అదే పరిస్థితి. ఆ మధ్య తానే నిర్మాతగా మారి చేసిన 'నిను వీడని నీడను నేను' అనే హారర్ సినిమా ఓ మాదిరి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో తనకు కాస్తంత అచ్చివచ్చిన సోషియో ఫాంటసీ హారర్ జోనర్‌లో 'ఊరు పేరు భైరవకోన'లో సందీప్ నటించాడు. ఈ సినిమా విడుదల తేదీలు పలుమార్లు వాయిదా పడి ఎట్టకేలకు ఫిబ్రవరి 16 ప్రేక్షకుల ముందుకు వచ్చింది.




# మరో సోషియో ఫాంటసీ 'ఊరు పేరు భైరవకోన'!


బసవ (సందీప్ కిషన్) స్టంట్ మ్యాన్. సినిమాల్లో హీరోలకు యాక్షన్ సీక్వెన్స్‌లో డూప్‌గానూ నటిస్తుంటాడు. అతనికి ఓ రోజు భూమి (వర్ష బొల్లమ్మ) పరిచయం అవుతుంది. కష్టాలలో ఉన్న ఆమెను ఆదుకుందామని అనుకుంటాడు కానీ ఆమె ప్రవర్తనకు భయపడి దూరమౌతాడు. అలాంటి బసవ, మిత్రుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ రోజు పెళ్లి వారి ఇంటిలో దొంగతనం చేసి పారిపోతుంటే పోలీసులు వెంటపడతారు. కారులో ఎస్కేప్ అవుతూ దారిలో గాయాలతో పడిపోయిన గీత (కావ్య థాపర్) అనే అమ్మాయిని కూడా తమతో తీసుకెళతారు. మార్గం మధ్యలో భైరవకోన అనే గ్రామం కనిపించడంతో అందులోకి వెళతారు. అక్కడి నుండి అసలు కథ మొదలవుతుంది. నిజానికి అది మనుషులు ఉండే ఊరు కాదు. దెయ్యాలు నివసించే గ్రామం. ఆ ఊరి మొత్తంలో ఉండేవి కోరిక తీరని దెయ్యాలే! బసవకు తారసపడిన భూమి ఎవరు? ఆమె నేపథ్యం ఏమిటీ? ఆమె లక్ష్యాన్ని నెరవేర్చడానికి బసవ ఎందుకు దొంగగా మారాడు? అతని కారులో తీసుకొచ్చిన గీత గతం ఏమిటీ? నిజంగానే బసవ యాదృచ్ఛికంగా భైరవకోనకు వచ్చాడా? లేకపోతే విధి అతన్ని అక్కడకు రప్పించిందా? ఈ కథకు గరుడ పురాణంలో మిస్ అయిన నాలుగు పేజీలకు ఏమిటీ సంబంధం? ఇదంతా మిగతా కథ.

సహజంగా మన సినిమాలలో జన సంచారం ఉండే చోట ఒకటి రెండు దెయ్యాలను చూపించి దర్శకులు... ప్రేక్షకులను భయపెట్టడమో, వినోదాన్ని అందించడమో చేస్తుంటారు. అలానే ఎవరో ఒకరిని ఆత్మ ఆవహించినట్టు చూపించి ఇంటిల్లిపాదినీ ఇబ్బంది పెట్టడమో లేదా భయపెట్టడమో కూడా చేస్తుంటారు. ఆ మధ్య ఒకటి కాదు రెండు కాదు... కోరిక తీరని పది పదిహేను మంది దెయ్యాలుగా మారి ఊరిలో సంచరించే సినిమాలనూ చూశాం. వాటికి భిన్నంగా పూర్తిగా దెయ్యాల ఊరినే ఈ సినిమా కోసం దర్శకుడు వి.ఐ. ఆనంద్ సృష్టించాడు. కథా రచయిత భాను భోగవరపు అందించిన స్క్రిప్ట్‌ను దర్శకుడు కన్విక్షన్‌తో తెరకెక్కించాడు. నిజానికి సోషియో ఫాంటసీ సినిమాలలో లాజిక్ వెదకకూడదు. అయితే... సినిమా చూస్తున్నప్పుడు మనకు ఎలాంటి సందేహమూ రాకుండా కథలో లీనమైపోతే... ఏ గొడవ ఉండదు. కానీ ఇందులోని ఏ సన్నివేశం కూడా మనల్ని కథలో లీనమయ్యేలా చేయదు. తన చేతుల్లోనే తనువు చాలించిన హీరోయిన్ కోసం హీరో పడే తపనలో నిజాయితీ ఉన్నా, దానిని కన్విన్సింగ్‌గా దర్శకుడు చూపించలేక పోయాడు. పైగా ఇందులో ఎక్కడా హీరో హీరోయిన్ల మధ్య బాండింగ్ అనేది కనిపించదు. అలానే హీరో లక్ష్యాన్ని అభినందిస్తూ గీత తన ప్రాణాలను పణంగా పెట్టడానికి సిద్ధపడటానికీ పెద్దంత లాజిక్ లేదు. ఆ రకంగా కాగితం మీద రాసుకున్న సన్నివేశాలను యథాతథంగా తెరకెక్కించారు తప్పితే ఇవి థియేటర్‌లో కూర్చున్న ప్రేక్షకుడిని ఏమేరకు మెప్పిస్తాయి? కథలో లీనమయ్యేలా చేస్తాయనే ఆలోచన చేసినట్టు కనిపించదు. దాంతో ఇది రెగ్యులర్ రివేంజ్ హారర్ డ్రామాగా మారిపోయింది. ఇక దెయ్యాలను మోసం చేయాలనే కాన్సెప్ట్‌లోనూ కొత్తదనం లేదు. సినిమా మొత్తంలో చెప్పుకోదగ్గది ఏదైనా ఉందంటే వియఫ్ఎక్స్ వర్క్ మాత్రమే. అలానే నిర్మాణ విలువలూ బాగున్నాయి. ఇందులో నిర్మాతలు రాజీపడలేదు.


నటీనటుల విషయానికి వస్తే భగ్న ప్రేమికుడిగా సందీప్ కిషన్ తన పాత్రలో బాగానే ఒదిగిపోయాడు. గిరిజన యువతిగా వర్ష బొల్లమ్మ కనిపించేది కొద్దిసేపే అయినా పాత్ర పరిధి మేరకు నటించింది. కావ్య థాపర్‌ది పెద్దంత స్కోప్ ఉన్న పాత్ర కాదు. వైవా హర్ష, 'వెన్నెల' కిశోర్ తమ వంతుగా వినోదాన్ని పండించడానికి కృషి చేశారు. ఇతర కీలక పాత్రలను వడివక్కరసు, రవిశంకర్, బ్రహ్మాజీ, రాజశేఖర్ అన్నంగి, ఖుషీ రవి తదితరులు పోషించారు. శేఖర్ చంద్ర నేపథ్య సంగీతం ఆకట్టుకునేలా ఉంది. నందు సవిరిగణ మాటలు అలరించాయి. రాజ్ తోట సినిమాటోగ్రఫీ, ఛోటా ప్రసాద్ ఎడిటింగ్ బాగున్నాయి. నటీనటులు, సాంకేతిక నిపుణులు తమ వంతుగా పాత్రను బాగానే పోషించినా... కథలో కొత్తదనం లేకపోవడం, స్క్రీన్ ప్లే ఆకట్టుకోకపోవడంతో 'భైరవకోన' ప్రేక్షకులను మెప్పించలేకపోతోంది. విడుదలకు ముందే ప్రివ్యూలు వేసి, సినిమా గొప్ప ఉందంటూ చేసిన ప్రచారం కూడా ఓ రకంగా ప్రేక్షకులు నిరాశ చెందడానికి కారణమైంది. ప్రయత్న లోపం లేకపోవడమే కాదు జనాలు మెచ్చేలానూ సినిమా తీయడం ప్రధానమనే విషయం నిర్మాతలు రాజేశ్ దండ, అనిల్ సుంకర గ్రహిస్తే మంచిది. గతంలో సందీప్ కిషన్, దర్శకుడు వి.ఐ. ఆనంద్ కాంబినేషన్‌లో వచ్చిన 'టైగర్'ను చూసి హర్షం వెలిబుచ్చిన వారు ఈ సినిమాతో నిరాశకు గురయ్యే ఆస్కారం ఉంది.


వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు

















వెల : ₹.220/- | వెల : ₹.200/- | వెల : ₹.390/- | వెల : ₹.250/- | వెల : ₹.250/-

















వెల : ₹.360/- | వెల : ₹.90/- | వెల : ₹.200/- | వెల : ₹.100/- | వెల : ₹.150/-












వెల : ₹.999/- | వెల : ₹.395/- | వెల :₹.495/- | వెల : ₹.799/- | వెల : ₹.599/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 16

Estd : 1997



# G.NARAYANAMMA ISTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

*AUTONOMOUS*

SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD

ACCREDITED BY NBA & NAAC, AFFILILATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E

Shaikpet, Hyderabad - 500 104.

Ph: 040 2956 5856 / 2956 7756 Website : www.gints.ac.in, Email: principal@gnits.ac.in

COURSES OFFERED

## B.Tech Courses

- Electronics & Communication Engineering
- Computer Science & Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Electronics & Telematics Engineering
- Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning)
- Computer Science & Engineering (Data Science)
- Computer Science & Technology

## M.Tech Courses

- M.Tech in Power Electronics & Electric Drives
- M.Tech in Computer Science & Engineering
- M.Tech in Digital Electronics & Communication Systems
- M.Tech in Computer Networks & Information Security
- M.Tech in Wireless & Mobile Communications

## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G. Pulla Reddy Engineering College, Kurnool.
2. G. Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G. Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G. Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G. Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G. Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G. Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyd.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool.
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Bhasha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G. Pulla Reddy Dental College & Hospital at Kurnool.

CHAIRMAN
P. Subba Reddy

TREASURER
G. Raghava Reddy

PRINCIPAL
Dr. K. Ramesh Reddy